మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 22.09.2026 | సంపుటి : 01 | సంచిక : 263 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 22.09.2026 | Volume : 01 | Issue : 263 | Pages : 12 | Cost : 2/- |







# తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

- లింగాల కేదారి, పుష్పలత సేవలు మరువలేనివి
- వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర సంఘటనలో మరణించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నుంచి సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. **మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల సాయం**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ మిగతా2లో...



# పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర

- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం
- మేం తప్పులు చేస్తే చర్యలు తీసుకోవచ్చు
- సిరిసిల్లలో 8 వేల ఎకరాలు? కబ్జా చేసిందెవరు? : బీఆర్ఎస్ నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన
- జూరాలలో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు?
- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం : నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ మిగతా2లో...

# 'దానం' పిటిషన్ విచారణకు అనుమతి

## - రేపు సుప్రీంకోర్టులో విచారణ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 :** దానం నాగేందర్ పిటిషన్ విచారణకు అత్యు న్నత న్యాయస్థానం అనుమతించింది. తెలంగాణ హైకోర్టు అనర్హత ఆదేశాల నేపథ్యంలో ఉప ఎన్నిక నోటిఫికేషన్‌పై ఆందోళనగా ఉందని దానం నాగేం దర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. పార్టీ ఫిరాయించా రన్న కారణంతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు శు క్రవారం ఇచ్చిన తీర్పును ఈనెల 19న దానం నాగేందర్ సుప్రీంకోర్టులో మిగతా2లో...

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు హైకోర్టు నోటీసులు

## - స్పీకర్‌ను దూషించారన్న ఆరోపణల కేసులో..



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను దూషించారన్న ఆరోపణలతో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ కుమార్‌రెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఈనెల ఎనిమిదిన కింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మధుసూదన్ రావు సోమవారం విచారించారు. పీపీ వాదిస్తూ స్పీకర్ కులం తెలిసేలా కావాలనే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలను రిమాండ్‌కు పంపేందుకు మెజిస్ట్రేట్ నిరాకరించడం చట్ట వ్యతిరేకమన్నారు. పలువురు సాక్షుల వాంగ్మూలాలతోపాటు మిగతా2లో...

# కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఈరోజు (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. **రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..** అక్టోబర్ 2వ తేదీన మిగతా2లో...



# జూరాల వద్ద హైటెన్షన్

- సాగునీటి కోసం రైతుల ఆందోళన
- ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం యత్నం, అరెస్ట్
- ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్
- డ్యాం చుట్టూ పోలీస్ పహారా
- గులాబీ నేతలు వర్సెస్ పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట
- రైతుల నిరసనకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా, హౌస్ అరెస్టులు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 21 :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. జూరాల డ్యాం ముట్టడికి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడంతో ప్రాజెక్టు వద్ద హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనకు మద్దతుగా జూరాల డ్యాంపై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో పోలీసులు మిగతా2లో...

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- గతంలో దీనిపై దర్యాప్తును తిరస్కరించిన మేజిస్ట్రియల్ కోర్టు
- తాజాగా దాన్ని కొట్టివేస్తూ ఆదేశాలు



# పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు మొదటి శత్రువులా తయారయ్యారని అన్నారు. ఎల్‌నినో తరహాలో ఎల్ కాంగో వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం వెళ్లిన బీఆర్‌ఎస్ నేతలను దుర్మార్గంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో భయటపెట్టలేరని అన్నారు. జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామనీ, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాలు కాకుండా రైతుల ప్రయోజనాలు ముఖ్యం కావాలని సూచించారు. రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని కోరారు. కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పది టీఎంసీల నీరు తీసుకొచ్చి పంటలను కాపాడాలని చెప్పారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు అయినా తీసుకోవచ్చని అన్నారు. డ్రామాలు తగవనీ, భూముల వద్దకు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు.ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్ చేస్తే ఇప్పటి వరకు కనీసం స్పందన లేదని అన్నారు. సిరిసిల్ల వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చెప్తారని ప్రశ్నించారు. నేతన్నల ఆత్మహత్యలు, రైతుబంధు ఎగ్గొట్టింది వివరిస్తారా?అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో చేసిన అభివృద్ధిని చూసి కొడంగల్‌లో అమలు చేసేందుకు వస్తున్నారేమోనని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు సిరిసిల్లలో ఎనిమిది వేల ఎకరాల భూమిని ఎవరు కబ్జా చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తప్పుడు ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజన్న దర్శనం చేసుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు.

**పలువురి చేరిక**

తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జాఫర్ ఘడ్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నేతలు యాస జితేందర్ రెడ్డి, తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, యాస సందీప్ రెడ్డి, చిడిమిల్ల మధు రెడ్డి పాల్గొన్నారు.

# 'దానం' పిటిషన్ విచారణకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

సవాల్ చేశారు. ఈ అనర్హత పిటిషన్‌పై విచారణ జరపాలని దానం నాగేందర్ తరపు ముకుల్ రోహిత్గి సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను తిరస్కరించగా, తెలంగాణ హైకోర్టు విచారించి అనర్హతా వేటు వేసిందని వివరించారు. ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని అందువల్ల అత్యవసరంగా విచారించాలని కోరారు. 'రేపటి విచారణ జాబితాలో అత్యవసరంగా విచారించాలని కోరుతున్నాను. గత శుక్రవారం తెలంగాణ హైకోర్టు దానం నాగేందర్ ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఇదే విషయంలో దానం నాగేందర్ పై పార్టీ ఫిరాయింపుల పిటిషన్‌ను స్పీకర్ తిరస్కరించారు. దానం నాగేందర్ తన పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నారు. కానీ.. పార్టీతో సంబంధం లేని వ్యక్తి (బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్) ఈ పిటిషన్ ను వేశారు' అని ధర్మాసనానికి నివేదించారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లోని అనర్హతకు సంబంధించినదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, స్పీకర్ ఖైరతాబాద్ ఖాళీ అని నోటిఫై చేస్తే ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసే ఆస్కారం ఉందన్నారు. అందువల్ల పిటిషన్‌ను నేడు (మంగళవారం) విచారణ చేపట్టాలని కోరారు. ప్రతివాదుల తరపు న్యాయవాదులు కూడా కోర్టు హాల్‌లోనే ఉన్నారని నివేదించారు. దీనిపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది మహేశ్ జఠ్మలాని స్పందిస్తూ, రేపు (బుధవారం) ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. అన్ని వైపుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని తెలిపింది. అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న తాను 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(ఎ) రెడ్ విత్ ఆర్టికల్ 191(2)కింద తనను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఎమ్మెల్యే అనర్హత విషయంలో స్పీకర్ తీసుకొనే నిర్ణయా లను న్యాయ స్థానాలుసమీక్షించడానికి వీలులేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగ సంఘాల చర్చల్లో ప్రతిష్టంభన

**సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీ**

**ప్రధాన డిమాండ్లు ప్రస్తావించిన సంఘాలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** రాష్ట్ర ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల చర్చలు వాయిదా పడ్డాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందుబాటులో లేకపోవడంతో మంగళవారం సాయంత్రం 6 గంటలకు సమావేశమవుదామని ఉద్యోగ సంఘాల నాయకులకు సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన ప్రధాన డిమాండ్లు ఆర్థికపరమైన అంశాలు కావటంతో భట్టి విక్రమార్కతో చర్చించాలని ఇరువురు భావిస్తున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎస్ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. ప్రధానంగా నాలుగు డిమాండ్లపై వారు చర్చించారు. సమావేశం ప్రారంభం కాగానే తొలుత నూతన ఉద్యోగ ఆరోగ్య పథకంపై చర్చించారు. దాదాపు ఒక గంటపాటు అదే అంశంపై చర్చించడంతో ఉద్యోగ సంఘాల నేతలు మిగిలిన అంశాలను కూడా చర్చించాలని కోరారు. పీఆర్సీని అమలు చేయాలనీ, పెండింగ్ ఉన్న డీఏల మంజూరు, ఉద్యోగులకు, పెన్షనర్లకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు ప్రతి నెల రూ.2,000 కోట్లు కేటాయించడం, అందులో 50 శాతం ఉద్యోగులకు, 50 శాతం పెన్షనర్లకు చెల్లించాలని నేతలు కోరారు. అదే విధంగా సీపీఎస్ రద్దు, 2003 డీయస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్లను ముందుకు తెచ్చారు. దీనిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి మరోసారి రాత్రి 7.30 గంటలకు చర్చిద్దామని సీఎస్ కోరారు. దీంతో ఉద్యోగ సంఘాల నేతలు మరోసారి సమావేశానికి సిద్ధమవగా, డిప్యూటీ సీఎం అందుబాటులో లేని కారణంగా చర్చలను నేటి సాయంత్రం 6 గంటలకు వాయిదా వేసినట్టు సీఎస్ సమాచారాన్ని అందజేశారు. సీఎస్ సమావేశం సందర్భంగా సీపీఎస్ రద్దు విషయంలో ఎనిమిది అధికారులతో కమిటీ వేయనున్నట్టు సూత్రప్రాయంగా వెల్లడించినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. నెలాఖరు లోగా పీఆర్సీ రిపోర్ట్ ను తెప్పించుకుంటానని సీఎస్ వెల్లడించారని తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవోస్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, పీఆర్టీయూ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, టీఎన్జీవో, టీజీవో ప్రధాన కార్యదర్శులు ముజీబ్, బి.శ్యాం, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి, కస్తూరి వెంకటేశ్వర్లు, సోమయ్య, పి.వెంకటరెడ్డి, అబ్దుల్లా, కటకం రమేశ్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

# బీమా రంగంలోనూ యూపీఐ

**- పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీకి ఐఆర్‌డీఏఐ కసరత్తు**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 :** భారత బీమా రంగంలో సమూల మార్పులు తెచ్చేందుకు ఇన్సూరెన్స్ రెగ్యూలేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) ప్రయత్నాలు ముమ్మరం చేసింది. డిజిటల్ పేమెంట్స్ రంగంలో యుపిఐ సంచలనం సృష్టించినట్లే.. బీమా రంగంలోనూ పారదర్శకతను పెంచేందుకు ప్రతిపాదిత పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీ (పీఐఆర్) తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఐఆర్‌డీఏఐ ఇటీవల ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. పాలసీదారులకు అన్ని బీమా వివరాలు ఒకే చోట లభించడం, సులభంగా కేవైసీ పూర్తి చేయడం, క్లెయిమ్ చరిత్ర అందుబాటులోకి రావడం వంటి ప్రయోజనాలు ఈ వ్యవస్థ ద్వారా చేకూరుతాయి. జీ-20 డీపీఐ మార్గదర్శకాల ఆధారంగా రూపొందిస్తున్న ఈ ఫెడరేటెడ్ ఆర్కిటెక్చర్ విధానం వల్ల డేటా భద్రతకు ఎటువంటి భంగం కలగకుండా పాలసీదారులకు, బీమా సంస్థలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా సమాచారమంతా ఒకే చోట కేంద్రీకృతం కాకుండా డేటా ఎక్కడ సేకరించబడిందో అక్కడే సురక్షితంగా ఉండేలా ఫెడరేటెడ్ ఆర్కిటెక్చర్‌ను అవలంబిస్తున్నారు. దీని ద్వారా పాలసీదారులకు జీవిత, ఆరోగ్య, మోటార్ , ఆస్తి బీమాలకు సంబంధించిన అన్ని పాలసీల వివరాలు ఒకే చోట కనిపిస్తాయి. నామినీలు, రెన్యూవల్స్, క్లెయిమ్‌లు సులభంగా పర్యవేక్షించవచ్చు. పాలసీల మార్పిడి (పోర్టబిలిటీ) మరింత సులభమవుతుంది. బీమా కంపెనీలకు పాలసీలు, క్లెయిమ్ చరిత్ర పారదర్శకంగా లభించడం వల్ల అండర్‌రైటింగ్ ఖచ్చితత్వం పెరుగుతుంది. మోసాలను అరికట్టడానికి వీలవుతుందని ఐఆర్‌డిఏఐ వర్గాలు భావిస్తున్నాయి. బ్యాంకులు, ప్రభుత్వాలకు కూడా వెరిఫైడ్ కవరేజ్ డేటా అందుబాటులోకి రావడం వల్ల రుణాల మంజూరు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభమవుతుంది.ప్రస్తుతం బీమా రంగంలో పాలసీదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకే వ్యక్తి వివిధ బీమా సంస్థల నుంచి పాలసీలు తీసుకున్నప్పటికీ ప్రతిసారీ కేవైసీ ప్రక్రియను విడివిడిగా పూర్తి చేయాల్సి వస్తోంది. అలాగే, క్లెయిమ్ చరిత్ర అందుబాటులో లేకపోవడం వల్ల అండర్‌రైటింగ్‌లో ఇబ్బందులు తలెత్తుతు న్నాయి.అంతేకాకుండా వినియోగదారులు తమకు నచ్చిన బీమా పాలసీని సులభంగా పోల్చుకునే అవకాశం లేక, ఏజెంట్లు చెప్పే మాటల మీదే ఆధారపడాల్సి వస్తోంది. ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు వీలుగా ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరోను పూర్తిగా ఐఆర్‌డీఏఐ యాజమాన్యంలోని లాభాపేక్ష లేని సంస్థగా పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదించారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్ ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేండ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్ను తిరిగి విచారణ చేపట్టాలంటూ ఢిల్లీ కోర్టు సోమ వారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివే శారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ను దాఖలు చేశారు."భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 175(3)ను పాటిం చకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పిం చకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వు లో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యా మ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణ నలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది." అని న్యాయమూర్తి అన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో ఆయన అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, ఆ తర్వాత కాలంలో అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆయన తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మి రెడ్డికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఫుటేజీలను సేకరించి కోర్టుకు సమర్పించినప్పటికీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ప్రత్యేక కోర్టు పరిధిలో ఉన్నందున మెజిస్ట్రేట్ రిమాండ్‌ను తిరస్కరించలేరని చెప్పారు. ఆ ఉత్తర్వులను రద్దు చేసి ఎమ్మెల్సీల రిమాండ్‌కు ఆదేశించాలన్నారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది.

# జూరాల వద్ద హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు చుట్టూ 12 కిలోమీటర్ల పరిధిలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బాసు హనుమంతునాయుడు తదితరులను పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. పాలమూరు జిల్లాలో సాగునీటి కోసం రెండు రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. జూరాల ఆయకట్టులో పొలాలు ఎండిపోవడంతో శనివారం రైతులే స్వయంగా ఎడమ కాలువ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో అధికారులు అర్ధరాత్రి తిరిగి గేట్లు మూసివేశారు. ఈ నేపథ్యంలో జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జూరాల ప్రాజెక్టు ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జూరాలకు బయలుదేరారు. నందిమల్ల వద్ద పోలీసులు ఆయనను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని నిరసన తెలిపేందుకు రైతులతో కలిసి వెళ్లడం నేరమా అంటూ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల్ని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

గ్రామసభలు నిర్వహించి యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలను ప్రవేశపెట్టాలని మంత్రి సీతక్క మార్గనిర్దేశం చేశారు. ఆయా గ్రామాల వారీగా అవసరాలు, నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలని సూచించారు.**ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలి..** ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లాల వారీగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఈ సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు.

# శ్రీ వినాయక స్వామి వారి సేవలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**వత్సవాయి, సెప్టెంబర్ 21 మన ప్రజావాణి** పోలంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ కమిటీ హాల్ వద్ద భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన శ్రీ వినాయక స్వామి వారిని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలంపల్లి గ్రామ ప్రజలందరికీ, ఎస్సీ కాలనీ వాసులకు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నే భాస్కరరావు, దారెల్లి చిరంజీవి, ఆవుల రామారావు, కిరణ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైన కాశీబుగ్గ హైస్కూల్ విద్యార్థిని తేజస్విని

- శ్రీకాకుళం లోని హైస్కూల్లో జరిగిన పోటీల్లో తేజస్వి కి మొదటి స్థానం దక్కింది.



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా హై స్కూల్ లో సోమవారం జరిగిన జిల్లా స్థాయి నేషనల్ సైన్స్ సెమినార్ లో కాశీబుగ్గ హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని పి. తేజస్విని ప్రథమ స్థానం సాధించింది. ఇటీవల మండల స్థాయిలో జరిగిన సైన్స్ సెమినార్లో ఎంపికైన విద్యార్థులంతా శ్రీకాకుళం హై స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సెమినార్లో పోటీ పడగా మొదటి స్థానమును పి తేజస్విని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు డీఈఓ రవికుమార్ తెలిపారు ఈ పోటీలు భారతదేశ శక్తి పాత్ర - 2047 అనే అంశంపై జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ జరగగా 30 మండలాల నుంచి వచ్చిన విద్యార్థులతో పోటీ జరగగా మొదటి స్థానమును పి తేజస్విని సాధించగా ఆమెకు డీ ఈ ఓ రవికుమార్ మొదటి బహుమతి ని అందజేశారు. ఈమె త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ పోటీలలో పాల్గొననున్నారు. పి తేజస్విని కి గైడ్ టీచరుగా కాశీబుగ్గ హై స్కూల్ ఉపాధ్యాయులు కొల్లి వెంకటరావు వ్యవహరించారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ పోటీకి తేజస్విని ఎంపిక కావడం పట్ల హెచ్ఎం చిన్నమనాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ విజయకుమారి ఇతర మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మామిడి రైతుల గోడు పట్టించుకోని అధికారులు!

- మూడు నెలలుగా ఎదురుచూపులే.. వర్షాకాలం ముగుస్తున్నా మొక్కలకు అందని సాయం



**ఝరాసంగం, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** ఝరాసంగం మండలం మాచునూర్ గ్రామంలో మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులు అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడి మొక్కలు నాటి మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి అందాల్సిన హార్టికల్చర్ సాయం/అనుమతులు (HO/H) ఇప్పటికీ అందలేదని రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై పలుమార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి స్పందన లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా హార్టికల్చర్ అధికారి సునీత మేడంను పలుమార్లు కలిసి విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. వర్షాకాలం ముగియడానికి సుమారు 15 రోజులు మాత్రమే సమయం ఉండటంతో, ఇప్పటికైనా అధికారులు స్పందించి మామిడి రైతులకు అవసరమైన సాయం అందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం పండ్ల తోటల సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు సాయం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాచునూర్ మామిడి రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

## ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ని కోరారు.



దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారిని కలిసి వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలని కోరుతూ వివరాలతో వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని తెలిపారు. అలాగే, తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్న ఆలోచనతో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. PMAYG పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ అందుకు కేంద్ర మంత్రి కి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రికి ఢిల్లీలో వినతిపత్రం అందించిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి ని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని, అలాగే సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

# మార్చి 2027 లోగా అన్ని భూ సమస్యలకు పరిష్కారం

- ఇనామ్ సమస్య న్యాయపరమైన చిక్కులతో కూడుకున్నది
- అయినప్పటికీ పరిష్కరి ంచేందుకు ప్రయత్నం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 21 మన ప్రజావాణి** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వీస్ ఇనాం భూముల సమస్య న్యాయపరమైన చిక్కులతో కూడుకున్నదని పరిష్కారం కావటానికి జాప్యం అవుతుందని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం చెప్పారు. ఆయన సోమవారం జగ్గయ్యపేటలో ఇనాం భూబాధిత సంఘం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 చట్టం ఆసరా చేసుకుని ఈ సర్వీస్ ఇనాం భూములను దేవాదాయ శాఖ అధికారులు దేవాలయ భూములుగా నమోదు చేయడం వల్ల 22 ఏ1సీ లో అవి నిషేధిత జాబితాలో చేర్చాయని చెప్పారు. 1956 సర్వీస్ ఇనాం ఎవల్యూషన్ యాక్ట్ కన్వర్ట్ ఇంటు రైత్వారి పట్టాస్ చట్టంలో భూములకు సర్వీస్ నిబంధన సవరిస్తూ భూములపై హక్కులు కల్పించిందని, 16/2013 చట్టం తిరిగి సర్వీస్ తో కూడిన నిబంధనగా చేర్చడం వల్ల సమస్య తలెత్తిందని చెప్పారు. చట్టం అమల్లో జరిగే లోటుపాట్లను గమనించకుండా అప్పటి ప్రభుత్వం ఈ చట్టం చేసిందని అన్నారు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చే ఏడాది మార్చినాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ప్రయత్నిస్తున్నారని, పరిపాలనాపరంగా సులువుగా అయ్యే సమస్యలపై ప్రస్తుతం దృష్టి సారించారని చెప్పుకొచ్చారు. సర్వీస్ ఇనాం భూ సమస్య పరిష్కారంలో న్యాయపరంగా ఇబ్బందులు ఉన్నాయని, అవి రాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కావాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి జాప్యం కావచ్చేమో గాని, పరిష్కారం కావడం ఖాయమని వెల్లడించారు. ఇప్పటికే సర్వీస్ ఇనామ్ బాధితులు జగ్గయ్యపేటలో చేస్తున్న ఆందోళన సీఎంకి వెళ్లిందని, అక్కడ నుంచి తనను కూడా సంప్రదించడం జరిగిందని చెప్పారు. బాధితుల గ్రాఫ్రీఫ్టశీతీఎం నిర్ణయం తీసుకోవాల్సింది బాధితులేనని, తన బాధ్యతగా తనకు తెలిసిన సమాచారాన్ని తెలిపేందుకు వచ్చినట్లు చెప్పారు.

# శ్రీకాకుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- ఆర్డీవో కు వినతి పత్రము ఇచ్చిన రైతు సంఘం
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.




**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సోమవారము పలాస ఆర్డీవో ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందించారు. ఖరీఫ్ సీజన్లో ఇంతవరకు జిల్లాలో కురవవలసిన సగటు వర్షపాతం కంటే 57% పైబడి లోటు ఉన్నది. ఈ వర్షాభావ పరిస్థితుల్లో రైతాంగం అనేక వ్యయ ప్రయాసలు కోర్చి, వరిమాగాణుల్లో విత్తుకున్న వెదలు, ఇతర అన్ని రకాల పంటలు ఎండిపోయి, పంట చేతికి వచ్చే పరిస్థితిలేదు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెప్పల అజయ్ కుమార్ మాట్లాడుతూ, వంశధార, ఉప్పోర్ రిజర్వాయర్ వంటి అనేక పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు ప్రభుత్వం పూర్తి చేయనందున పంటలకు సాగునీరు లేక రైతాంగం తీవ్రమైన ఆర్థిక నష్టానికి గురైనందున వ్యవసాయ రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు స్వల్పకాలిక విత్తనాలు ఉచితంగా అందించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టి, జి రాంజీ ఉపాధి పథకం కింద 200 పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం వజ్రపుకొత్తూరు మండల అధ్యక్ష కార్యదర్శులు కే బాలాజీ, టి భాస్కర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దుబ్బ బానమ్మ భాస్కర్, యంపల్ల కామేశ్వరరావు, కే హేమసూధన, బత్తిని ప్రసాదరావు,టి రాజు, బి దుర్యోధన, సీటు గణపతి, అర్లీ దానేషు, జుత్తు సోమేశు తదితరులు పాల్గొన్నారు.

# పలాస మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి..

- పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చిన.. ఐక్యంగా గెలుపుకు కృషి చేయాలి..
- కూటమి నాయకులంతా ఐక్యంగా సత్తా చాటాలి
- రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో వైసీపీ పార్టీ కు తగిన గుణపాఠము చెప్పాలి.
- పలాస నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు, జాతీయ ఉపాధ్యక్షుడు నజీర్






**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, పలాస నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నజీర్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల పోటీ చెయ్యబోయే ఆశావహులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల బరిలో పార్టీ తరఫున ఎవరు నిలిచినా.. అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాలకు తావివ్వకుండా, పార్టీ ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ సముచిత గౌరవం, ఉన్నత గుర్తింపు ఇస్తుందని భరోసా కల్పించారు.

కూటమిలోని అన్ని పక్షాల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని కోరారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలకు ప్రజలు ఎలాగైతే గట్టి బుద్ధి చెప్పారో, అదే తరహాలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ వైకాపాకు తగిన గుణపాఠం చెప్పేలా కూటమి శ్రేణులు సమష్టిగా పనిచేసి విజయ బావుటా ఎగురవేయాలని నజీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గౌతు శిరీష, రాష్ట్ర ఏపీ టి పీ సి చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ నియోజకవర్గ స్థాయి టీడీపీ, ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి

- పదవులు దక్కకపోవడంపై మండల స్థాయిలో మాదిగల అంతర్గత సమావేశం
- మూకుమ్మడి రాజీనామాలపై చర్చ జరుగుతోందన్న ప్రచారం




**కోనరావుపేట మండలం, సెప్టెంబర్ 21 ప్రజావాణి** కోనరావుపేట మండల పరిధిలోని అధికార పార్టీ లో రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మాదిగ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదనే అంశంపై మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అంతర్గత సమావేశం నిర్వహించినట్లు సమాచారం. మండలంలో మాదిగ సామాజిక వర్గానికి గణనీయమైన జనాభా, ఓటు ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటీలు, వివిధ కమిటీలు, పార్టీ పదవులు తదితర విషయాల్లో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదనే అభిప్రాయాలను సమావేశంలో పలువురు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. "ఓటు సమయంలో మాదిగల ప్రాధాన్యత గుర్తుకు వస్తుంది.. పదవుల పంపకంలో మాత్రం ఎందుకు గుర్తుకు రావడం లేదు?" అనే ప్రశ్నను పలువురు నాయకులు లేవనెత్తినట్లు సమాచారం. సామాజికంగా, రాజకీయంగా మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ప్రస్తుత పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కొందరు నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలా? లేక పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలా? అనే అంశంపై కూడా చర్చించినట్లు మండలవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అయితే రాజీనామాలపై తుది నిర్ణయం తీసుకున్నట్లు అధికారికంగా వెల్లడించలేదు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు నామినేటెడ్ పదవులు, కమిటీలు, పార్టీ బాధ్యతల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, సామాజిక న్యాయం పాటించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం మరియు ప్రజాప్రతినిధులు స్పందించి మాదిగ నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు.

"ప్రాతినిధ్యం కోసం ప్రశ్నించడం ఎవరికీ వ్యతిరేకం కాదు.. సామాజిక న్యాయం కోసం జరిగే ప్రజాస్వామ్య పోరాటం" అని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నట్లు సమాచారం.

# మట్టి గణపతికి భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు..





**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇన్ గుర్తి మండలం చిన్ననాగారంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రకృతి స్వరూపుడైనమట్టి గణపతికి భక్తితో ఘనమైన పూజలు కొనసాగుతున్నాయి. స్టూడెంట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విగ్నేశ్వరని ఉత్సవాలకు కలమ్మ జనరల్ స్టోర్స్ ప్రొప్రైటర్ పోలోజు హయగ్రీవ చారి భాగ్యలక్ష్మి దంపతులు రూ.30 వేల తో మట్టి గణపతిని అందజేశారు. విఘ్నేశ్వరుడు తన తండ్రి మహాశివుని లింగం కు జలాభిషేకం జలదార కురిపిస్తూ ఉన్న ఈ మహా మహా గణపతిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పూజలు చేస్తున్నారు. స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు స్టూడెంట్ యూత్ బైరు వినయ్ గౌడ్,మోటపోతుల అభి,బైరు రంజిత్ గౌడ్,మద్దెల బన్నీ గౌడ్,బండారి సాయి గౌడ్, బింగి సిద్ధార్థ గౌడ్,కనుకంటి వంశీ,ఆలకుంట్ల సంతోష్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.మట్టి విగ్రహం పంచభూతాలకు ప్రతీక..మట్టితో తయారు చేసిన విగ్రహం పంచభూతాల ఆరాధనకు ప్రతికని మట్టి విగ్రహాన్ని స్టూడెంట్ యూత్ కు అందజేసిన దాతలు పోలోజు హయగ్రీవ చారి భాగ్యలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. వినాయకుడు మట్టి నుంచే జన్మించాడని, పార్వతి దేవి నలుగు పిండి నుంచి ప్రాణం పోసుకున్నాడన్నారు. మట్టి నుంచే పుట్టాం తిరిగి మట్టిలోనే కలుస్తాం అనే సత్యాన్ని వినాయక నిమజ్జనం ద్వారా మనకు శాశ్వత సత్యం బోధపడుతుందన్నారు.మట్టి విగ్రహాల నిమజ్జనంతో నీటిలోని ఏ ప్రాణికి హాని జరగదని పర్యావరణానికి నష్టం వాటిల్లదని అందుకే స్వామివారి మట్టి విగ్రహ ఏర్పాటుకు చేయూతనిచ్చామన్నారు.

# అశ్వారావుపేట ప్రాథమిక ఏరియా హాస్పిటల్ లో నిబంధనలకు తిలోదకాలు: ఆరోగ్య అవగాహన టీవీలో వంటల ప్రోగ్రామ్స్!

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 21(మన సమగ్ర ప్రజావాణి):**ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు ఆరోగ్య సూచనలు, వ్యాధుల నివారణ పద్ధతులు మరియు ఆసుపత్రి సేవలపై అవగాహన కల్పించాల్సిన టీవీలు తమ అసలు లక్ష్యాన్ని కోల్పోతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని ప్రాథమిక ఏరియా హాస్పిటల్ (Primary Area Hospital) లో ఏర్పాటు చేసిన డిస్ప్లే టీవీలో ఆరోగ్య సమాచారానికి బదులుగా వంటల కార్యక్రమాలు ప్రసారం కావడం పట్ల స్థానిక ప్రజలు, రోగులు మరియు వారి బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఆసుపత్రుల్లోని వెయిటింగ్ హాల్స్, ఓపీ (ఓ్రా) విభాగాల వద్ద ఏర్పాటు చేసే టీవీలలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా నివారణ చర్యలు, గర్భిణీలకు పౌష్టికాహార సూచనలు, ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, లభించే మందుల వివరాలు మరియు ఆరోగ్యశ్రీ పథకం ప్రయోజనాలను ప్రసారం చేయాల్సి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చి గంటల తరబడి నిరీక్షించే రోగులకు ఈ సమాచారం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.అయితే అశ్వారావుపేట ఏరియా హాస్పిటల్‌లో అందుకు విరుద్ధమైన వాతావరణం కనిపిస్తోంది. రోగులు కూర్చునే ప్రధాన నిరీక్షణ ప్రాంతంలో ఉన్న టీవీలో నిత్యం వంటల ప్రోగ్రామ్‌లు, వినోద కార్యక్రమాలు ప్రసారం




చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది బాధ్యతారాహిత్యం వల్ల టీవీ ఏర్పాటు చేసిన ముఖ్య ఉద్దేశం పూర్తిగా పక్కదారి పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు.పేద రోగులకు ఉపయోగపడే సమాచారాన్ని అందించాల్సింది పోయి, ఇటువంటి ప్రోగ్రామ్‌లు వేయడంపై స్థానిక మీడియా మరియు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వైద్యాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంటనే స్పందించి, ఆసుపత్రి టీవీలో కేవలం ఆరోగ్య అవగాహన వీడియోలు మరియు వైద్య సేవల మార్గదర్శకాలను మాత్రమే ప్రసారం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.






# భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు.

● ఏడవ రోజు నిమజ్జనం సందర్భంగా కృష్ణ తండా లో ఘనంగా శోభాయాత్ర.



**హుజూర్నగర్ సెప్టెంబర్ 21 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజక వర్గ మఠంపల్లి మండలం లోని కృష్ణ తండా లో ఏడవ రోజు గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ప్రతిష్ఠించిన గణనాథుడికి ఉదయం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, గణపతి నామస్మరణల మధ్య సాగిన శోభాయాత్రలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి. నిమజ్జన వేడుకల సమయంలో భక్తులు మరింత ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. యువకులు నృత్యాలతో సందడి చేయగా, మహిళలు మంగళహారతులతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగిన అనంతరం సంప్రదాయ పద్ధతిలో గణేష్ విగ్రహాన్ని మట్టపల్లి లోని కృష్ణమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. వినాయక లడ్డూ వేలంపాటలో గ్రామానికి చెందిన నారాయణ, లక్ష్మ, చంద్రశేఖర్ లు కలిసి రూ.10,000 లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు రమాదేవి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ పానుగోతు సాంబయ్య,మేనేజ్మెంట్ 4వ వార్డు మెంబర్ భూక్యా నారాయణ నాయక్,మాలోతు లక్ష్మణ్ ఎలక్ట్రిషన్ కృష్ణ తండా, కృష్ణ తండా గ్రామ పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులు, తండా నాయక్, కార్బరీ అందరూ పాల్గొని నిమజ్జన వేడుకలను విజయవంతం చేశారు.

# క్రీడా మైదానంలో కొలనూరు విద్యార్థుల జోరు.. పతకాల పంట!

● డివిజనల్ స్థాయిలో సత్తా చాటి.. జిల్లా స్థాయి పోటీలకు పలువురు ఎంపిక

**కొలనూరు, సెప్టెంబర్ 21:** సుల్తానాబాద్‌లో నిర్వహించిన డివిజనల్ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొలనూరు విద్యార్థులు సత్తా చాటారు. వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించడంతో పాటు, పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో పాఠశాలలో, కొలనూరు గ్రామంలో క్రీడా సందడి నెలకొంది.డివిజనల్ స్థాయి పోటీల్లో అండర్--17 బాలికల విభాగంలో సౌమ్య శ్రీ డిస్కస్ త్రోలో బంగారు పతకం, షాట్‌పుట్‌లో రజత పతకం సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. అదే విభాగంలో కె. కీర్తన 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించింది.అండర్--17 బాలుర విభాగంలో శ్రీ విష్ణు షాట్‌పుట్‌లో రజత పతకం సాధించాడు. అలాగే అండర్--14 బాలుర విభాగంలో శ్రావణ్




డిస్కస్ త్రోలో కాంస్య పతకం, సాయి చరణ్ 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.డివిజనల్ స్థాయిలో పతకాలు సాధించడంతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు, గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ఇదే క్రీడా స్ఫూర్తితో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, కొలనూరు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు నిరంతరం క్రీడా శిక్షణ అందిస్తూ వారి ప్రతిభను వెలికితీస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పి. సదయ్యను కూడా ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్, ఉపసర్పంచ్ అభినందించారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదల కీలకమని పేర్కొన్నారు.డివిజనల్ స్థాయిలో పలు పతకాలు సాధించడంతో పాటు జిల్లా స్థాయి పోటీలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న జిల్లా స్థాయి పోటీల్లోనూ కొలనూరు విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# యువతికి వీడియో కాల్ చేసి ఉరివేసుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్ మలక్పేటలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ (35) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముసారాంబాగ్ శాలివాహననగర్లోని తన ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అంబర్పేట హెడ్క్వార్టర్స్ రైటర్గా పనిచేస్తున్న ఆయన.. ఆదివారం అర్ధరాత్రి ఓ యువతికి వీడియో కాల్ చేసి, తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చూపించాడు. దీంతో ఆమె చైతన్యపురి పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# సాలకపూర్ గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి

● గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్

● గ్రామ పాఠశాల ప్రహరీ గోడకు భూమిపూజ



**మద్దూరు సెప్టెంబర్ 21, ప్రజా వాణి,**మండలంలోని సలాకపురం గ్రామంలోనీ పాఠశాల ప్రహరీ గోడకు గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధి హామీ నిధులనుండి ఆరు లక్షల రూపాయలతో పాఠశాల ప్రహరీ గోడకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్.చెట్టే ఐలయ్య, మాజీ సర్పంచ్ వంగ బాల్ రెడ్డి, వార్డు సభ్యులు గడిపే నిర్మల వగలబోయిన ప్రసాద్, చెట్టుకూరి రాజు,కడకంచి యాదగిరి,చెట్టే చంద్రవ్వ,పాఠశాల హెచ్ఎం రేష్మ,ఉపాధ్యాయుడు చంద్రయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చామంతుల దేవేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ.ఎస్. రావు జయంతి సందర్భంగా మెగా ఆరోగ్య, రక్తదాన శిబిరం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** డాక్టర్ ఏ.ఎస్. రావు జయంతిని పురస్కరించుకుని రెటినోవా నోవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించిన మెగా ఆరోగ్య, రక్తదాన శిబిరానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కుషాయిగూడలోని సాయి సుధీర్ డిగ్రీ, పీజీ కళాశాల, జుజxూ లో సోమవారం నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజమే అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు అందించడంతో పాటు రక్తదానంపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, బీపీ, షుగర్, జుజ+,



గైనిక్ చెకప్, హోమియోపతి, ఫిజియోథెరపీ తదితర ఉచిత వైద్య సేవలు అందించారు. అదేవిధంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో రెటినోవా నోవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డి. సునీల్ కుమార్ ట్రాఫిక్ జx మల్లేష్ , ఐx వెంకటేశ్వర్లు SI సాయిలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి



సోమశేఖర్ రెడ్డి మహేష్ గౌడ్ ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.సేవ సహకారం బలమైన సమాజం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభించింది.

# రైతులకు బిగ్ అలర్ట్.. ఈ నెల 30 వరకే

TG: రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, సబ్సిడీలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ ఐడీ ద్వారా నిజమైన రైతులకు PM కిసాన్ (ఏడాదికి రూ.6వేలు) వంటి పథకాలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఆధార్, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ నంబర్తో మీసేవ లేదా AEO దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. *SEP 22 నుంచి 30 వరకు ఈ అవకాశం ఉంటుందని వివరించారు.



# అప్రకటిత విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు

● రైతులకు 24 గంటల కరెంట్ కాదు.. కనీసం 16 గంటలైనా ఇవ్వాలి: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి, సెప్టెంబరు 21 (ప్రజావాణి):** సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం సాధ్యం కాకపోతే కనీసం 16 గంటలైనా నిరంతరాయంగా విద్యుత్ అందించి ఎండుతున్న వరి పంటలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నాగార్జునసాగర్‌లో 535 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికీ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోవడం బాధాకరమన్నారు. సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తున్నారనే విషయం తప్ప, నీరు ఎప్పుడు వస్తుందో, ఏ మేజర్‌కు ఎప్పుడు చేరుతుందో, ఎప్పుడు నిలిపివేస్తారో రైతులకు స్పష్టత లేకుండా పోయిందన్నారు.సాగర్ నీటి విడుదలకు సంబంధించి ప్రభుత్వం సరైన టైం టేబుల్ ప్రకటించకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. నీరు వచ్చినప్పుడు ముందుభాగంలోని పొలాలకే సరిపోతుందని, కాలువ చివరి భూముల రైతుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. సాగర్




నీటి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి, పంటలకు అవసరమైన ఆరుతడులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మండలంలోని అన్ని చెరువులను సాగర్ నీటితో నింపుతామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రెండు, మూడు గ్రామాల్లోని చెరువులు మినహా మిగిలిన చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందలేదన్నారు. చెరువులను నింపకపోవడంతో ఆయకట్టు పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి రైతులకు 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు కనీసం 8 నుంచి 9 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందించడం లేదని వెంకటేశ్వర్లు ఆరోపించారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. విద్యుత్ సరఫరా పలుమార్లు నిలిచిపోవడంతో మోటార్లు నడపలేక, పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.రోజుకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం సాధ్యం కాకపోయినా కనీసం 16 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తేనే రైతులు వేసుకున్న పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సాగర్ నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేసి, పంటలకు అవసరమైన ఆరుతడులు అందించాలని, మండలంలోని అన్ని చెరువులను సాగర్ నీటితో నింపాలని, అలాగే రైతులకు కనీసం 16 గంటలైనా నిరంతరాయ విద్యుత్ అందించి పంటలను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.

# గోరికొత్తపల్లిలో ధర్మ సమాజ్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం - వరంగల్ సభకు పిలుపు



**గోరికొత్తపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సమావేశమయ్యారు.ఈ నెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "ఎవరి కులం ఎంతో – వారికంత వాటా"అనే నినాదంతో భారీ బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా నాయకులు కండే రవి మహారాజ్, ఉమ్మడి రేగొండ మండల నాయకులు మల్యాల సాంబశివ మహరాజ్ మాట్లాడుతూ... బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు, రాజ్యాధికారంలో వాటా కల్పించాలనే డిమాండ్ తో ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు. కులగణన చేసి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొమ్మకంటి నవీన్, కనకం రవి, ఓరుగంటి శ్యామ్, శివ, అజయ్, రఘు, జైరిపోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బలరాం జయంతి సందర్భంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహణ



నంగునూరు, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):నంగునూరు మండలంలోని ఓ గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో భగవాన్ బలరాం జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, రైతులు కలిసి జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భగవాన్ బలరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగవాన్ బలరాం వ్యవసాయానికి, రైతు సమాజానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. రైతుల కష్టాలు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, సాగుకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలపై చర్చించారు. రైతులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించడంతో పాటు రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. రైతుల సంక్షేమమే దేశాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ప్రముఖ్ జీడిపల్లి రజినీకర్ రెడ్డి, కట్కూరి భూపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రైతులు వల్లాపు మోహన్ రెడ్డి, తుపాకుల నరేష్ కుమార్, భాస్కర్, మల్లారెడ్డి, మల్లేశం, మధుసూదన్ రెడ్డి, కోల సతీష్, పొలసాని కృష్ణ ప్రసాద్తో పాటు పలువురు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల ప్రక్రియకు వేగం పెంచిన ప్రభుత్వ అధికారులు





సెప్టెంబర్ 21. ప్రజావాణిన్యూస్/సంగెం సంగెం మండలం గవిచర్ల గ్రామంలో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఎమ్మార్వో రాజకుమార్ ప్రత్యేక దృష్టి సారించారు ఆర్ ఐ శారద,నరేందర్,జిపి.ఓ.ఎస్. కిషోర్,సదానందం,రాజేందర్,శ్రావణ్,క్రాంతి,బి ఎల్ ఓ వెంకటేశ్వర్లు,వి.ఆర్.ఏ వేణు,నతీష్ సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాల పరిశీలన, సవరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు.ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.బూతుల్లో తమ తమ ఓటర్లను అప్రూవల్ కావడం కోసం మరల ఫోటో ఐడెంటి ప్రూఫ్స్ స్కాన్ చేయడం జరిగింది మీ ఓటు వస్తుంది లేని ఎడల మీకు ఓటు పోయే అవకాశం ఉన్నదని ఇన్ని రోజులు టైం ఇచ్చిన అశ్రద్ధ చేశారు ఈరోజు ఆఖరు రోజు కావడంతో అప్రమత్తమైన గ్రామపంచాయతీ బిఎల్వోలు మండల రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాష్పాక సదయ్య, గ్రామ కార్యదర్శి శరత్ కుమార్,గ్రామ సిబ్బంది,వార్డు నెంబర్లు అందరు పాల్గొన్నారు.

# కిరాణా, బేకరీ షాపుల్లో పోలీసుల తనిఖీలు

● గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



ప్రజావాణి/ఎల్లారెడ్డిపేటరాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్,గొల్లపల్లి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులు, బేకరీలు, ఇతర వ్యాపార సంస్థల్లో డాగ్ స్క్వాడ్ సహకారంతో తనిఖీలు చేపట్టారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించడం, నిల్వ చేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అడ్డుకోవడంలో భాగంగా షాపులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించినా, సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు

# రైనోస్ జిమ్ గ్రాండ్ ఓపెనింగ్‌లో పాల్గొన్న

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) కాప్రా పరిధిలోని సాకేత్ రోడ్‌లో, ఖఖీజ ఎదురుగా ఏర్పాటు చేసిన రైనోస్ జిమ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం సోమవారం నాడు జరిగింది.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైనోస్ జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రజలకు మెరుగైన ఫిట్‌నెస్ సేవలు అందించేందుకు రైనోస్ జిమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.జిమ్ నిర్వాహకులు నాగేష్ యెర్రం మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన ఫిట్‌నెస్ సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను వెంటనే పరిష్కరించాలి

● మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 106 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర జెడ్పీహెచ్ఎస్‌లో స్వచ్ఛతా హీ సేవా అవగాహన కార్యక్రమం






పెద్దవంగర సెప్టెంబర్ 21 ప్రజావాణి. పెద్దవంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత, పరిశుభ్రత మరియు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, ఎం పి డి ఓ , ఎం ఈ ఓ బుదారపు శ్రీనివాస్, ఉప సర్పంచ్ వినోద్ , పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నాలుగు రకాల డస్ట్‌బిన్లను సరైన విధంగా ఉపయోగించే విధానంపై హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీస్ నిర్వహించారు. వివిధ రకాల వ్యర్థాలను గుర్తించి, వాటిని సంబంధిత డస్ట్‌బిన్‌లోనే వేయడం, వ్యర్థాలను వేరు చేసి సేకరించడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. విద్యార్థులు స్వయంగా డస్ట్‌బిన్లను ఉపయోగిస్తూ వ్యర్థాల వేర్పాటుపై ప్రాక్టీస్ చేశారు. “తడి వ్యర్థాలు--పొడి వ్యర్థాలు వేరు చేయడం, వ్యర్థాలను సరైన డస్ట్‌బిన్‌లో వేయడం, పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత” అని కార్యక్రమంలో అవగాహన కల్పించారు.పరిశుభ్రమైన పాఠశాల, పరిశుభ్రమైన గ్రామం మరియు ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛతపై అవగాహనను పెంపొందించుకున్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

● జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.




ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్, ఎం. సంపత్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్ లతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం 30 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 08, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించినవి 05, పింఛన్లకు సంబంధించినవి 04, ఉద్యోగాలకు సంబంధించి 06, ఇతర శాఖలకు సంబంధించినవి 07 ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా, ప్రజలకు జవాబుదారీ తనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు ప్రజావాణి కి 11 దరఖాస్తులు..





ప్రజావాణి,నెల్లికుదురు:
మండల కేంద్రం నెల్లికుదురు ఎంపీడీవో ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 11 దరఖాస్తులు బాధితులు అందజేసినట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు. రెవిన్యూ కు సంబంధించిన ఐదు దరఖాస్తులు రాగా,పంచాయతీరాజ్ విభాగానికి చెందిన నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. హౌసింగ్ సమస్యపై ఒకటి, విద్యుత్ సమస్యపై మరో దరఖాస్తు అందినట్లు చెప్పారు. ప్రజావాణిలో తహసిల్దార్ చంద నరేష్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మండల ప్రజలకు సూచించారు.

అభయహస్తం డబ్బులు చెల్లించాలి:సిపిఎం

గత 15 సంవత్సరాల క్రితం ఒక్కో మహిళరూ. 3,800 చొప్పున చెల్లించారని వాటిని తిరిగి మహిళలకు ఇవ్వాలని కోరుతూ ప్రజావాణిలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, సిఐటియు ఎల్లయ్య వినతిపత్రం అందజేశారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి:బిజెపి

మండల కేంద్రం నెల్లికుదురులో రైతుల సౌకర్యార్థం సింగిల్ ఫేస్ నుంచి త్రీఫేస్ విద్యుత్ మార్చడానికి చేసే పనులు గత కొన్ని సంవత్సరాలుగా అర్ధాంతరంగా నిలిపివేశారని వెంటనే పనులు పునరుద్ధరించి విద్యుత్ సమస్య తీర్చాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు చందు రాజకుమార్ ఆధ్వర్యంలో నాయకులు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.బాధావత్ సురేష్,ముస్తఫా పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి ఇవ్వండి

● జనతా గ్యారేజ్ క్రైం నెం. 31 కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి




ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 21(మన సమగ్ర ప్రజావాణి):-గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే వాహనాలకు అనుమతులు ఇవ్వాలని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి హోంమంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డీజీపీ సీవీ ఆనంద్ కు విజ్ఞప్తిచేశారు.జనతా గ్యారేజ్ క్రైం నెం 31 కార్యక్రమంలో జీవన్ రెడ్డి సోమవారం మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదంటూ తనకు సందేశాలు వస్తున్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ లో మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేసిన వెంటనే ఆ రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ జోక్యం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా డీజే వాహనాలకు అనుమతు లు మంజూరు చేసిన విషయాన్ని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.ఒక్క డీజే వాహనం కూడా సీజ్ చేయకూడదని పోలీసు శాఖకు లోకేష్ విజ్ఞప్తి చేశారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కూడా అనుమతులు ఇచ్చారని, మహారాష్ట్ర లో కూడా అక్కడి ఫడ్నవీస్ ప్రభుత్వం డీజే వాహనాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆయన వివరించారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో డీజే వాహనాలకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ఆయన నిలదీశారు. కేవలం భక్తులు వాహనాలపై కేసీఆర్ పాటలు పెట్టుకొని డ్యాన్స్ లు చేస్తున్నారన్న అక్కసు తోనే డీజేలకు అనుమతులు నిరాకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాటలంటే సర్కారుకెందుకంత భయం అని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్మూర్ నుంచి అచ్చంపేట వరకూ గణేష్ నిమజ్జనంలో కేసీఆర్ పాటలే వినిపిస్తున్నాయన్నారు. ఇకనైనా సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి పరిమితులకు అనుగుణంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమాలలో డీజేలకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వాలిబాల్, ఖో-ఖో క్రీడల నిర్వహణకు సింగిరెడ్డి పద్మారెడ్డి ఆర్థిక సహాయం

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్ 20,000 రూపాయలను ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ కు అందించిన సింగిరెడ్డి

అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ఎస్.జి. ఎఫ్ ఘట్కేసర్ జోన్ ఆధ్వర్యంలో అండర్--14, అండర్--17 బాలబాలికల వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ ను సెప్టెంబర్ 22, 23 తేదీలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వహణ, క్రీడాకారులకు మేమేంటోల నిమిత్తం మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి 20,000 రూపాయల విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అశోక్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు దొరికినట్లు సరైన అవకాశాలు



లేక చాలామంది క్రీడాకారులు మరుగున పడిపోతున్నారని, అలాంటి వారి కోసం వాలీబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆకాంక్షించారు. అందరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని విద్యార్థులందరూ సెలక్షన్స్ లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బావి భారత క్రీడాకారులను తయారు చేయడం కోసం క్రీడల నిర్వహణ, జ్ఞాపకాల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు క్రీడల నిర్వహణకు విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ ప్రధానోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బలరాం జయంతి వేడుకలు

- ఘనంగా రైతు దినోత్సవం



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 21:** భగవాన్ బలరాం జయంతిని పురస్కరించుకుని సిద్ధిపేట పేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగుర వేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతుల ఐక్యతతోనే వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. భగవాన్ బలరాం రైతులకు స్ఫూర్తిదాయకమని నాయకులు తెలిపారు. భగవాన్ బలరామ జయంతిని రైతు దినోత్సవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు హాజరయ్యారు. రైతు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు నాయకులు పందిళ్ల మోహన్ రెడ్డి, డాకూరి శ్రీనివాస రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు జీడిపల్లి రజనీకర్ రెడ్డి, కట్కూరి భూపాల్ రెడ్డి, సతీశ్ గౌడ్, తుపాకుల నరేశ్, భాస్కర్, రాములు, పొలాని కృష్ణ ప్రసాద్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతులు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించారు.

# సిద్ధి వినాయకుడికి ఘనంగా ప్రత్యేక పూజలు

- 8వ రోజు భక్తిశ్రద్ధలతో పూజలు..
- వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**నంగునూరు, సెప్టెంబర్ 21:** నంగునూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మండపం వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పాలతో అలంకరించారు. భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించి భక్తులకు



తీర్థప్రసాదాలను అందజేశారు. వినాయకుడి నామస్మరణతో మండపం పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. పూజా కార్యక్రమాల అనంతరం వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు స్థానికులు, యువత, భక్తులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, సర్పంచ్ సానాదుల బాల పోశయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చౌడుచర్ల జైపాల్ రెడ్డి, జాగిరి ఎల్ల గౌడ్, కోల మహేందర్ గౌడ్, కోల కనకయ్య గౌడ్, రాజాపేట గోపాల్, దాసరి శ్రీనివాస్, కట్కూరు భూపాల్ రెడ్డి, అప్పిసు నర్సింలు, రాగుల కనకయ్య, అనరాజు నాగరాజు, పాపిగాని నరేష్, వల్లపు రెడ్డి మధు, కొండిల రాజు, దికొండ భాను, భీమరి కనకరాజు, రేకులపల్లి భాస్కర్ రెడ్డి, అప్పిసు చంద్రం, వీర శివాజీ యూత్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపతి పూజలో పాల్గొని అన్నదానం ప్రారంభించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్



**కల్మలచెరువు, సెప్టెంబరు 21 (ప్రజావాణి):** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహం ముందు ద్వారకా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రులలో భాగంగా సోమవారం నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన దాతలను నిర్వాహకులు అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి జెల్లా సత్యనారాయణ, పాశం అరుణ అమరారెడ్డి, మూలగొండ్ల రవీందర్ రెడ్డి, బొల్లగాని వెంకన్న గౌడ్, శీతల తండా సర్పంచ్ లఘుపతి, రాజు గారి రైస్ మిల్ యాజమాన్యం తదితరులు సహకరించారు ద్వారకా యూత్ కమిటీ సభ్యులు పి. శరత్చంద్ర, జయంత్, నాని, రాకేష్, నవీన్, ప్రసాద్, రాంబాబు, సంతోష్, అశోక్, మహేష్ గౌడ్తో పాటు ఉప సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరుట్లలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

- ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, ఆరుట్ల గ్రామం లో సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** మండలం ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ



ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, ఆయన సహకారంతో ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, వార్డు సభ్యులు అనంగల్ల జగన్నాథం, మహమ్మద్ ఇమ్రాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్, బుట్టి కృష్ణ ముదిరాజ్, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కోరే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్, అంతటి రాజుగౌడ్, మార సురేష్, దాసరమోని రమేష్, మానిపాటి వెంకటేష్, సుంకరి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

- శాఖల సమన్వయంతోనే విజయవంతం: ఏసీపీ వెంకటేశ్వర్

**జైపూర్, సెప్టెంబర్ 21,ప్రజావాణి:** గణేష్ నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని ఏసీపీ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్?టీపీపీ) ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ నవీన్ కుమార్, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో శ్రీపతి బాపురావు, ఎస్ఐ భూమేష్, ఫిషరీస్ సూపర్వైజర్ శ్రవణ్, వైద్య అధికారిణి శ్రావ్యలతో పాటు ఎస్?టీపీపీ, అగ్నిమాపక, అటవీశాఖ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో రెండు లడ్డుల ను దక్కించుకున్న

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరప్ప గడ్డ డివిజన్లోని ధర్మపురి కాలనీ శిరిడి సాయిబాబా ఆలయంలో వినాయకుని నవరాత్రులు పూజించిన పవిత్రమైన లడ్డు వేలం పాటలో 10 కేజీల లడ్డుని 1 లక్ష 5 వేల రూపాయల వేలం పాటలో చేజెక్కించుకున్నారు , అదే కాకుండా 51 రూపాయల తో లక్కీ డ్రా కూపన్ల ద్వారా సుమారు 600 మంది కూపన్లు వేశారు .ఆ లక్కీ డ్రా లో కూడా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి ఐదు కిలోల లడ్డూ లక్కీ డ్రా లో రావడం నిజంగా కూడా చాలా అదృష్టమని ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రజలు అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా 10 కిలోల లడ్డుని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కి ఐదు కిలోల లడ్డుని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ కి కమిటీ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే అందరు చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిది రోజులు పవిత్రంగా పూజలు అందుకున్న



పవిత్రమైన లడ్డుని రెండుసార్లు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులకు దక్కడం నిజంగా కూడా చాలా అదృష్టమని ,ఇది ఎంతో శుభ సూచకమని ఎమ్మెల్యే అన్నారు. వారు కార్పొరేటర్ గా ప్రజలలో అనునిత్యం ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని వారినీ అభినందిస్తూ, వారికి ఎల్లప్పుడూ ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ఉంటాయని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ కూడా ఆ విఘ్నేశ్వరులు ఆశీస్సులు ఉండాలని కొని ఆడారు. అనంతరం వినాయకుని నిమర్జనం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



ఆటపాటలతో స్టెప్పులు వేశారు. కార్యక్రమంలో ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు, భాస్కర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

- పీడీఎస్‌యూ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్



**జైపూర్, సెప్టెంబర్ 21, ప్రజావాణి:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఆర్టీసీ బస్సులను నిలపాలని, ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్ డిమాండ్ చేశారు. సోమవారం కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళాశాల వద్ద బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంగణంలో ఆటస్థలం ఉన్నప్పటికీ వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల క్రీడాకారులు నష్టపోతున్నారన్నారు. చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి విద్యార్థినులు, అధ్యాపకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే తాగునీటి ఆర్వో ప్లాంట్ మూలనపడి బయట నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జి.సౌమ్య, నాయకులు అక్షయ్, కేవీ చారి, స్వప్న, శ్వేత, కిరణ్, మహేష్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపంలో మహా అన్నదానం

**హుజురాబాద్ సెప్టెంబర్ 21** మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తదయా నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పురోహితులు చీరాల హరికృష్ణ వైభవంగా సాగిస్తున్నారు. ఈ చిత్రంలో వినాయకుడి గణేశుడు అందమైన ఆకర్షణీయమైన విగ్రహం కనిపిస్తోంది. వినాయకుడు ఆకుపచ్చని నెమలి ఈకలతో కూడిన సింహాసనంపై ఆసీనులై ఉన్నారు. ఆయన ఇరువైపులా ఎలుకల మూషికాల విగ్రహాలు ఉన్నాయి. వినాయకుడు తెల్లటి వస్త్రాలు ధరించి, ఎర్రటి సరిహద్దులతో అందంగా అలంకరించబడింది ఆయనకు నాలుగు చేతులు ఉండి, ఆభరణాలతో అలంకరింపబడి ఉన్నారు. సోమవారం గణపతి మండపంలో కొంపల్లి అనిత రాము దంపతులుమహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# మద్దూరు నూతన ఎంపిడిఓగా సి హెచ్. శ్రీనివాస్ బాధ్యతలు

- గత ఎంపిడిఓ రామ్ మోహన్ దేవరకద్రకు బదిలీ

**మద్దూరు సెప్టెంబర్ 21, ప్రజా వాణి,** మద్దూరు మండల పరిషత్ ఎంపిడిఓ రామ్ మోహన్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రకు బదిలీ కాగ సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూన్న చిలుముల శ్రీనివాస్ సోమవారం మద్దూరుకు బదిలీపై వచ్చి గత ఎంపిడిఓ రామ్ మోహన్ చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్,ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ మంజుల, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, టైపిస్ట్ రాజ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించిన పద్మశాలిలు



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బోడుప్పల్ పద్మ శాలి సంఘము ప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళు లు అర్పిస్తున్నాము.తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం. ప్రజా సమస్యల పట్ల ఆయన చూపిన నిబద్ధత, సమాజం కోసం చేసిన సేవలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని తెలంగాణ ప్రభుత్వ విద్యా వనరులు కూడా పేర్కొంటున్నాయి. తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుని ఆశయాలు చిరస్థాయిగా నిలవాలి. జల మండలి లోని స్వంత ఇంటిని సైతం తెలంగాణ ఉద్యమం కోసం దారాదత్త చేసిన గొప్ప ఆదర్శ వాది బాపూజ.ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా వదిలిన దీర ధాత్తుడు కొండా లక్ష్మాన్ బాపూజీ.ఈ రోజు ఆ మహనీయుని స్మృతికి వినమ్ర పూర్వక నివాళులు. ఆర్పించిన వారిలో వ్యవస్థాపక అధ్యక్షులు సాయిని అమృతం. అధ్యక్షులు వర్కల వెంకట స్వామి. సంక్షేమ సంఘము అధ్యక్షులు కార్యదర్శులు దోర్నాల విజయ్ కుమార్ వద్దే పల్లి నర్సింగ రావు. ముఖ్య సలహా దారులు డా లక్ష్మి వీరమల్లు సత్య నారాయణ లు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

- నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలి
- ఏ సి పి జి కృష్ణ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 21**పెద్దపల్లి: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి సాయి గార్డెన్‌లో గ్రామీణ ప్రాంతాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఐ ప్రవీణ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మండపాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, డీజే వినియోగం, గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం తదితర అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఉత్సవాల సమయంలో ప్రభుత్వ నిబంధనలు, పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాలను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమములో రూరల్ ఎస్ ఐ మధుకర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా అంగన్వాడీ లో పోషణ మాసం వేడుకలు



**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజావాణి)** రాయికల్ మండలంలోని సింగరావుపేట గ్రామంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తల్లీబిడ్డల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బర్కం జయ మాట్లాడుతూ – పోషణ మాసం అంటే కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రతి తల్లి తన బిడ్డకు సరైన పోషణ అందించే బాధ్యతను గుర్తు చేసే మాసమని అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్ల ప్రాముఖ్యతను తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న బలవర్ధక ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా మాట్లాడుతూ రక్తహీనత నివారణకు, పిల్లల ఎదుగుదలకు పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని సూచించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్వేత మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపం వల్ల చదువుపై ప్రభావం పడుతుందని, తల్లిదండ్రులు పిల్లల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.అనంతరం తల్లులకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి, వాటి తయారీ విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి రమేష్,ఎన్ఎం లత, అంగన్వాడీ టీచర్లు సునీత, అరుణ, ఆశా వర్కర్లు జమున, లావణ్య, గ్రామ మహిళలు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలూరులో ఘనంగా మహిళల కుంకుమ పూజ



**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజావాణి)** రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గ్రామ మహిళలతో కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ మంత్రోచ్చారణల మధ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ "మమ్మల్ని చల్లగా చూడు గణపయ్య" అంటూ స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్, మాజీ సర్పంచ్ వోరుగంటి మోహన్ రావు, అనుపురం గంగాధర్, జాటోత్ బాపూరావు, మక్కల సాయికుమార్, అల్లాల అంజిత్, అల్లాల అజయ్, మట్టగజం రాజు,మట్టగజం రాజేశం, దోమటి సత్యం, ఓరుగంటి భూమారావు, అనుపురం నర్సయ్య, అనుపురం సుధాకర్, ముంజం చిన్నరెడ్డి, ముద్దం నారాయణ, కొత్త వెంకటి, కట్ట లక్ష్మణ్, పిప్పరి మహేష్, కృష్ణ చారి, కడ రాజేందర్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్లలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

- అన్నదాన దాత గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్

**రంగారెడ్డి జిల్లా మంచాల మండలం సెప్టెంబర్ 21. (ప్రజావాణి) ఆరుట్ల:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలో ఆదివారం రాత్రి యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన దాత గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్‌తో పాటు గ్రామ పెద్దలను యూత్



సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్, మాధగోని జంగయ్యగౌడ్, ప్రజాగలం దామర భూపాల్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు మంద మాధవి, మోహన్‌రెడ్డి, మంకు మమత, వినోద్, పున్నం రాము, మాడుగుల బాలమణి, కృష్ణగౌడ్, మొగ్రిపద్మ, ఐలయ్య, లాలాగరి మణెమ్మ, సాతిరి సత్యం, యువ చైతన్య యూత్ సభ్యులు



మానిపాటి వెంకటేష్, మహేష్ గౌడ్, అంజయ్య, భాస్కర్, గణేష్, శ్రీనివాస్, మల్లేష్, శేఖర్, మధు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ ప్రవేశం.. బోరు, సాగుపై వివాదం

- సమస్య పరిష్కారం కాకముందే పొలంలో దున్ని నాట్లు వేశారని పిర్యాదు.
- అధికారులు స్పందించి మాకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి.

**తంగళ్లపల్లి, సెప్టెంబర్ 21, ప్రజావాణి:** తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బర్ల శంకర్ తనకు ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఆకారపు నిర్మల, ఆమె భర్త ఎల్లయ్య అక్రమంగా ప్రవేశించి బోరు వేసి, తాజాగా పొలం దున్ని నాట్లు వేశారని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణి లో పిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. జిల్లెల్ల గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం భూసేకరణలో భాగంగా 2017లో జరిగిన సర్వేలో శంకర్‌కు చెందిన సర్వే నంబర్ 651లోని ఎకరం 7 గుంటల భూమి పోయిందని తెలిపారు.



అందుకు పరిహారంగా 2018 జూన్‌లో సర్వే నంబర్ 672లో ఎకరం 20 గుంటల భూమిని ప్రభుత్వం ప్రొసీడింగ్ సర్టిఫికెట్ ద్వారా కేటాయించిందని పేర్కొన్నారు. అప్పటి నుంచి సుమారు ఎనిమిదేళ్లుగా ఆ భూమిని సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. 2024–25లో తన కుమారుడి అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో, 2025 డిసెంబర్ 3న ఆకారపు నిర్మల, ఆమె భర్త ఎల్లయ్య తన భూమిలోకి ప్రవేశించి హిటాచీతో చదును చేసి బోరు వేశారని శంకర్ ఆరోపించారు. దీనిపై తంగళ్లపల్లి తహసీల్దార్, ఎస్‌ఐలకు ఫిర్యాదు చేయగా, భూ వివాదం పరిష్కారమయ్యే వరకు ఎవరూ ఆ భూమిలోకి వెళ్లవద్దని అధికారులు సూచించినట్లు తెలిపారు.అయితే ఇటీవల మళ్లీ తన భూమిలో పొలం మడులు కట్టి నాట్లు వేశారని శంకర్ ఆరోపించారు. ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు తీసుకుని, సమస్యను పరిష్కరించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

## జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి

**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 21 (సంగారెడ్డి ) జిల్లా ప్రతినిధి** నూతనంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలకు మించి, చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.
సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.
సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు: చంద్రశేఖర్ రెడ్డి



నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.
అధిష్టానానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## క్రీడాకారులకు సింగిరెడ్డి పద్మారెడ్డి ఆర్థిక సహాయం

- బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్
- 20 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ కు అందించిన సింగిరెడ్డి
- అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి

**మేడిపల్లి సెప్టెంబర్ 21( మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ఎస్.జి.ఎఫ్ ఘట్కేసర్ జోన్ ఆధ్వర్యంలో అండర్--14,అండర్--17 బాలబాలికల వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ ను సెప్టెంబర్ 22,23 తేదీలలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా క్రీడల నిర్వహణ,క్రీడాకారులకు మేమెంటోల నిమిత్తం మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి 20 వేల రూపాయల విరాళాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి అశోక్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు దొరికినట్లు సరైన అవకాశాలు లేక చాలా మంది క్రీడాకారులు మరుగున పడిపో తున్నారని,అలాంటి వారి కోసం వాలీబాల్,ఖో-ఖో క్రీడల సెలక్షన్స్,టోర్న మెంట్స్ నిర్వహించడం అభినందనీయమని,ఈ



అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆకాంక్షించారు .అందరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని విద్యార్థులందరూ సెలక్షన్స్ లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపు నిచ్చారు.అదేవిధంగా బావి భారత క్రీడా కారులను తయారు చేయడం కోసం క్రీడల నిర్వహణ,జ్ఞాపకాల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు క్రీడల నిర్వహణకు విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ ప్రధానో పాధ్యాయులు,ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్,కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి,రాము తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

**మన ప్రజావాణి ప్రతినిధి (సంగారెడ్డి సెప్టెంబర్ 21)**చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో జిల్లా కేంద్రంలో ఏ విధంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించామో, అంతకంటే ఎక్కువగా చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ



అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జగ్గారెడ్డి సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.

సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు: చంద్రశేఖర్ రెడ్డి

నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆమె మాదిరిగానే అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అధిష్టానానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు

# జోనల్ కమిషనర్ రాధికా గుప్తాను కలిసిన మాజీ మేయర్ బృందం

- భవానీనగర్ నుంచి మెడ్‌ప్లస్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని వినతి
- పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాళ్ల పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి



**మేడిపల్లి సెప్టెంబర్ 21( మన ప్రజావాణి)**బోడుప్పల్ లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ రాధికా గుప్తాను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కోరారు. బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సోమవారం జోనల్ కమిషనర్ రాధికా గుప్తాను కలిసి బోడుప్పల్ ప్రాంతంలోని పలు అభివృద్ధి,మౌలిక వసతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా భవానీనగర్ నుంచి మెడ్‌ప్లస్ వరకు సీసీ రోడ్డు నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు.అలాగే పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పెండింగ్ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, బోడుప్పల్ ప్రాంత అభివృద్ధికి అధికారులు సహకరించాలని తోటకూర అజయ్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,చేంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి, నాయకులు జక్క రాములు తదితరులు పాల్గొన్నారు.

# యువ టూరిజం క్లబ్ మండల స్థాయి పోటీలు

**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 21:**పాఠశాల విద్య, పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో యువ టూరిజం క్లబ్ మండల స్థాయి పోటీలు సోమవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఏడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. తెలంగాణ, భారతదేశ పర్యాటక ప్రదేశాలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా ఈ పోటీలను నిర్వహించారు.నాటకాలు, నృత్యాలు, ఉపన్యాసాలు, పోస్టర్ తయారీ, పర్యాటక అంశాలపై ప్రజెంటేషన్లు వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ నెల 19న పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులకు మండల స్థాయి పోటీలు జరిగాయి.నంగునూరు మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. మండల స్థాయిలో విజయం సాధించిన



విద్యార్థులకు ఈ నెల 23న జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తారని ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, నంగునూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివకోటి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల,



నంగునూరు జూనియర్ కళాశాల, నర్మెట్ట కేజీబీవీతో పాటు వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పర్యాటకం, సంస్కృతి పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలు దోహద పడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ గారు

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 21**అడవిదేవులపల్లి: మండలంలోని మొల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ శ్రీనివాస్ తండ్రి పెరుమాళ్ళ లచ్చయ్య దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై, లచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం పెరుమాళ్ళ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, లచ్చయ్య గారి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ధనావత్ బాలాజీ నాయక్, అంగోతు హతిరాం నాయక్,కుర్ర సేవ్యా నాయక్, కొత్త మారెడ్డి,పోలు నాగార్జున, ముని నాయక్,తుమ్మల ఫణి కుమార్, రామావత్ మధు నాయక్, రామవాత్ వినోద్ నాయక్,బైరం నర్సయ్య, సైదులు,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- తెలంగాణ రాష్ట్ర ఈస్ట్ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..
- భద్రాద్రి జిల్లా పవిత్రమైన ప్రాంతం.. శ్రీసీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయి...
- వివిధ శాఖల అధికారుల నుంచి వివరాలు తోపాటు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నివేదిక అడిగి తెలుసుకున్న రాష్ట్ర కమిషన్ చైర్మన్
- భద్రాద్రి గిరి మార్ట్ ఏర్పాటు ఆదర్శంనీయం...
- ఐటీడీఏ పీవో రాహుల్ ను అభినందించిన కమిషన్ చైర్మన్
- భద్రాద్రి జిల్లా ఐడీఓసీలో ల్యాండ్, సర్వీస్( ఆర్.ఓ.ఆర్), అట్రాసిటీస్ అంశాలపై ముగ్గురు కమీషన్ సభ్యులతో, అధికారులతో సమీక్షా సమావేశం..
- న్యాయం కోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, అధికారులకు రిఫర్ చేసిన రాష్ట్ర కమిషన్ చైర్మన్

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (సెప్టెంబర్ 21):** ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తూ, రక్షణ చట్టాలను రూపొందించిందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం రోజు భద్రాద్రి జిల్లా ఐడీఓసీలో ల్యాండ్, సర్వీస్ (ఆర్.ఓ.ఆర్), అట్రాసిటీస్ అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం ముగ్గురు కమిషన్ సభ్యులతో కలిసి నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో అతి పెద్ద ఏజెన్సీ జిల్లా భద్రాద్రి జిల్లా అని గుర్తుచేశారు. కమిషన్ సమావేశానికి జిల్లాకు రెండోసారి రావడం జిల్లా అధికారులు ఘనస్వాగతం పలకడం మర్చిపోలేని సంఘటనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా దినదినాభివృద్ధి చెందాలని సూచించారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీల భూమి సమస్యలు, బ్యాక్ లాగ్ పోస్టులు వివరాలు, ఉద్యోగులు రక్షణ కోసం చట్టాలను, రోస్టర్ విధానాలు, రూపొందించి వాటిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిషన్ చర్యలు చేపడుతుందని



గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలపైన ఉద్యోగులపైన ఎటువంటి వేధింపులు కానీ చిత్రహింసలు గాని, ఇబ్బందులు గురి చేసిన శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్ హెచ్చరించారు. న్యాయం కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ బాధితులకు ఎఫ్.ఐ.ఆర్, చార్జిషీట్, కమిషన్, కంపన్సేషన్ వరకు పారదర్శకంగా ఉండేందుకు అధికారులు పనిచేయాలని ఆదేశించారు. భద్రాద్రి జిల్లాకు శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, ఎన్నీ సమస్యలు ఉన్న వాటి పరిష్కారం ఆ రాములోరి దయ వలన సత్వరమే తీరిపోతాయని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. దక్షిణ అయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో భాగ్యమన్నారు. అదేవిధంగా వివిధశాఖల అధికారుల నుంచి వివరాలు తోపాటు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నివేదిక రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి జిల్లా పోలీస్ శాఖ నివేదికను కమిషన్ చైర్మన్ అడుగగా 2014 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 1115 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరించారు. అందులో 51 కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్నాయని, వాటిలో 20 కేసులో చార్జింగ్ చార్జిషీట్ చేశామని, రెండు హైకోర్టు స్టేలు ఉండగా, 9 కేసులు లీగల్ ఒపీనియన్ కోసం ఉన్నాయని, 20 పెండింగ్ కేసులు ప్రస్తుతం ఉన్నట్లు జిల్స్ ఎస్పీ వివరించారు.

ఈ క్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ, జిల్లా పంచాయతీ, డీఆర్డీఓ, ఎస్సీ కార్పొరేషన్, గురుకులాల, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా ప్రజా పరిషత్, ఉపాధి శాఖ మున్సిపల్ శాఖ, వ్యవసాయ శాఖ, పరిశ్రమలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్ జ్యోతిరావు పూలే డిసిఓ, జిల్లా రెవెన్యూ, ఫారెస్ట్, ఐటీడీఏలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలు ఉద్యోగుల సమస్యలు ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సంఖ్య భర్తీ కానీ బ్యాక్లాగ్ పోస్టుల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, వారి అభ్యున్నతే లక్ష్యంగా వివిధ పథకాల అమలుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి న్యాయం కోసం ఎదురు





చూస్తున్న బాధితుల కోసం పని చేయాలని ఆదేశించారు.భద్రాద్రి గిరి మార్ట్ ఏర్పాటు ఆదర్శంనీయమని కమిషన్ చైర్మన్ భద్రాచలం ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ను అభినందించారు. గిరిజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో వారి సాంప్రదాయ వృత్తి ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా భద్రాచలంలో ఈ గిరిమార్టును ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. వారి ఉత్పత్తులు ను ఏర్పాటు చేసి, గిరిజనుల జీవనశైలి విధి,విధానాలను కళ్ళకు కట్టే విధంగా చూపించిన మ్యూజియం అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. వారు ఉత్పత్తి చేసిన వస్తువులను మార్కెటింగ్ చేస్తు ప్రోత్సహిస్తు చర్యలు చెప్పట్టడం, ఇలాంటి మార్పులను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం న్యాయంకోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, నీలాదేవి, డీబీఎఫ్ శంకర్ లతో కమిషన్ చైర్మన్ వెంకటయ్య దరఖాస్తులను స్వీకరించి,సంబంధిత శాఖల అధికారులకు రిఫర్ చేసి ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే సమస్యలు పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

తొలుత రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు భద్రాద్రి పోలీస్, ఏఆర్ విభాగాల ఆధ్వర్యంలో గాడ్ ఆఫ్ హనర్ ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్డిఓ పద్మావతి, సిపిఓ సునీత, జిల్లా షెడ్యూలు కులముల అధికారిని శ్రీలత, కార్పొరేషన్ ఈడీ ఉపేందర్, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీపీఓ అనూష, డీఏవో బాబురావు, విద్యుత్ శాఖ ఈ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 52 మంది లబ్ధిదారులకు రూ.47.65 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 21**మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గానికి చెందిన 52 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.47,65,400 విలువైన సీఎం సహాయనిధి (CMRF) చెక్కులను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీఎం సహాయనిధి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ మనోజ్, నాయకులు తలకొప్పుల సైదులు, జవహర్ నాయక్, కొమ్ము దాసు, శ్రీనివాస్, వెంకటరెడ్డి, సురేష్, సేవా నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం -- తహసీల్దార్ ముప్పు కృష్ణ

**నల్లబెల్లి, సెప్టెంబర్ 21 ప్రజావాణి:**మండల పరిధిలోని అర్షణపల్లి గ్రామంలో సోమవారం భూముల రీ-సర్వే ప్రక్రియను అధికారులు అధికారికంగా ప్రారంభించారు. నల్లబెల్లి మండల తహశీల్దార్ ముప్పు కృష్ణ, రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని సర్వే పనులను పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి, వివాద రహిత రెవెన్యూ సేవలందిచేందుకే ప్రభుత్వం పారదర్శకంగా ఈ రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. ప్రతీ రైతు భూమికి సంబంధించి సరిహద్దులను పక్కాగా నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రికార్డులను భద్రపరుస్తామని పేర్కొన్నారు. రైతులు తమ వద్ద ఉన్న భూమి పత్రాలతో సర్వే బృందాలకు సహకరించి ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.?ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, వీఆర్వోలు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఈస్ట్ వెంకట్‌రెడ్డి నగర్--టెలిఫోన్ కాలనీ రోడ్డు పనులకు శ్రీకారం

- రూ.30 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

**మేడిపల్లి సెప్టెంబర్ 21( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చేంగిచెర్ల డివిజన్‌లో ఈస్ట్ వెంకట్‌రెడ్డి నగర్ నుంచి టెలిఫోన్ కాలనీ వరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను సూచించారు. ఈ రహదారి పూర్తయితే ఈస్ట్ వెంకట్‌రెడ్డి నగర్,టెలిఫోన్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, చేంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అంగోతు తండ వాసికి రూ.39,500

● ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంచాల మండలం. (ప్రజావాణి) సెప్టెంబర్ 21.** అంగోతు తండ గ్రామానికి చెందిన అంబోతు బాలు, తండ్రి లచ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.39,500 (ముప్పై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు) విలువైన చెక్కును జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి డా. బాలకోటి నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా డా. బాలకోటి నాయక్ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలు, అవసరమైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు సకాలంలో అందేలా ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేసిన ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే మాల్రెడ్డి రంగారెడ్డికి, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా డా. బాలకోటి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.డా. బాలకోటి నాయక్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి

# కల్లేపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి.

● ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 21**దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ గారు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆయన గ్రామీణులతో కలిసి పూజల్లో పాల్గొని వినాయకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గ్రా ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు లభించాలని, గ్రామాల్లో సుఖసంతోషాలు విలసిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్, నెహ్రూ, ఎర్ర, లింగ నాయక్, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమర్చన కార్యక్రమము



**జోగిపేట సెప్టెంబర్ 21మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణములో 20వార్డు లో వాసవినగర్ కాలోనిలో మిత్రయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమర్చన కార్యామము నిర్వహించారు. గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని గణపయ్యకు కుంకుమార్చన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున మహిళలు,యాత్ సభ్యులు తదితరులు కాలనీ వాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తప్పుడు ప్రచారంపై మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు

● విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచన

**మంథని:** తన ఫొటోను ఉపయోగించి నిరాధార ఆరోపణలతో తప్పుడు ప్రచారం చేశారంటూ మంథనికి చెందిన నాయిని సంతోష్ చేసిన ఫిర్యాదుపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఈ వ్యవహారంపై గోదావరిఖని ఏసీపీ విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశించినట్లు నాయిని సంతోష్ తెలిపారు.తన ఫొటోను ఉపయోగించి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.ఇదే అంశంపై రూ.2 లక్షల పరువు నష్టం కేసును న్యాయస్థానంలో దాఖలు చేస్తున్నట్లు నాయిని సంతోష్ వెల్లడించారు. మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేయడాన్ని చట్టపరంగా ఎదుర్కొంటామని నాయిని సంతోష్ స్పష్టం చేశారు.


TELANGANA HUMAN RIGHTS COMMISSION
DATED THE 18th DAY OF SEPTEMBER, 2026
SR.No.3647 OF 2026
IN
HRC.No. 5355 OF 2026
Present:
Hon'ble Dr. Justice Shameem Akther, Chairperson

Mr. Nayini Santhosh,
S/o. Manthani,
Peddapalli District,
Mobile No.8106190914. – Complainant

ORDER

Perused the complaint received through post.

2. The grievance of the complainant is that despite submitting written complaints to the Police, Manthani, and the Commissioner of Police, Ramagundam, neither legal action was taken nor FIR has been registered against perpetrators who launched a false, highly defamatory, and character-assassination campaign against him on social media and news media. The complainant further alleges that news articles falsely cited Sub-Inspector Sandeep Kumar ("SI Sandeep Kumar said...") to legitimize these baseless claims, beyond the scope of Crime No.188 of 2026 registered against him. The complainant Seeks an independent inquiry by a senior police officer into the inaction and departmental misconduct of SI Sandeep Kumar, preserve digital and station records, ensure protection against false defamation and grant appropriate relief/compensation.

3. Having regard to the nature of allegations and the material placed on record, in view of the powers vested in the Commission under Section 18 of the Protection of Human Rights Act, 1993, the following recommendation is made:-

# 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన యూత్ నాయకులు





**సెప్టెంబర్ 21.ప్రజావాణి న్యూస్/ సంగెం**50 సంవత్సరాల రథోత్సవ దినోత్సవం దివి 21/9/2026 వరంగల్ జిల్లా పరిధిలోని సంగెం మండలం కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మెట్టుపల్లి సునీల్ జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు అలాగే అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్ వాదులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పేర్ల లలిత రమేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండేటి బాబు,లవ్ కుమార్,మెట్టుపల్లి శేఖర్, కోడూరు సదయ్య,మహంకాళి మొగిలి,సింగారపు ఏలియా,లోహిత సర్పంచ్ బొమ్మెర నగేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, సెప్టెంబర్ 21::-** మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు 67 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.సోమవారం పట్టణంలోని స్థానిక ఐబీ విశ్రాంత భవన్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోనే నియోజకవర్గం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో దూసుకెళుతుందన్నారు. రెండున్నర ఏండ్లలో సుమారు రూ. 2 వేల కోట్లతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా మంచిర్యాలలో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, స్మశాన వాటిక, రోడ్డు వెడల్పు పనులు, లక్షెట్టిపేటలో ప్రభుత్వ పాఠశాల, కళాశాల, 30 పడకల ఆసుపత్రి, దండేపల్లి మండలంలో ఇంటిగ్రెటెడ్ స్కూల్,హాజిపూర్ మండలంలో ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్, ఐటీ పార్క్ లాంటి అనేక అభివృద్ధి జరుగుతున్నాయని వివరించారు. అదే విధంగా లక్షెట్టిపేటలోని మండల అంబేద్కర్ సంఘం భవన నిర్మాణానికి రూ. 15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో భాగంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.పాత బస్టాండ్ ఏరియాలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండా వెంకటాపూర్ పీఏసీఎస్ చైర్ పర్సన్ చెల్ల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు షాహిద్ అలీ, నలిమేల రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి నర్సయ్య, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ ఆరీఫ్, సర్పంచ్‌లు దుమ్మని సత్తయ్య,రాందాస్,కౌన్సిలర్లు పద్మ రమేష్, చంద్రమౌళి,శనిగారపు చిన్నయ్య,నాయకులు అశోక్, కాంతయ్య ,రాందేని వెంకటేష్,కందుల మెహన్,మడిపెల్లి స్వామి, సురేష్, శ్రీధర్,కో- ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పాలకవర్గం, అధికారులు

● కెనాల్‌లో నీటి లభ్యతపై అధికారుల చర్చ..

● ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి





**హుజురాబాద్ ( ప్రజావాణి ) , సెప్టెంబర్ 21**గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు నిమజ్జన ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవడంతో ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌లో ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవడంతో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిమజ్జనానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావడంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు.కెనాల్‌లో నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఆ నీరు హుజురాబాద్ నిమజ్జన ప్రాంతం వరకు చేరుతుందా లేదా అనే అంశంపై కొంత సందిగ్ధత నెలకొంది. ఒకవేళ కెనాల్‌లోకి నీరు చేరకపోతే ప్రత్యామ్నాయంగా ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసి గణనాథుల నిమజ్జనానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ మాధవి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరటాకుల్లో అన్నప్రసాదం.. సంప్రదాయానికి పట్టం!

● పాతికేళ్లుగా కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ





**గుమ్మడిదల, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):**సంస్కృతి, సంప్రదాయాలకు పట్టం కడుతూ.. దైవ సేవే మానవ సేవగా భావిస్తూ గుమ్మడిదలలో కొనసాగుతున్న సిద్ధి వినాయక అన్నప్రసాద వితరణ పాతికేళ్ల మైలురాయిని చేరుకుంది. సిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన 25వ వార్షిక అన్నప్రసాద కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. భక్తులు, దాతల సహకారంతో 25 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ప్రాచీన భోజన సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ.. భక్తులందరినీ నేలపై ఒకే వరుసలో కూర్చోబెట్టి పచ్చటి అరటాకుల్లో ఆప్యాయంగా మహా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఎలాంటి అంతరాలు లేకుండా అందరూ ఒకే చోట కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ విందు వాతావరణంతో ఆలయ పరిసరాలు భక్తి సందడితో కళకళలాడాయి.

ఆకలి తీర్చడమే నిజమైన దైవారాధన

ఈ కార్యక్రమానికి ఆత్మానంద ఆశ్రమాధిపతి పూజ్యపాదులు రాజయోగి వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మంగళాశాసనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనిషి ఆకలి తీర్చడమే నిజమైన దైవారాధన అన్నారు. పాతికేళ్లుగా సిద్ధి వినాయక సంఘం సభ్యులు సనాతన సంప్రదాయాన్ని కాపాడుతూ అరటాకుల్లో అన్నప్రసాదాన్ని అందించడం అభినందనీయమన్నారు. అందరూ నేలపై సమానంగా కూర్చొని భోజనం చేసే ఈ ఆనవాయితీ సమాజంలో ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందన్నారు. వినాయకుడి కృపాకటాక్షాలతో గుమ్మడిదల గ్రామం, ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు మాధవి సత్యనారాయణ, కత్తుల రమేష్, కిషన్, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్రెడ్డి, స్థానిక పెద్దలు మండలి భాషయ్య, పడమటి లక్ష్మారెడ్డి, చెన్నంశెట్టి సత్యనారాయణ, తులసీదాస్, దేవేందర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సిద్ధి వినాయక సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణ, మహేష్‌కుమార్, కూరగాయల నర్సింలు, ఉదయ్‌కుమార్, నర్సింగ్ సాగర్, కృష్ణ, రాము, నరేష్, నవీన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంకుటిల్లు, గుడిసెలు లేని మండలంగా తీర్చిదిద్దడమే పోచారం లక్ష్యం

- సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్.
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు.
- ఎంపీడీవో జి.విష్ణు.
- పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కోటగిరిలో వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.
- మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్.
- సకాలంలో బిల్లుల చెల్లింపుతో హర్షం వ్యక్తంచేస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారులు.
- కోటగిరి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుక.







**కోటగిరి/ప్రజావాణి:-పెంకుటిల్లు**,గుడిసె లు లేని కోటగిరి మండలంగా తీర్చిదిద్ది ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనేదే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృఢ సంకల్పమని కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ స్పష్టం చేశారు.పోచారం సహకారంతో కోటగిరిలో వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతుందని తాజా మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయ మని కోటగిరి మండల ఎంపీడీవో జి.విష్ణు పేర్కొన్నారు.సోమవారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రానికి చెందిన కొండాపూర్ సంగీత పోశట్టి దంపతుల నూతన ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకలకు మండల సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్,మండల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు.అనంతరం లబ్ధిదారులు ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులను ఘనంగా సన్మానించగా అతిథులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బర్ల మధుకర్,జి.విష్ణు,కొట్టం మనోహర్ మాట్లాడుతూ.పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని విజయ వంతంగా అమలు చేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నాలుగు ఐదు సంవత్సరాలు గడిచినా బిల్లులు రాక నానా అవస్థలు పడ్డారని వారు వాపోయారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మాణ పురోగతిని బట్టి దశలవారీగా ఎప్పటి కప్పుడు బిల్లులు మంజూరు అవుతుండటంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కోటగిరి మండలంలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం అతి వేగంగా విజయవంతంగా కొనసాగుతోందని వక్తలు తెలిపారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సాగుతోందని.మండలంలో ఇంకా ఎవరికైనా ఇళ్లు అవసర మైతే వారికి ఇండ్లు అందజేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రస్తుతం మొదటి విడత క్రింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 90 శాతం పురోగతిలో ఉన్నాయని.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో విడత ఇళ్లను కూడా త్వరలోనే నిర్మాణ దశలోకి తీసుకురా నున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధన్ రాజ్,కోటగిరి పంచాయతీ కార్యదర్శి సందీప్, నాయకులు మోతపెటి రాజయ్య,పాకల సాయిలు,కన్నం శ్రీనివాస్, పేగు లాలయ్య,సోనై,సుధాకర అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాసులు క్వారీ యాజమాన్యానికి... నరకం ప్రజాబాటకి!

- ఏదిరా ప్రధాన రహదారే పార్కింగ్ స్థలం.. 10 కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్
- లారీకి రూ. 2,500 దండుకుంటున్నా సున్నా వసతులు.. దిక్కుతోచని స్థితిలో డ్రైవర్లు
- అంబులెన్సులు, స్కూల్ బస్సులకు తీవ్ర అంతరాయం.. నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు





**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** ఏజెన్సీ పరిధిలోని ఏదిరా గ్రామం వద్ద ఉన్న ఇసుక క్వారీ నిర్వాహకుల కాసుల కక్కుర్తికి, అధికారుల ఉదాసీనతకు సామాన్య ప్రజలు, ప్రయాణికులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. క్వారీకి వచ్చే వందలాది ఇసుక లారీలతో ఏదిరా సమీపంలోని ప్రధాన రహదారి నిత్యం భారీ ట్రాఫిక్‌తో స్తంభించిపోతోంది. క్వారీ యాజమాన్యం సరైన పార్కింగ్ స్థలాన్ని కేటాయించకపోవడంతో, వాహనాలన్నీ రోడ్డుపైనే కిలోమీటర్ల మేర నిలిచిపోయి తీవ్ర రాకపోకల నిర్బంధం ఏర్పడుతోంది.

రోడ్డుపైనే చాంతాడంత క్యూ -- నిలిచిపోతున్న అత్యవసర వాహనాలు:

ఏదిరా వద్ద ఇసుక లోడింగ్ కోసం వచ్చే లారీలు రహదారికి ఇరువైపులా నిలిచిపోతుండటంతో రద్దీ సమయాల్లోనూ, అత్యవసర సమయాల్లోనూ ఆసుపత్రులకు వెళ్లే అంబులెన్సులు, గర్భవతుల వాహనాలు, పాఠశాల బస్సులు గంటల తరబడి ఈ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుపోతున్నాయి. కొన్ని రోజులు సుమారు 10 కిలోమీటర్ల మేర లారీల వరుసలు ఏర్పడి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పార్కింగ్ పేరిట జేబులకు చిల్లు -- వసతులు ఏవీ?

మరోవైపు ఏదిరా క్వారీకి వచ్చే ప్రతి లారీ నుండి పార్కింగ్, లోడింగ్ తదితర పేర్లతో నిర్వాహకులు సుమారు రూ. 2,500 వరకు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. వేలాది రూపాయలు దండుకుంటున్నప్పటికీ, దానికి తగ్గట్టుగా ప్రత్యేక పార్కింగ్ యార్డును ఏర్పాటు చేయకపోవడం వల్లే తాము తప్పనిసరి పరిస్థితుల్లో ప్రధాన రహదారిపైనే లారీలను నిలపాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.

అధికారులు తక్షణమే నిలదీయాలి:

ప్రధాన రహదారిపై అడ్డదిడ్డంగా లారీలను నిలిపివేసి నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నా సంబంధిత స్థానిక పోలీసులు, మైనింగ్ మరియు రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తక్షణమే క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకుని, ఏదిరా వద్ద ప్రత్యేక పార్కింగ్ యార్డును ఏర్పాటు చేయించాలని, లేని పక్షంలో ప్రజాసంఘాలతో కలిసి రహదారి దిగ్బంధనం చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# కామారెడ్డిలో నిమజ్జనం ఎలా?

- వినాయకులకు మోక్షమా..? విగ్రహ ధ్వంసమా..?
- నిమజ్జన ఏర్పాట్లపై భక్తుల్లో ఆసక్తి.. అధికారుల ప్రణాళికపై చర్చ



**ప్రజావాణి సెప్టెంబర్ :21కామారెడ్డి జిల్లా ప్రతినిధి కామారెడ్డి:** వినాయక నవరాత్రులు ముగింపు దశకు చేరుకోవడంతో కామారెడ్డి పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లపై అందరి దృష్టి పడింది. ఈసారి వినాయక విగ్రహాలకు ఎలాంటి నష్టం కలగకుండా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ నిమజ్జన ప్రక్రియను నిర్వహించాల్సిన అవసరం ఉంది.నిమజ్జన మార్గంలో ఉన్న లోపాలను ముందుగానే గుర్తించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించినట్లు విగ్రహాలు పగలకుండా చర్యలు అవసరం భారీ విగ్రహాలను ట్రాక్టర్లు, వాహనాలపై తరలించే సమయంలోనే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జన ప్రదేశంలో క్రేన్ల సహాయంతో నెమ్మదిగా, నియంత్రితంగా నీటిలోకి దింపే విధానం ఉండాలి. విగ్రహాన్ని ఒక్కసారిగా నీటిలోకి తోసేయడం లేదా పడేయడం వల్ల చేతులు, తొండం, కిరీటం వంటి భాగాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది.

"నిమజ్జనం అంటే విగ్రహాన్ని ధ్వంసం చేయడం కాదు.. భక్తి భావంతో గణనాథుడికి వీడ్కోలు పలకడం" అనే విధంగా అధికారులు, ఉత్సవ కమిటీలు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.భక్తుల ప్రశ్న ఇదే...కామారెడ్డిలో ఈసారి నిమజ్జనం పద్ధతి ఎలా ఉండబోతోంది?విగ్రహాలకు పూర్తి రక్షణ కల్పిస్తారా?క్రేన్లతో సురక్షితంగా నిమజ్జనం చేస్తారా?లేక నిమజ్జనం పేరుతో విగ్రహాలు ధ్వంసమయ్యే పరిస్థితి వస్తుందా?నిమజ్జనానికి ముందే మార్గాలు, వాహనాల రాకపోకలు, క్రేన్ల ఏర్పాటు, నీటిలో భద్రత, పోలీస్ బందోబస్తు తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణను అధికారులు ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.రాష్ట్రస్థాయిలోనూ ఈసారి నిమజ్జన మార్గాలు, రహదారులు, వంతెనల సామర్థ్యాన్ని పరిశీలించి ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ సూచించిందివినాయకుడికి ఘనమైన వీడ్కోలు...విగ్రహానికి ఎలాంటి నష్టం లేకుండా నిమజ్జనం...ఇదే భక్తుల ఆకాంక్షలు

# పోలీసులమంటూ వల.. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో దోపిడీ!

- బంగారు వ్యాపారులే టార్గెట్.. పోలీస్ యూనిఫాంలో ఫొటో, వాట్సాప్‌లో బెదిరింపులు.
- కేసముద్రం పోలీసులకు చి క్కిన నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు నిందితులు.
- రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.4.20 లక్షల వరకు వసూళ్లు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎస్పీ శబరీష్.







**కేసముద్రం సెప్టెంబర్ 21, ప్రజావాణి.** పోలీసుల పేరుతో ఫోన్ చేసి.. భయపెట్టి.. 'డిజిటల్ అరెస్ట్' అంటూ డబ్బులు గుంజుతున్న సైబర్ నేరగాళ్ల ఆటకు కేసముద్రం పోలీసులు చెక్ పెట్టారు. పోలీస్ అధికారులుగా నమ్మించేలా యూనిఫాం ధరించి ఫొటోలు తీసుకోవడం.. వాటిని వాట్సాప్, ట్రూకాలర్ డీపీలుగా పెట్టుకోవడం.. బంగారు వ్యాపారుల ఫోన్ నంబర్లు సేకరించి నేరుగా బెదిరించడం.. ఇదే వారి నేర పంథా. ఈ వ్యవహారంలో నల్గొండ జిల్లా నిడమనూరుకు చెందిన షేక్ ఇర్ఫాన్ (29), చింతలచేరువు ప్రశాంత్ (26)ను పోలీసులు అరెస్టు చేశారు.కేసముద్రం మండలానికి చెందిన బంగారు వ్యాపారి బోగోజు వేణుగోపాల చారికి నిందితుడు ఇర్ఫాన్ ఫోన్ చేసి తాను వికారాబాద్ సమీపంలోని పార్వతీపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐనని పరిచయం చేసుకున్నాడు. ఇద్దరు దొంగలను పట్టుకున్నామని.. వారు దొంగిలించిన బంగారాన్ని బాధితుడు కొనుగోలు చేశాడని చెప్పి భయపెట్టాడు. బంగారం రికవరీగా ఇవ్వకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించాడు. పరువు, ప్రతిష్ఠలకు భంగం కలుగుతుందంటూ మరింత ఒత్తిడి తెచ్చాడు.

**క్యూఆర్ కోడ్ పంపి.. రూ.88 వేల వసూలు.**

బెదిరింపులతో ఆగకుండా వాట్సాప్ ద్వారా క్యూఆర్ కోడ్ పంపి డబ్బులు చెల్లించాలని కోరాడు. దీంతో బాధితుడి నుంచి రూ.88,026 వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**టెక్నాలజీ ఆధారంగా చిక్కిన నిందితులు.**

కేసముద్రం సీఐ వై. సత్యనారాయణ దర్యాప్తు చేపట్టగా, ఎస్సై కె. క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలోని పోలీసులు సాంకేతిక ఆధారాలు, సైబర్ క్రైమ్ పోర్టల్ సమాచారం, బ్యాంకు లావాదేవీలను విశ్లేషించారు. వాటి ఆధారంగా నిందితుల ఆచూకీ గుర్తించి సెప్టెంబర్ 20న అరెస్టు చేశారు. వారి నుంచి నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్, పోలీస్ యూనిఫాం స్వాధీనం చేసుకున్నారు.

**రెండు రాష్ట్రాల్లో ఇదే తరహా మోసాలు.**

విచారణలో నిందితులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని బంగారు వ్యాపారులను ఇదే తరహాలో లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు సుమారు రూ.4.20 లక్షలు అక్రమంగా వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. గతంలోనూ పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వీరిపై కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

**'పోలీసులమని ఫోన్ చేస్తే నమ్మొద్దు'.**

పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, డిజిటల్ అరెస్ట్ పేరుతో చేసే బెదిరింపులు, అనుమానాస్పద క్యూఆర్ కోడ్‌లు, ఆన్‌లైన్ డబ్బు డిమాండ్లకు ప్రజలు స్పందించవద్దని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సూచించారు. అధికారుల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి బెదిరించినా ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా నిజానిజాలు నిర్ధారించుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**చేర్యాల సెప్టెంబర్ 21 ప్రజావాణి** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చేర్యాల సిఐ రమేష్ ఎస్సై అపూర్వ రెడ్డి లు అన్నారు సోమవారం వివిధ గ్రామాల డీజే ఆపరేటర్స్ ని పిలిచి గణేష్ నిమజ్జనం రోజు డీజేలు పెట్టుకోవద్దని ప్రజలకి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం చేసుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు

# ఆయుర్వేదంతో ఆరోగ్యం.. యోగాతో మానసిక ప్రశాంతత

- పోషణ అభియాన్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం.



**సిరిసిల్ల, ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని పోషణ అభియాన్‌లో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని 2వ వార్డు, 14వ వార్డు అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఎలాంటి పోషక పదార్థాలు ఉండాలి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆయుర్వేదం మన జీవన వేదమని, ఆయుర్వేద విధానాలను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని వివరించారు. అలాగే ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి అనేక సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా శిక్షకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ వేముల రాములు, 14వ వార్డు కౌన్సిలర్ వెంగల లీల, సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ డాక్టర్ నస్రిన్, డీపీఎం తిరుపతి, యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న, వార్డు ఆఫీసర్లు మహేష్, రమేష్, ఆశా వర్కర్లు సుజాత, వర్ష, లావణ్య, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఉమా, వనిత, ఆయాలు, మహిళలు, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ద

# సంగెం మండల కేంద్రంలో కీ.శే.ఆచార్యా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**సెప్టెంబర్ 21.ప్రజావాణి న్యూస్/ సంగెం** సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు తెలంగాణ వాది కీ.శే. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కిచిత్రపటానికి పూలమాల పువ్వులువేసి ఘనంగా వర్ధంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించటము జరిగింది. ఈ సందర్భంగా.సంగెం సర్పంచ్.పేర్ల లలిత రమేష్ మరియు తెలంగాణరాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ ప్రముఖ స్వాతం త్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.మూడు తరాల ఉద్యమ నాయకుడు,తెలంగాణే శ్వసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి ,90 ఏళ్ళు వయసులో జంతర్ మాతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు,మనందరం పోరాడి తరువత ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ లోకొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మనమిచ్చే ఘన నివాళులు కీర్తి ప్రతిష్టలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ పాటి రాజు ఉపసర్పంచ్ సంగెం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాబు గుండేటి,మాజీ ఎంపిటిసి పులి వీరస్వామి,మునుకుంట్ల మోహన్, కోడూరి సదయ్య, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఇప్ప కాయల రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయల మనోహర్ ,కమిటీసభ్యులు బిట్ల రామకృష్ణ,కందకట్ల వెంకటేశ్వర్లు కందకట్ల సంపత్ ,ఇప్ప కాయల విజయ్ ప్రకాష్,అవధూత వెంకటేశ్వర్లు,పేరాల లక్ష్మీ నరసయ్య ,బిట్ల లక్ష్మణ్ ,బిట్ల శ్రీను,బిట్ల వేణు, నల్ల రాజు , నల్లశంకర్, చిందం వీరస్వామి,పులిపాటి మధు,ఇప్పకాయల రవి,రాజా,నరేందర్, కటకం బిక్షపతి పాల్గొన్నారు.

# జీవో 25ను సవరించాలి..

- ప్రాథమిక పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించాలి
- టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ.





**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** ప్రాథమిక పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను తాత్కాలికంగా అధిగమించేందుకు ప్రభుత్వం వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ డిమాండ్ చేశారు. శాశ్వత ప్రాతిపదికన డీఎస్సీ నిర్వహించి ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయుల కొరతను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని కోరారు. బోయినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఆర్టీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. 70 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటం ప్రాథమిక విద్యకు అనుకూలం కాదన్నారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సంబంధిత అధికారులు మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. అలాగే జీవో 25ను సవరించి, ప్రాథమిక విద్యను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, బోయినపల్లి మండల అధ్యక్షుడు సిరిపురం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి చిలకపాటి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు శ్రీరాముల సతీష్, టీఆర్టీఎఫ్ నాయకులు నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ అడిగితే అధికారిణి దురుసు ప్రవర్తన: బాధితురాలి ఆవేదన

- ముదిగొండ మండలం మల్లారంలో వివాదం.. కలెక్టర్ జోక్యం చేసుకోవాలని రమ్య డిమాండ్

**ముదిగొండ సెప్టెంబర్ 21 ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వ పథకాలు, అవసరాల నిమిత్తం ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు నిర్లక్ష్యంగా, అవమానకరంగా వ్యవహరిస్తున్నారని ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మల్లారం గ్రామానికి చెందిన వనం రమ్య (భర్త: వనం శేషు) తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వల్లభి--మల్లారం పరిధిలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ విభాగ అధికారిణి (జి పి ఓ) తనతో అనుచితంగా మాట్లాడటమే కాకుండా కార్డులు రద్దు చేస్తామని బెదిరించారని ఆమె ఆరోపించారు.

బాధితురాలి వివరాల ప్రకారం:

రమ్య కుటుంబ కలహాలు, ప్రాణహాని కారణంగా భర్త నుంచి తాత్కాలికంగా దూరంగా ఉంటున్నారు. అయితే కోర్టులో వివాదం నడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు తాము విడాకులు తీసుకోలేదని, తమ ఆధార్ మరియు రేషన్ కార్డులు ఇప్పటికీ మల్లారం గ్రామం చిరునామా పైనే కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. ప్రతి నెలా రేషన్ కూడా అక్కడే తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆదాయ/సంబంధిత ధ్రువీకరణ పత్రం కోసం మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసుకోగా, దానిని పరిశీలించి ఆమోదించాల్సిన జీపీఓ తీవ్ర అసహనం వ్యక్తం చేశారని రమ్య పేర్కొన్నారు. "నువ్వు గ్రామంలో ఉండటం లేదు, నీకు సర్టిఫికెట్ ఇచ్చేది లేదు" అంటూ వాగ్వాదానికి దిగారని, నిబంధనలను వివరించాల్సింది పోయి ఆధార్, రేషన్ కార్డులను కూడా తొలగిస్తామంటూ బెదిరింపు ధోరణితో, దురుసుగా మాట్లాడారని బాధితురాలు ఆరోపించారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళ పట్ల సానుభూతి లేకుండా, ఒక ప్రజాసేవకురాలి హోదాలో ఉండి అమర్యాదగా వ్యవహరించడంపై ఆమె నిరసన వ్యక్తం చేశారు.

ఉన్నతాధికారులు స్పందించాలి:

సమస్యల సుడిగుండంలో ఉన్న పేద మహిళల పట్ల ఇలాంటి ధోరణి సరైంది కాదని, బాధితురాలి పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని చట్టబద్ధంగా రావాల్సిన సర్టిఫికెట్‌ను మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలతో అనుచితంగా ప్రవర్తించిన సదరు అధికారిణిపై జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ వనం రమ్య విజ్ఞప్తి చేశారు.

# మంథని ప్రజావాణికి 9 దరఖాస్తులు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 21, ప్రజావాణి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన 19 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. శాఖల వారీగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 4 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 5 దరఖాస్తులు అందాయి. మొత్తంగా 9 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కంకణాల శ్రీజ రెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

# తక్షణమే పిఆర్సి ని అమలు చేయాలి

- డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి. జాన్ నాయక్



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 21. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వంలో భాగంగా, సోమవారం రోజున గూడూరు మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ బాలురు గూడూరు అలాగే పొనుగోడు,అయోధ్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి. జాన్ నాయక్ మాట్లాడుతూ... పిఆర్సి డిఏలు అమలు విషయంలో ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సమయం పూర్తయిందని, ఇంకా రెండు సంవత్సరాలు కావాలని అడగడం అన్యాయమని కమిటీలతో మీటింగ్ లతో కాలయాపన చేయకుండా, తక్షణమే పిఆర్సి అమలు చేయాలని, ఆరు డీఏలు పెండింగ్ లో ఉన్నందున కనీసం ఐదు డిఏలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తానని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సిపిఎస్ విధానం రద్దు కావడం జరిగిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరారు. ఇప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకుంటే పెన్ను డౌన్ కార్యక్రమం చాక్ డౌన్ కార్యక్రమానికి సిద్ధమని డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి. జాన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష , కార్యదర్శులు దూప్ సింగ్, మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్లు చందా లక్ష్మయ్య, చంద్రమౌళి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మన్నే కుల కుటుంబాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని వినతి



**అందోల్, సెప్టెంబర్ 21: మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి** అందోల్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ గ్రామాల్లో నివసిస్తున్న మన్నే కుల కుటుంబాలకు అవసరమైన వారికి మన్నే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా మన్నే సంఘం ఆధ్వర్యంలో అందోల్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అలాగే అందోల్ మండలంలోని మన్నే కుల కుటుంబ సభ్యులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరుతూ అందోల్ మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ)కు కూడా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మన్నే సంఘం జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే వెంకట్, రాష్ట్ర కార్యదర్శి మన్నే బుదయ్య, జిల్లా సలహాదారులు మల్లేశం, యాదగిరి, అమరేందర్, నాగరాజుతో పాటు పలువురు మన్నే సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఆధ్వర్యంలో మెడిసిన్ పంపిణీ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలంలోని చిన్నముప్పారంలో ఆయుష్ ఆయుర్భావ దినోత్సవం పురస్కరించుకొని సంబంధిత వైద్యశాల వైద్యులు డా.సుజాత ఆధ్వర్యంలో పలు రుగ్మతులకు చెందిన గ్రామస్తులకు ఉచితంగా ఆయుర్వేద మెడిసిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచి రాయలి భవాని శేఖర్ హాజరై మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పురాతనమైనప్పటికీ ఆయుర్వేద మెడిసిన్ సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా జబ్బులను నయం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయుష్ శాఖకు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లం ఐలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు విగ్రహాకు భూమి పూజ

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట సెప్టెంబర్ 21 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలో పాల్గొనీ అనంతరం వారి విగ్రహా ఏర్పాటు కోసం కొబ్బరికాయ కొట్టిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పదవులను సైతం వదులుకుని మలిదశ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన రాజకీయ వేత్త తన జీవితాంతం బడుగుబలహీన వర్గాల కోసం పాటుపడిన ప్రముఖ సామాజిక వేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆ స్ఫూర్తిప్రదాతకు ఘన నివాళులు అర్పిస్తున్నాము అని తెలుపుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని పద్మశాలిలకు నాకు ఎంతో అవినాభావ సంబంధం ఉంది మన పద్మశాలి కుల బాంధవులందరూ గతంలో 12వ వార్డు నుండి నన్ను రెండుసార్లు కౌన్సిలర్ గా గెలిపించారు ఇప్పటికీ ఎప్పటికీ నేను మీ కుటుంబ సభ్యుడిని పద్మశాలి వార్డుకు వెళ్లే దారిలో ఒక కమాన్ నిర్మించి మగ్గం వేస్తున్నటువంటి చేనేత కార్మికుడి విగ్రహము ఏర్పాటు చేసుకొని పద్మశాలి మార్క్ అని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంలో తీర్మానం చేసుకొని ఇందుకుగాను పద్మశాలి కౌన్సిలర్స్ స్థానిక కౌన్సిలర్ చుంచు రామ దిడ్డి కోమలదిడ్డి రాము సహకారం కూడా కావాలనీ తెలిపి అనంతరం పద్మశాలి స్ట్రీట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ఏర్పాటుకు కొబ్బరికాయలు కొట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచు రమాదేవి, చింతల శ్రీనివాస్,దిడ్డి రాము,చుంచూ శివ,ఉడుత రమేష్,మనోహర్,అరకాల వీరేశలింగం పద్మశాలి సంఘం నాయకులు పద్మశాలి కుటుంబ సభ్యులు నలుగురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెండపల్లి అభివృద్ధికి సర్పంచ్ శ్రీనివాస్ కృషి అభినందనీయం

- వీఓ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్..
- గ్రామంలో రూ.కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి







**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 21:--**నిర్మల్ జిల్లా భైంసా మండలం పెండపల్లి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. పెండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల వీఓ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా డీఆర్డీవో పీడీ విజయలక్ష్మి, భైంసా ఎంపీడీవో నీరజ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల కార్యకలాపాలకు నూతన వీఓ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుపెండపల్లి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.36 లక్షలు, వీఓ భవనానికి రూ.20 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.57 లక్షలు, డ్రైనేజీ పనులకు రూ.14 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ.9 లక్షలతో పాటు బీటీ రోడ్డు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్ శ్రీనివాస్ చొరవ తీసుకోవడాన్ని పలువురు అభినందించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాదవ్ గంగుబాయి, వార్డు సభ్యులు, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింధె ఆనందరావు పటేల్, భైంసా మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, కుంటాల సర్పంచ్ గజేందర్, గ్రామ వీడీసీ సభ్యులు, హెచ్ఎం అమృత్, ఉపాధ్యాయులు ఏ.గోపాల్, అంగన్వాడీ టీచర్లు సంధ్య, యశోద, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు లో నామమాత్రంగా ప్రజావాణి..

- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా?
- ప్రజా సమస్యలు తక్షణ పరిష్కార కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి నామ మాత్రమేనా?



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 21. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి – ప్రజా ఫిర్యాదుల విభాగం సేవలు నామమాత్రంగా కొనసాగుతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన శాఖల అధికారులు ప్రజావాణి కి హాజరుకాకపోవడం , వచ్చిన అధికారులు ఫోటోలు దిగి శాఖ పరమైన పనులు ఉన్నాయని నిర్లక్ష్య ధోరణలతో వెళ్లిపోవడం సహజంగానే కొనసాగుతున్నాయి. తక్షణమే ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి పై నిర్లక్ష్యం వహించిన అధికారుల తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. మండల కేంద్రంలో ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం దిశగా ఏర్పాటు చేసిన ప్రజావాణి ని నిర్లక్ష్యం చేయడం అంటే! ప్రజల సమస్యలను అధికారులు గాలికి వదిలేయడమేనని స్పష్టంగా అర్థమవుతుందని మండల ప్రజలు వాపోయారు. ప్రజల సమస్యల పరిష్కారాలను గాలికి వదిలేసిన అధికారుల తీరుపై కఠినమైన చర్యల దిశగా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు చేపడుతారా? వీరు కూడా అదే బాటలో పయనిస్తారా? వేచి చూడాల్సిందేనని మేధావులు, విద్యావంతులు, రాజకీయ విశ్లేషకులు, గూడూరు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# గరుడ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన సినీనటి మీనాక్షీ చౌదరి...

- హాజరైన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు...
- పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...







**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 21 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గరుడ షాపింగ్ మాల్ ని ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి చేతుల మీదుగా ప్రారంభోత్సవం. యాదాద్రి జిల్లా కేంద్రంలో సరికొత్త నూతన హంగులతో సరసమైన ధరలతో మీ ముందుకు వస్తున్న గరుడ షాపింగ్ మాల్ ను ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్టకు అతి సమీపంలో గరుడ షాపింగ్ మాల్ ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో రెండవ షాపింగ్ మాల్ అని చెప్పారు. షాపింగ్ మాల్ అధినేత జక్క రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ మా గరుడ షాపింగ్ మాల్ తెలంగాణలో మొట్టమొదటగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. తరువాత యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బస్టాండుకు అతి సమీపంలో నూతన అంగులతో ఏర్పాటు చేయబడ్డ షాపింగ్ మాల్ లో మీకు సరసమైన ధరలకు నూతన డిజైన్లతో కూడిన వస్త్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. కస్టమర్లకు నచ్చిన సరికొత్త డిజైన్లతో చీరలు, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ నూతన డిజైన్లతో మీ ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరుడ షాపింగ్ మాల్ అధినేత జక్క రఘునందన్ రెడ్డి, కుటుంబ సభ్యులు అనంతరెడ్డి, మనీషా, శ్రీయ, సమంతమని, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేశ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, మున్సిపాలిటీ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

- ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ పంపిణీ
- నంగునూరు ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ల ప్రారంభోత్సవం



**ప్రజావాణి,నంగునూరు,సెప్టెంబర్ 21:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. చిన్నారులకు పాఠశాలపై ఆసక్తి పెంచేలా విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. నంగునూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దేశిరెడ్డి సూచించారు. ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే విద్యార్థుల్లో అభ్యసన పట్ల ఆసక్తిని పెంచాలని అన్నారు. ఆటలు, పాటలు, బొమ్మలు, వివిధ కార్యక్రమాల ద్వారా చిన్నారులకు విద్యను అందించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం నంగునూరు ప్రాథమిక పాఠశాలకు సరఫరా చేసిన నాలుగు నూతన కంప్యూటర్లను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్లతో కలిసి కంప్యూటర్లను ప్రారంభించారు. పాఠశాలలో సాంకేతిక విద్యకు ప్రాధాన్యం పెరగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కంప్యూటర్ పరిజ్ఞానం ప్రస్తుత విద్యా విధానంలో ఎంతో కీలకమని దేశిరెడ్డి అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే కంప్యూటర్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల అభ్యసనకు అనుసంధానం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు అందిన కంప్యూటర్లను విద్యార్థుల విద్యాభివృద్ధికి పూర్తిస్థాయిలో వినియోగించాలని అన్నారు. డిజిటల్ విద్య ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలను తెలుసుకునే ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. షూస్, యూనిఫామ్స్ అందుకోవడంతో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్త కంప్యూటర్లను చూసి విద్యార్థులు ఆసక్తి కనబరిచారు. కంప్యూటర్ల వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నదికి వెళ్లే దారి అధ్వానం.. రైతుల రాకపోకలకు ఇక్కట్లు

- గుంతలమయంగా మారిన ఫీల్డ్ రోడ్డు
- వర్షాలతో బురదమయంగా మారుతున్న దారి
- ఎడ్లబండి సైతం వెళ్లలేని దుస్థితి
- శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల విజ్ఞప్తి





**కొమురంభీమ్/సిర్పూర్ (టి), సెప్టెంబర్ 21, (ప్రజావాణి)**సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామ సమీపంలో నదికి వెళ్లే ఫీల్డ్ రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డంతా గుంతలు ఏర్పడి, వర్షాకాలంలో బురదమయంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం పొలాలకు వెళ్లే రైతులు ఈ మార్గం గుండా రాకపోకలు సాగించాల్సి ఉండటంతో అవస్థలు తప్పడం లేదు. వర్షాలు కురిసిన సమయంలో రోడ్డుపై పెద్దఎత్తున బురద పేరుకుపోవడంతో నడక కూడా కష్టంగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారడంతో ఎడ్లబండ్లు, వ్యవసాయ పనిముట్లతో వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటల సాగు సమయంలో ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సామగ్రిని పొలాలకు తరలించడంలోనూ సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ సమస్య ఏళ్లుగా కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో రోడ్డును పరిశీలించి, అవసరమైన నిధులు మంజూరు చేసి ఫీల్డ్ రోడ్డును అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# తక్కువ వడ్డీ రేట్లతో యూనియన్ బ్యాంక్ గృహ రుణాలు

- ఇళ్ల నిర్మాణం, మరమ్మతులు, పునరుద్ధరణకు రుణ సదుపాయం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 21** ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక గృహ రుణ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు రీజినల్ హెడ్ కె. నటరాజ్ సూచనలతో పెద్దపల్లి జెండా రోడ్డులోని యూనియన్ బ్యాంక్ శాఖలో గృహ రుణాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైల్ లోన్ విభాగం అధిపతి సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో గృహ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఇళ్ల నిర్మాణంతో పాటు ఇప్పటికే ఉన్న ఇళ్లకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కూడా ఈ రుణ సదుపాయం వర్తిస్తుందని వివరించారు.

గృహ రుణం పొందేందుకు ఆసక్తి ఉన్నవారు జన్-సమర్థ్ అంతర్జాల వేదిక ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రుణానికి సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, అవసరమైన పత్రాల కోసం సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను లేదా రిటైల్ లోన్ విభాగాన్ని సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ వైకుంఠరావు, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తాట్లవాయి పాఠశాలలో టీచర్ల కొరత - విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం




**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని మారుమూల ఆదివాసీ గ్రామమైన తాట్లవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు,ఇంగ్లీష్ బోధకులు లేక విద్యార్థుల చదువులు అగమ్యగోచరంగా మారాయి. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారి, మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవికి తాట్లవాయి ఉపసర్పంచ్ మారుపాక నారాయణ వినతిపత్రం అందజేశారు. ఈ పాఠశాలలో తెలుగు, ఆంగ్ల బోధనలో తరగతులు జరుగుతున్నాయని, తాట్లవాయి,కట్కాపూర్, వస్తాపూర్, ధర్మాజీపేట,దావన్ పల్లి,కైరిగూడెం తదితర గ్రామాల నుండి సుమారు 130 మంది నిరుపేద, వెనుకబడిన, ఆదివాసీ విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారని తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు, ఆంగ్ల పాఠ్యాంశాలను బోధించేందుకు ఉపాధ్యాయులు కూడా లేరని,గత ఏడాది నుండి ఆంగ్లం,తెలుగు బోధకులు లేరని, దాదాపు ఏడాదిగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ బోధకులను కూడా నియమించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బోధకులు లేకపోవడంతో ఆయా పాఠ్యాంశాల తరగతులు నామమాత్రంగా సాగుతున్నాయని, పాఠ్యపుస్తకాలు చదవడం, అర్థం చేసుకోవడం విద్యార్థులకు కష్టంగా మారిందని, పరీక్షల్లో వెనుకబడిపోతామనే భయంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వెనుకబడిన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ప్రభుత్వం వెంటనే స్పందించి తాట్లవాయి ఉన్నత పాఠశాలకు తెలుగు, ఆంగ్ల బోధకులను నియమించి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత

- క్రీడా దుస్తులు, గుర్తింపు కార్డులు, బెల్టులు, నీటి శుద్ధి యంత్రం, రేకుల అందజేత



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 21:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దర్గపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పలువురు దాతలు వివిధ సామగ్రిని అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారు.

మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జాప శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు.

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి పాఠశాల వంటగదికి రేకులను అందించారు.

పుల్లూరు వెంకటేశం విద్యార్థులకు గుర్తింపు కార్డులు, బెల్టులను అందజేశారు. మేదిని మహేందర్ రెడ్డి నీటి శుద్ధి యంత్రం, విద్యుత్ పంకాలను అందించారు. పదిరే నరసింహారెడ్డి కూడా పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించారు.

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

ఈ సందర్భంగా మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. అందుకే విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించినట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధి సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

**విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి**

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు సహకరించడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందితే వారి అభ్యసన మరింత మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యలో రాణించడంతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లో కూడా ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.

**పది మంది నుంచి 43 మందికి విద్యార్థుల సంఖ్య**

మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం అభినందనీయమన్నారు. గత సంవత్సరం పాఠశాలలో కేవలం పది మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 43 మందికి చేరడం సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు. పాఠశాలకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతలు తోడ్పడుతున్నారని తెలిపారు.

ఇలాంటి సహకారం మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజం భాగస్వామ్యం కావాలని కోరారు.

**గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం**

సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

**దాతలకు ఘన సన్మానం**

పాఠశాల అభివృద్ధికి విలువైన సహకారం అందించిన దాతలను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. దాతలకు శాలువాలు కప్పి సత్కరించారు. వారి సేవలను అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలలో మెరుగైన వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు.

**సమాజ సహకారంతో పాఠశాల అభివృద్ధి**

పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా దాతల సేవలను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలను అభివృద్ధి చేయడానికి గ్రామ ప్రజలు, దాతలు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవ రెడ్డి, నాగలక్ష్మి, పరమేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు నరసింహారెడ్డి, అనురాధ శ్రీనివాస్, విజయనారాయణరెడ్డి, గొడుగు ప్రసాద్, లావణ్య మల్లేశం, నవీన్ రెడ్డి, కొల్ల నరేందర్ రెడ్డి, జీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దాతల సహకారంతో పాఠశాలలో వసతులు మెరుగుపడుతుండటంతో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోంది. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో దర్గపల్లి ప్రభుత్వ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆకాంక్షించారు.

# కోటగిరిలో సందడి చేసిన ఇరుముడి సినిమా ప్రదర్శన

- శ్రీ సరస్వతి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు.
- పెద్ద సంఖ్యలో హాజరైన కాలనీ పెద్దలు,యువకులు,ప్రజలు.





**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని కోటగిరి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి గణేష్ మండలి (ఎస్సీ కాలనీ కమిటీ) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇరుముడి సినిమా ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించారు. కాలనీ పెద్దలు,గ్రామ ప్రజలు,యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సినిమాను తిలకించారు. ఈ కార్యక్రమ నిర్వహణ విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ గణేష్ మండలి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి అధ్యక్షులు సాయికుమార్, సభ్యులు అరవింద్,గడ్డం బన్ని,శ్రీకాంత్, సాయి,కన్నం శ్రీను,జండ దినేష్,శ్రీకాంత్, అశోక్,సుధాకర్,లాలయ్య,కాలనీ పెద్దలు,యువకులు,ప్రజలు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 21 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ మరియు మండల రేషన్ డీలర్ల భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజు రేషన్ డీలర్ల సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఏలగల రాజన్న , గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి , జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి , భువనగిరి మండల ఉపాధ్యక్షులు చింతల మల్లేశం , మండల ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ , మండల కోశాధికారి నిమ్మల రమేష్ , భాగ్యమ్మ శ్రీనివాస్ , రాసాల వెంకటేష్ , పిట్టల అశోక్ , మామిళ్ళ కృష్ణ , జై వాణి వెంకటేష్ , ఎడ్ల ఉమా నారాయణరెడ్డి , డి.మంజుల ,అమృతమ్మ , పూస జాంగిర్ , బుక్య భాస్కర్ , బన్సీలాల్ , ఎన్. రాజు , కే. బాలకృష్ణ , ఉడుత రమేష్ , శివ శంకర్ , ఎన్. పోశెట్టి , గణేష్ రావు , ఎం. శేఖర్ , నోముల ఆంజనేయులు, బాలు నాయక్ , విద్యా నాయక్ మొదలైన రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది.

# మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి మదన్ రావు మృతి పట్ల మోలుగూరి సదయ్య సంతాపం



**జమ్మికుంట సెప్టెంబర్ 21 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లాఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంకనగర్తి గ్రామానికి చెందిన వర్కుటి మదన్ రావు మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, అనారోగ్యంతో 20-09-2026న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారువర్కుటి మదన్ రావు గతంలో దేశ రక్షణ రంగంలోని ఆర్మీ రైల్వే శాఖల్లోవిశిష్ట సేవలందించారు ఉద్యోగ విరమణ అనంతరం కమ్యూనిస్ట్ పార్టీ లోకొంతకాలం పనిచేసిన తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించికరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా తనదైన శైలిలో సేవలందించారువారి అకాల మరణం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్యతీవ్ర సంతాపం వ్యక్తం చేశారుమదన్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూమదన్ రావు భౌతికదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ సజ్జు రామంచ రాజు ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ అకినపల్లి వెంకటేష్ మట్ట రాజు అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొని మదన్ రావు మృతికి సంతాపం తెలిపారు

# పెద్దంపల్లిలో ఘనంగా విఘ్నేశ్వరునికి కుంకుమ పూజ కార్యక్రమం

- భక్తిశ్రద్ధలతోపాల్గొన్నమహిళలుఅనంతరం అన్నప్రసాద వితరణ
- గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్





**జమ్మికుంట సెప్టెంబర్ 21 (ప్రజావాణి )**కరీంనగర్ జిల్లాజమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామంలో విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామివారికి కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారుస్వామివారికి కుంకుమ పుష్పాలతో పూజలు చేసి గ్రామం సుఖసంతోషాల తో ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారుకుంకుమ పూజ కార్యక్రమంలో మహిళల భక్తి శ్రద్ధలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందిభక్తులు విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరబోని రమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్ కొమ్మురాజు దేవేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి బద్దం తిరుపతి రాజయ్య కొమ్ము కుమార్ గోపాల్, శ్రీనివాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు అలాగే గ్రామ ప్రజలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 21** పెద్దకల్వల: పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు దాసరి మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోల్ రాజు, ఉపసర్పంచ్ శంకర్, సలేంద్ర రాములు, పెగడ రమేష్, అంజన్న, పర్శా సురేష్, సాయి, సిలారపు రాములు, కల్వల శ్రీనివాస్, సతీష్, గడ్డం శంకర్, బత్తుల శంకర్, కరెంగుల శ్రీనివాస్, పరిస రాకేష్, పి. రమేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంథనిలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 21, ప్రజావాణి:** తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం మంథనిలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు ఏ. గోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నంగునూరు ప్రజావాణికి ఏడు దరఖాస్తులు



**నంగునూరు, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** నంగునూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై తమకు ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఏడు దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి మూడు, హౌసింగ్ శాఖకు మూడు, ఎంపీడీవో కార్యాలయానికి సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు అధికారులు వివరించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు బదిలీ చేసి, సమస్య పరిష్కారం జరిగేలా సమన్వయంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తుల ద్వారా పరిష్కారం కోరవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# గోనేమ్మ బస్తీలో గణపయ్యకు ఘన పూజలు

- నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల సందడి..
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి





**పటాన్‌చెరు, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని గోనేమ్మ బస్తీలో గోనేమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ గణనాథుడికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో బస్తీలో పండుగ వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణపయ్యను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోనేమ్మ యూత్ సభ్యులు ఎమ్మెల్సీ అంజిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడిని సైతం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ గోనేమ్మ బస్తీతో తనకు ఎంతోకాలంగా అనుబంధం ఉందన్నారు. బస్తీ ప్రజలతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గోనేమ్మ బస్తీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, తీర్థప్రసాదాల పంపిణీ తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోలుకూరి రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్నూరుకాపు కుల సంఘం ప్రతినిధులు, కాసాల శంకర్, మైలారం సత్యనారాయణ, కాసాల యాదయ్య, నాయకోటి భూపాల్, మేకల జగదీశ్, మహేష్, సతీష్, మేకల నందు, శీను, మిట్టు, గోనేమ్మ యూత్ సభ్యులు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ లో నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్లు - మహిళల ప్రాణాలతో చెలగాటం!

- చర్యలు తీసుకోవాలి - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** ప్రైవేట్ హాస్పిటల్ లో నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్లు చేస్తూ మహిళల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ డిమాండ్ చేశారు.
సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో ఏవోకి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దినదినము అభివృద్ధి చెందుతున్న జనగామ జిల్లాకు ఆనుకొని ఉన్న యాదాద్రి, సూర్యాపేట, సిద్దిపేట జిల్లాల మండలాల నుండి జనగామ జిల్లాలో చికిత్స కోసం వస్తున్న అమాయకులను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ పేదలకు వైద్యం సరైన రీతిలో అందించడం లేదని ఆరోపించారు. సరైన వసతులు, ల్యాబ్స్, ఆపరేషన్ థియేటర్ వంటి సౌకర్యాలు లేకపోయినప్పటికీ, నైపుణ్యం కలిగిన డాక్టర్లు లేకుండా మత్తు ఇంజక్షన్ ఎవరు చేస్తున్నారో తెలియక, ఆపరేషన్ ఏ డాక్టర్లు చేస్తున్నారో కూడా తెలియక అమాయక ప్రజల వద్ద వేలకొద్దీ ఫీజులు వసూలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో ప్రైవేటు హాస్పిటల్ లో ఇద్దరు లేదా ముగ్గురు చనిపోయినట్లు పత్రికల ద్వారా వచ్చిందని, ఇది మధ్య దళారులు, డాక్టర్ల మధ్య ప్రజల మధ్య వ్యాపారంగా మారిందని అన్నారు. అధికారులు వెంటనే జనగామ జిల్లాలోని సంబంధిత అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల సోమన్న, ఉపాధ్యక్షులు పోతుకునూరి ఉపేందర్, గోసంగి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవిపై ఈదునూరి విజయ్ ఆశలు

- ఎస్సీ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవి దక్కాలని ఆకాంక్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 21** పెద్దపల్లి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులపై ఆశావహుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు తమకు ఒకసారి అవకాశం కల్పించాలని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు అనుచరుడిగా గుర్తింపు పొందిన ఈదునూరి విజయ్ పేరు పార్టీ వర్గాల్లో చర్చకు వస్తున్నట్లు సమాచారం.
ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావుతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్న విజయ్‌కు నామినేటెడ్ పదవిలో అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు కోరుతున్నట్లు తెలుస్తోంది. పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు నిర్వహించే వివిధ పార్టీ కార్యక్రమాల్లో విజయ్ ఆయన వెంట ఉంటూ కార్యకర్తల సమస్యలు, పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారని అనుచర వర్గం పేర్కొంటోంది. సుదీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న కష్టజీవి కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నామినేటెడ్ పదవుల కోసం పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విజయ్‌కు కూడా ఒక అవకాశం కల్పిస్తే పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అనుచరులు అంటున్నారు.
ప్రభుత్వం చేపట్టనున్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియలో ఈదునూరి విజయ్‌కు అవకాశం కల్పించాలని పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వ పెద్దలను కోరుతున్నట్లు సమాచారం.

# మౌలిక వసతులు కల్పించాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి



**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని 4వ, 6వ వార్డుల ప్రజలు మౌలిక వసతులు లేక నరకయాతన అనుభవిస్తున్నారు. గ్రామ పంచాయతీ నుండి మండల, జిల్లా అధికారుల వరకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో చివరకు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాలు సమర్పించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. 4వ వార్డులో సుమారు 45 మంది ఓటర్లు గల కుటుంబాలు నివసిస్తున్నాయి. గత 15 సంవత్సరాలుగా ఈ వార్డులో సిమెంట్ రహదారి గానీ, మురుగు కాలువ గానీ నిర్మించలేదని గ్రామస్థులు వాపోయారు. సోమ ధర్మయ్య ఇంటి నుండి జవ్వాజి శ్రీనివాస్ ఇంటి వరకు ఉన్న దారి బురదమయంగా మారిందని, చిన్నపాటి వర్షానికే ఇళ్ల ముందు మోకాళ్ల లోతు నీరు నిలిచిపోతోందని తెలిపారు. మురుగు కాలువ లేకపోవడంతో ఇళ్ల నుండి వచ్చే మురుగునీరు రహదారిపైనే పారుతోందని, దీనివల్ల దుర్వాసనతో పాటు దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా 6వ వార్డులోని మహేంద్రనగర్ కాలనీ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఇప్పటికీ మట్టి రహదారే ఉండటంతో వర్షాకాలంలో కాలనీవాసులు బయటకు రావాలంటే భయపడుతున్నారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రిపూట చీకట్లోనే ఉండాల్సి వస్తోందని, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధాన రహదారి నుండి కాలనీలోకి మురుగు కాలువ సౌకర్యం లేక వర్షపు నీరు, మురుగునీరు ఇళ్లలోకి చేరుతోందని వాపోయారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేందుకు వచ్చే నాయకులు గెలిచాక తమ వార్డుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ వార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిమెంటు రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాలు వంటి మౌలిక వసతులు కల్పించేలా అధికారులను ఆదేశించాలని కోరారు. కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కనికరపు స్వామి, నీలి మల్లయ్య, సోమ రాములు, సోమ బుచ్చన్న, సోమ వరలక్ష్మి, సోమ రాజు, సోమ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం.. బీజేపీ కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర



**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 21(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసంలో రైతులతో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న సైకిల్ యాత్రపై చర్చించారు. ఈ సైకిల్ యాత్ర ఈ నెల 27న బోధన్ నియోజకవర్గంలో ప్రారంభమై, వచ్చే నెల 4న బాల్కొండ నియోజకవర్గంలోని చౌట్‌పల్లిలో ముగియనుంది. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం ప్రధాన లక్ష్యంగా యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలు డిమాండ్లను బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు ప్రస్తావించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా రూ. 2 లక్షల వరకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని కోరారు. అలాగే రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 7,500 చొప్పున సంవత్సరానికి రూ. 15,000 అందించాలని, ఇప్పటివరకు బకాయి ఉన్న రైతు భరోసా మొత్తాలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందించాలని, పది రకాల పంటలకు బోనస్ ఇవ్వడంతో పాటు అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని కోరారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 అందించాలనే హామీని అమలు చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ పట్టణంలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని కోరారు. అలాగే ముత్యంపేట్, ఎన్ఎస్ఎఫ్ బోధన్ చక్కెర కర్మాగారాలను తిరిగి తెరవాలని, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు) మరింత అభివృద్ధి చెందేందుకు తగిన ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని రైతులు, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# ఘనంగా పోషకాహార మాసోత్సవం



**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని 10వ వార్డు అంగన్ వాడీ కేంద్రంలో జాతీయ పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువులను క్రమం తప్పకుండా నమోదు చేయించుకోవాలని, తొలి వెయ్యి రోజుల పోషణ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమని తెలిపారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను దూరం పెట్టవచ్చని వివరించారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఆరోగ్య రక్షణ, పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి, న్యాయవాది మచ్చ శేఖర్, యువ నాయకులు బాపురపు రాజీవ్, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమారాణి, ఏఎన్ఎం ఫాతిమా, అంగన్వాడీ ఉపాధ్యాయులు పుష్పలత, ఉమారాణి, సింధూరి, వనిత, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, సరిత, వసంత, ఆయా విజయలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మన ప్రజావాణి
ప్రజావాణి
తెలుగు దినపత్రిక
మంగళవారం,
సెప్టెంబర్ 22, 2026


# గ్రీన్ ఫీల్డ్ 'హైవే'.. గిరిజన రైతులకు 'కన్నీటి' దారి!

- కోమటిపల్లి మూలస్తంభం తండాలో రోడ్డున పడ్డ అన్నదాతలు.
- ఒకే ప్రాంతంలో భూములకు ఒక్కో రకమైన పరిహారం.. బావులు, చెట్లకు అరకొర నష్టపరిహారంతో తీవ్ర అన్యాయం.. న్యాయం జరిగే వరకు బావులు పూడ్చనిచ్చేది లేదని భీష్మించిన రైతులు.







**కేసముద్రం సెప్టెంబర్ 21,ప్రజావాణి.**అభివృద్ధి పేరిట నిర్మిస్తున్న జాతీయ రహదారి ఆ నిరుపేద గిరిజన రైతుల పాలిట శరాఘాతంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ హెచ్ -163,గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం.. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మూలస్తంభం తండా గిరిజన రైతులకు తీవ్ర గుండెకోతను మిగుల్చుతోంది.తరతరాలుగా నమ్ముకున్న భూములు కోల్పోవడమే కాకుండా, ప్రభుత్వం చెల్లిస్తున్న అరకొర నష్టపరిహారంతో తాము బ్రతుకుదెరువు కోల్పోతున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పరిహారంలో 'వివక్ష'.. ఒక్కొక్కరికి ఒక్కోలా..!**

ఈ భూసేకరణ ప్రక్రియలో అధికారుల తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఒకే గ్రామంలో, పక్కపక్కనే ఉన్న భూములకు నష్టపరిహారం చెల్లింపుల్లో తీవ్ర వ్యత్యాసాలు చూపించారని రైతులు ఆరోపిస్తున్నారు. కొందరు ప్రభావవంతమైన రైతులకు భారీగా పరిహారం అందించిన అధికారులు, తమలాంటి నిరుపేద గిరిజన రైతులకు మాత్రం అత్యంత తక్కువ మొత్తాన్ని వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసి చేతులు దులుపుకున్నారని భూక్య లచ్చిరాం, నూనావతు బాలు అనే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

**జీవనాధారమైన బావులు, చెట్లు హాంఫట్!**

కేవలం భూములే కాకుండా, రైతులు ఎంతో కష్టపడి తవ్వుకున్న వ్యవసాయ బావులు, వేల రూపాయలు ఖర్చు చేసి వేసుకున్న పైపులైన్లు, సైడ్ బోర్లు ఈ హైవే నిర్మాణంలో పూర్తిగా కలిసిపోతున్నాయి. వీటికి తోడు ప్రాణం కంటే ఎక్కువగా పెంచుకున్న టేకు, తుమ్మ, వేప చెట్లను కూడా తొలగిస్తున్నారు. అయితే, జీవనాధారమైన ఈ బావులకు, ఆస్తులకు ఇచ్చిన పరిహారం 'అరకొర' మాత్రమేనని.. ఈ అన్యాయంపై గతంలో అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని నూనావతు దేవి, భూక్య దేవోజి ఆగ్రహం వ్యక్తం చేశారు.మేమంతా అత్యంత పేద గిరిజన రైతులము. మాకున్న కొద్దిపాటి భూమి, బావులే మాకు సర్వస్వం. నష్టపరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, మాకు న్యాయమైన పరిహారం పెంచేంతవరకు మా వ్యవసాయ బావులను పూడ్చడానికి వీలులేదు అని నూనావతు లాల్సింగ్, బావుసింగ్, బిల్య, భీమ అనే రైతులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# రుణాలు.. సబ్సిడీలు.. పంట విక్రయాలు.. ఫార్మర్ ఐడీతోనే

- వ్యవసాయ అధికారి కే.రాజు.




**ప్రజావాణి ?బయ్యారం సెప్టెంబర్ 21:**తెలంగాణ ప్రభుత్వం,వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'అగ్రి స్టాక్ తెలంగాణ' పథకం ద్వారా రైతులకు 'ఫార్మర్ ఐడీ' కేటాయించే ప్రక్రియ బయ్యారం మండలంలో ప్రారంభమైనట్లు మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 'ఒక రైతు - ఒక గుర్తింపు - సమగ్ర సేవలు' నినాదంతో చేపడుతున్న ఈ ప్రక్రియ కోసం సెప్టెంబర్ 22 నుండి 30 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ 'ఫార్మర్ ఐడీ' ద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు ధరకు పంటల విక్రయం,ఎరువుల కొనుగోలు, వేగవంతంగా పంట రుణాలు మంజూరు,ప్రభుత్వ పథకాలు,ఇన్పుట్ సబ్సిడీలు నేరుగా అందుతాయని వివరించారు.రైతులు తమ పరిధిలోని గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద కానీ సమీప మీ-సేవ కేంద్రాల్లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.నమోదు కోసం ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్‌బుక్,ఆధార్‌కి లింక్ అయిన మొబైల్ నెంబర్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.ఇప్పటికే నమోదైన రైతులు క్యూఆర్ కోడ్, వెబ్‌సైట్ ద్వారా తమ ఆధార్ నెంబర్ నమోదు చేసి రైతు ఐడీ పొందవచ్చని, మండలంలోని రైతులందరూ సెప్టెంబర్ 30 లోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.రాజు కోరారు.

# పరిగి మండలంలో 17 గ్రామాల సర్పంచుల సమావేశం





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి, సెప్టెంబర్ 21:**పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, మిట్టకోడూరు సర్పంచ్ మాణిక్యం కి 17 మంది సర్పంచులు బహిరంగంగా మద్దతు ప్రకటించారు.మండలంలోని మొత్తం 32 మంది సర్పంచుల్లో 17 మంది ఒకే వేదికపై సమావేశమై మాణిక్యానికి తమ మద్దతును ప్రకటించారు.పరిగి మండలంలోని తొండపల్లి,చిట్యాల, రాపోల్,సయ్యద్‌పల్లి,రావులపల్లి, ఖుదావన్‌పూర్,రాఘవపూర్,లక్ష్మీదేవిపల్లి, నారాయణపూర్, రంగంపల్లి,ఇబ్రహీంపూర్‌రూప్‌ఖాన్‌పేట్,మిట్టకోడూరు,రంగాపూర్, బసిరెడ్డిపల్లి, మాదారం, బర్కత్‌పల్లి గ్రామాలకు చెందిన సర్పంచులు సమావేశమయ్యారు.ఈ సమావేశంలో 17 గ్రామాల సర్పంచులు మిట్టకోడూరు సర్పంచ్ మాణిక్యాన్ని సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలే అజెండా: మాణిక్యంఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. "పరిగి మండలంలోని 32 మంది సర్పంచుల్లో 17 మంది నాకు మద్దతుగా నిలిచారు. ఇది నాకు మరింత బాధ్యతను పెంచింది" అని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండి పోరాడుతానని తెలిపారు.ఏ పార్టీకి మద్దతు ఇచ్చే సర్పంచ్ అయినా,గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనతో కలిసి వస్తే తాను కూడా వారితో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి వేడుకలు

- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి
- 45వ డివిజన్ లో గణేశుడి విగ్రహం వద్ద అన్న వితరణ కార్యక్రమం





**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నల్గొండ పట్టణంలోని గణేష్ నవరాత్రి వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నారని నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని 45 డివిజన్ న్యూ ప్రకాశం బజార్ లో గల గణేశుడి విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద భక్తుశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఈ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. గణేష్ నవరాత్రి వేడుకలు, నిమజ్జనానికి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. నల్లగొండలో జరిగే గణేష్ నవరాత్రి వేడుకలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పున్న గణేష్ , గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పున్న సాయి కుమార్, పున్న విశ్వేశ్వర్, వి. లింగప్ప, వి. నాగరాజు, నారని బిక్షం, వనం యాదగిరి, వనం లక్ష్మీనర్సు, సి హెచ్. వెంకన్న, పున్న నరేశ్, చందు, సట్టు కిరణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసిన పొంగులేటి యువసేన నాయకులు



**ముదిగొండ సెప్టెంబర్ 21 ప్రజావాణి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ ,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని తెలంగాణ సచివాలయంలో ముదిగొండ మండల పొంగులేటి శ్రీనివాసరెడ్డి యువసేన నాయకులు ముదిగొండ మండలంలోని కొన్ని గ్రామాల రెవెన్యూ సమస్యలపై మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సయ్యద్ రఫీ, పాగుర్తి రాంప్రసాద్, మాదాల యుగంధర్ (లడ్డ), ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# చినూరు వెంకటయ్య మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు - సారంపల్లి వాసుదేవ రెడ్డి

- బాధిత కుటుంబాలను పరామర్శించిన సీపీఎం నేతలు





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రజావాణి):**జిల్లా లోని జఫర్గఢ్ మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ చినూరు వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఎం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చినూరు వెంకటయ్య కుటుంబ సభ్యులను సీపీఎం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, జిల్లా కమిటీ సభ్యురాలు ఎం.డి. షబానా తదితరులు పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే ఇదే మండలంలోని దుర్గ్యా తండాకు చెందిన భూక్య శ్రీనివాస్ మరణించగా వారి సోదరుడైన తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా సారంపల్లి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, కామ్రేడ్ వెంకటయ్య సీపీఎం ఉద్యమంతో సుదీర్ఘకాలం అనుబంధం కలిగి, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనవంతు కృషి చేశారని అన్నారు. పేదలు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచిన నాయకుడిగా వెంకటయ్య సేవలు గుర్తుండిపోతాయని తెలిపారు.
సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా, పేదలు-బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సాగుతున్న పోరాటంలో వెంకటయ్య వంటి నాయకుల సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన మరణం సీపీఎంకు మాత్రమే కాకుండా ప్రజా ఉద్యమాలకు కూడా తీరని లోటని పేర్కొన్నారు.పార్టీ పట్ల వెంకటయ్యకు ఉన్న నిబద్ధత, ఉద్యమాల పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని, వెంకటయ్య ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై మరింత బలమైన పోరాటాలు నిర్వహించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.వెంకటయ్య కుటుంబ సభ్యులకు సీపీఎం అండగా ఉంటుందని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించేందుకు పార్టీ శ్రేణులు తోడుగా ఉంటారని నాయకులు తెలిపారు.పరామర్శించిన వారిలో సీపీఎం తమ్మడపల్లి (జి) గ్రామ కార్యదర్శి వేల్పుల రవి, మండల కమిటీ సభ్యులు నక్క యాకయ్య, గ్రామ నాయకులు వడ్లకొండ రాజు, ఎండి శంసొద్దీన్, కె రఘుపతి, నక్క దేవేందర్, కె అంజయ్య, ఎన్ వేణు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ లో బాధిత ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ.. బాధితులకు చట్ట పరంగా తగిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం ..



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 30 మంది బాధితులసమస్యలను, ఫిర్యాదులను విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి బాధితుల ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి అవసరమైన చోట కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని బాధ్యతాయుతంగా స్వీకరించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జనగామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రజావాణి):**జనగామ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా కొనసాగుతున్నాయి. గణపతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టణంలోని పలు గణపతి మండపాలను సందర్శిస్తూ భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.ఇందులో భాగంగా పట్టణంలోని 18వ వార్డులో శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 22వ వార్డులోని పలు గణపతి మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జనగామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. శ్రీ విఘ్నేశ్వర ఆలయ అభివృద్ధికి సంబంధించి గతంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే స్పందించి షెడ్ నిర్మాణానికి కృషి చేశానని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పండుగలు కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ప్రేమ, సోదరభావం, ఐక్యతను మరింత పెంపొందించేలా ఉండాలని, జనగామ ప్రజల సంతోషమే నాకు ముఖ్యమైనదని,అభివృద్ధితో పాటు ఆలయాలు, పుణ్యక్షేత్రాల అభివృద్ధికి కూడా నా వంతు సహకారం ఉంటుందన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాల కష్టాలు



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్యం తాగునీరు వీధి దీపాల తదితర ప్రజాసేవలో కీలకంగా పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు సకాలంలో చెల్లించకపోవడం వల్ల ఉద్యోగుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ప్రతి నెల కుటుంబ అవసరాలు పిల్లల చదువులు ఇంటి అద్దెలు వైద్య ఖర్చులు వంటి వాటిని భరించాల్సి ఉండగా వేతనాలు ఆలస్యం కావడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంతిని ఎంపీడీవో ను సిబ్బంది జీతాల గురించి వివరణ అడగగా జీతాలు చెల్లిస్తామని కార్యదర్శికి చెప్తా అన్నారు కానీ ఇంతవరకు ఏది లేదు కావున అధికారులు స్పందించి పంచాయతీ సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని సిబ్బంది కోరుతున్నారు

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన

● ప్రభుత్వ విప్ విజయ రమణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 21** పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద గణేష్ నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన ఉత్సవాలను పట్టణ ప్రజలు శాంతియుత వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జన ప్రాంతంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మినీ ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్-నాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ రాజ్‌కుమార్, నరేష్, విద్యుత్ శాఖ ఏడీఈ, ఏఈలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికారం మారితే సరిపోదు.. రాజకీయ సంస్కృతి మారాలి

● అవినీతి రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలి -- ప్రజల్లో చైతన్యం రావాలి

● ప్రజల ప్రశ్నలతోనే జవాబుదారీతనం సాధ్యం



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** సమాజంలో నిజమైన మార్పు రావాలంటే ముందుగా రాజకీయ సంస్కృతిలో మార్పు రావాలని ప్రజా చైతన్య సామాజిక కార్యకర్త మునిపల్లి నరేష్ యాదవ్ పేర్కొన్నారు. అధికారం మారడం మాత్రమే మార్పు కాదని, ప్రజాసేవ, పారదర్శకత, జవాబుదారీతనం వంటి విలువలు రాజకీయ వ్యవస్థలో బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజలదేనని, ప్రజాప్రతినిధులు ప్రజల తరఫున పనిచేసే బాధ్యత కలిగిన వారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ప్రజా ధనం వినియోగం, ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత వంటి అంశాలపై ప్రజలు నిరంతరం ప్రశ్నించే సంస్కృతి ఏర్పడాలని సూచించారు. అవినీతికి వ్యతిరేక పోరాటం పార్టీలు, కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా సాగాలని అన్నారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు వాస్తవాలను పరిశీలించి, ఆధారాలు ఉంటే చట్టపరమైన సంస్థలు నిష్పాక్షికంగా విచారణ జరపాలని, ఆరోపణలను నిర్ధారిత నిజాలుగా ప్రచారం చేయకుండా చట్టపరమైన ప్రక్రియను గౌరవించాలన్నారు. డబ్బు, వ్యక్తిగత ప్రయోజనాలు, కులం, మతం కంటే ప్రజాసేవ, నిజాయితీ, సామాజిక బాధ్యత, జవాబుదారీతనం రాజకీయ నాయకత్వానికి ప్రధాన ప్రమాణాలుగా మారాలని నరేష్ యాదవ్ అన్నారు. "కేవలం నాయకులు, పార్టీలు మారడం కాదు.. రాజకీయాలను నడిపించే విధానం మారాలి. ప్రజలు ప్రశ్నించడం ప్రారంభించినప్పుడే రాజకీయ సంస్కృతిలో నిజమైన మార్పుకు పునాది పడుతుంది" అని పేర్కొన్నారు. -- మునిపల్లి నరేష్ యాదవ్ ప్రజా చైతన్య సామాజిక కార్యకర్త

## ఇనుగుర్తి లో ఘనంగా స్వర్ణోత్సవ వేడుక.

● అంబేద్కర్ యువజన సంఘం పతాకావిష్కరణ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** హక్కుల సాధనలో అలుపెరగని పోరాటం చేసిన భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాష్ట్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తిచేసుకుని గోల్డెన్ జూబ్లీ లోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం స్వర్ణోత్సవ పిలుపుమేరకు మండల కేంద్రం ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం వేడుక నిర్వహించారు. సంఘం అధ్యక్షులు గోపందాస్ కృష్ణ పతాకావిష్కరణ చేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ..సంఘంసుదీర్ఘ పోరాట చరిత్రను, ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత "తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం"గా రూపాంతరం చెంది, హక్కులపై అలుపెరుగని పోరాటాలు చేస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, దిశ కమిటీ సభ్యులు బాబురావు, సంఘం ప్రధాన కార్యదర్శి బేతమల్ల మనోజ్,దార్ల రామ్మూర్తి, పప్పుల వెంకన్న (108), పింగిళి శ్రీనివాస్,గండు నాగన్న,బేతమల్ల చంద్రయ్య,మహేందర్ రెడ్డి, పప్పుల వెంకన్న (టీచర్),కావటి నర్సయ్య,బూర రజినికాంత్,గుజ్జునూరి శ్రీకాంత్,దేవులపల్లి వెంకన్న,డీలర్ రాజు,జంపయ్య,తో పాటు స్థానిక నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పల్ బగాయత్ లో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** అంగరంగ వైభవంగా ఉప్పల్ భగాయత్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాడు మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కోర్టు జడ్జ్ బాల భాస్కర్ కుటుంబ సభ్యులతో, మరియు ఉప్పల్ ఏసిపి వెంకట్ రెడ్డి అడ్మిన్ ఎస్ఐ మధుగారు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏడి రవీందర్ గారు, ఎలక్ట్రిసిటీ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా అశేష భక్త జనానికి తీర్థప్రసాదాల వితరణ, విశిష్ట అతిథులు దర్శించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో భారీ పరమశివుని అమరిక, చూడ చక్కని గణేష్ మండపం అలంకరణ, అశేష భక్త జనాన్ని ఆకర్షించే విధంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు.

## ఆర్ టి ఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

● జిల్లా అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి
డిఆర్ఓ స్వామి ఆర్డీవో షర్మిల

● జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్





**జమ్మికుంట సెప్టెంబర్21 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో ఈరోజు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజు ఆదేశాల మేరకు అలాగే రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ఆదేశాల మేరకు అక్టోబర్ 07/10/2026 హైదరాబాద్ (రవీంద్రభారతి)లో జరగబోయే సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం అలాగే అవగాహన సదస్సు మీటింగ్ యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది కరీంనగర్ జిల్లా కన్వీనర్ బండ నరేందర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాట్ల శ్రీనివాస్. ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా రెవెన్యూ ఆఫీసర్ స్వామి ఆర్డీవో షర్మిల పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం ఈ కార్యక్రమం విజయవంతంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ హుజూరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు తిరగమల్ల నాగార్జున జిల్లా నాయకులు మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు బల్ల నాగరాజు నియోజకవర్గం కార్యదర్శిలు జాయింట్ సెక్రటరీలు మండల అధ్యక్షులు మండల కార్యనిర్వాహక అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో రాజ్యాధికార పార్టీకి నూతన కార్యవర్గం





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి గట్ల రాజన్న తెలిపారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామల్ల సత్యం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గట్ల రాజన్న ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నిర్మాణం, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు.

పలువురికి పార్టీ పదవులు

ఖమ్మం జిల్లాలో పార్టీని మరింత విస్తృతం చేసే లక్ష్యంతో నూతన బాధ్యతలను ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పెరమాలపల్లి నాగార్జున, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలూరి వినయ్, ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా తెల్లాపుట్ట జగపతి బాబు, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా తెల్లూరి జితేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడిగా కొప్పుల రామారావు, డివిజన్ కార్యదర్శులుగా రామకృష్ణ, రాజులను నియమిస్తూ సాదరంగా ఆహ్వానించి, అభినందించి పార్టీ కండువాను కప్పి బాధ్యతలను అప్పగించారు.

-ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

ఈ సందర్భంగా గట్ల రాజన్న మాట్లాడుతూ... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయించే బడ్జెట్ నిధులు పూర్తిస్థాయిలో ఆయా వర్గాల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి పట్టణ, మండల, జిల్లా స్థాయి వరకు పటిష్టంగా నిర్మించేందుకు నూతనంగా నియమితులైన నాయకులు కృషి చేయాలని సూచించారు, జిల్లా అధ్యక్షులు దామల్ల సత్యం మాట్లాడుతూ... పార్టీపై నమ్మకంతో బాధ్యతలు స్వీకరించిన ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రజా సమస్యలపై పనిచేసే బలమైన వేదికగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నూతనంగా నియమితులైన బాధ్యులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తి వైభవం

● 75 రకాల నైవేద్యాలతో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో విశేష పూజలు





**పోత్కపల్లి, సెప్టెంబర్ 21:** పోత్కపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పోత్కపల్లి ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామివారికి గణపతి పూజ, కుంకుమ పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా స్వామివారికి 75 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఉదయం నుంచే ముదిరాజ్ యూత్ సభ్యులు, భక్తులు పూజా కార్యక్రమాలకు హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, భక్తి గీతాల మధ్య గణపతి పూజ, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో సాగాయి. అనంతరం వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లు, పండ్లు, సంప్రదాయ వంటకాలతో కలిపి 75 రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. విఘ్నేశ్వరుని కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ముదిరాజ్ యూత్ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. యువత ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి, ఐక్యత, సంప్రదాయాలకు ప్రతీకగా ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమం పోత్కపల్లిలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## రాయికల్ మండలంలో ఘనంగా పోషణ మాస కార్యక్రమాలు





**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల,రాయికల్ పట్టణంలో సోమవారం పోషణ మాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఇటిక్యాల సెక్టార్ లోని 6వ కేంద్రంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. అనూహ్య ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, సమతుల్య ఆహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. హాట్ కుక్డ్ మీల్స్, గర్భధారణ సమయంలో, ప్రసవ అనంతరం తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారులకు సమయానికి టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై సూచనలు చేశారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడీ పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాయికల్ పట్టణంలోని 2వ మినీ అంగన్ వాడీ కేంద్రంలో కూడా పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు మచ్చ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణకు ఇనుము, కాల్షియం కలిగిన పదార్థాలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆత్మ కమిటీ జిల్లా అధ్యక్షులు కాటిపెల్లి గంగారెడ్డి,వార్డు సభ్యులు కే. రాజేందర్, ఎన్. రజిత, ఆశాకార్యకర్త వనజ, స్వయం సహాయక బృంద సభ్యులు సిహెచ్. రాధా, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఏ. అనురాధ, పుష్పలత, బైరి ఉమారాణి, బైరి వనిత, సిందూరి, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమారాణి, ఏఎన్ఎం ఫాతిమా, ఆశాకార్యకర్తలు సరిత, విజయలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి.

● మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి.



**కూసుమంచి, ప్రజావాణి న్యూస్,** కూసుమంచి మండలం మల్లయ్య గూడెం గ్రామంలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి వ్యవసాయ విస్తరణాధికారి నవీన్‌తో కలిసి సోమవారం సందర్శించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలోని అక్కడక్కడ వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) ఉనికిని గమనించినట్లు తెలిపారు. రైతులు పురుగు ఉధృతిని గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కాండం తొలుచు పురుగు ఆశించినప్పుడు వరి మొక్కల మధ్యలోని లేత చిగురు ఎండిపోవడం, పిలకల దశలో మధ్య చిగురు ఎండిపోయి సులభంగా బయటకు రావడం, పంట కంకులు బయటకు వచ్చిన తర్వాత తెల్లగా, గింజలు లేని కంకులు కనిపించడం వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు. రైతులు పొలాలను తరచూ పరిశీలిస్తూ పురుగు లక్షణాలను గుర్తించాలని సూచించారు. పొలంలో కనిపించే పురుగు గుడ్ల సమూహాలను సేకరించి నాశనం చేయాలని, పురుగు ఆశించిన మొక్కల పిలకలను తొలగించి ధ్వంసం చేయాలని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే క్లోరాంట్రనిలిప్రోల్ ఎకరానికి 60 మిల్లీలీటర్లు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400 గ్రాముల చొప్పున సిఫార్సు చేసిన విధంగా కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు..

# తెలంగాణ సెంటిమెంట్ ను అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ దోపిడీ...

● ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 21 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని అధికారాన్ని అనుభవించి, రాష్ట్రంలో ఉన్న సంపదను దోచుకున్నారని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య విమర్శించారు. షాబాద్ మండలం మద్దూరు గ్రామంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి , ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఫామ్‌హౌస్ వద్దకు ఎంపీలు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ పలు అంశాలను వెల్లడించారు. పేద ప్రజలకు చెందిన ఇనామ్ భూములు , సీలింగ్ భూములను ఏ విధంగా ఆక్రమించు కున్నారో..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని తెలిపారు. అదే క్రమంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎంపీలు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీల ఆస్తులు , వారి భూ వ్యవ హారాల పై నాలుగో రోజు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్త వాలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ నేతల ఫామ్‌హౌస్‌ల చరిత్రను కూడా ప్రజలకు వివరిస్తామని బీర్ల అయిలయ్య తెలిపారు. జగదీశ్ రెడ్డి 2009 ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో తన ఎన్నికల అఫిడవిట్‌లో రూ.12 లక్షల ఆస్తులు చూపించారని , 2014 నాటికి అవి రూ.1.03 కోట్లకు పెరిగాయని పేర్కొన్నారు. ఇంత భారీగా ఆస్తులు ఎలా పెరిగాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర ఉందని బీర్ల అయిలయ్య అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ముసుగులో వేల కోట్ల రూపాయల ఆస్తులు , వందల ఎకరాల భూములు ఎలా సమ కూర్చుకున్నారో..ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నేతలపై ఉందని అన్నారు. "జగదీశ్ రెడ్డి..నువ్వు ఉన్నది మూడు అడుగులైతే తొమ్మిది అడుగులు ఎగిరి మాట్లాడుతున్నావు. ముఖ్యమంత్రి , మంత్రుల పై అవాకులు చవాకులు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త" అని బీర్ల అయిలయ్య హెచ్చ రించారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములను గుర్తించి, అర్హులైన పేద ప్రజలకు అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజా క్షేత్రంలో వాస్తవాలను ఎండగట్టి ప్రజల ముందు ఉంచు తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతల భూ వ్యవహారాలు , ఫామ్ హౌస్‌ల నిర్మాణాల పై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకు రావాలని బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు బుద్ధి తెచ్చుకుని ప్రజా పాలన లో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని బీర్ల అయిలయ్య సూచించారు.

# ఆటల్లోనూ 'వివేక' విజయం.. జిల్లా స్థాయికి మహమూద్ పట్నంకెరటాలు!

- ఎస్‌జీఎఫ్ఐ జోనల్ పోటీల్లో శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం.
- కబడ్డీ, కోకో, వాలీబాల్‌లలో సత్తా చాటిన 10 మంది క్రీడాకారులు.
- గ్రామీణ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే మా లక్ష్యం... కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్.



**కేసముద్రం, సెప్టెంబర్ 21, ప్రజావాణి.** పుస్తకాల చదువుల్లోనే కాదు.. మైదానంలోనూ తామే బ్రాండ్ అని నిరూపించారు మహమూద్ పట్నం శివారులోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు. కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామంలో ఈ నెల 18, 19 తేదీల్లో హోరాహోరీగా జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. తమ అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసి, ఏకంగా 10 మంది క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించి పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.

మైదానంలో వివేకవర్ధిని వీరుల ఉప్పెన!

క్రమశిక్షణతో కూడిన శిక్షణ, పట్టుదలతో ఆడిన విద్యార్థులు మూడు ప్రధాన క్రీడల్లోనూ తమ మార్క్ చూపించారు

కబడ్డీ దుమ్మురేపిన వీరులు:

అండర్-17 విభాగంలో భూక్య విజయ్ తన చురుకైన రైడింగ్‌తో ఆకట్టుకోగా.. అండర్-14 విభాగంలో భూక్య మోహన్, అజ్మీరా జ్ఞానేశ్వర్ ప్రత్యర్థి జట్లకు పట్టు చిక్కకుండా ఆడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

కోకోలో మెరుపు వేగం:

మైదానంలో చిరుతల్లా కదిలిన అండర్-17 కోకో విభాగంలో వాంకుడోత్ భరత్, కుందే ప్రణయ్, వాంకుడోత్ నగేశ్.. అలాగే అండర్-14 విభాగంలో బానోత్ అనిరుద్, గుగులోతు నవదీప్ తమ వేగంతో, వ్యూహాలతో జట్టును గెలిపించారు.

వాలీబాల్ స్మాషర్లు:

అండర్-14 వాలీబాల్ విభాగంలో చిలుకూరి శ్రీచందు, సపావట్ మోహన్ కోర్టులో పవర్‌ఫుల్ స్మాష్‌లతో పాయింట్ల వర్షం కురిపించి జిల్లా స్థాయి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సోమవారం పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణంలో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు మెడలో పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులను గుండెలకు హత్తుకుని అభినందిస్తూ భావోద్వేగంగా మాట్లాడారు. ఈ పిల్లలు కేవలం మా స్కూల్ విద్యార్థులు కాదు.. రేపటి తరం దేశపు ఛాంపియన్లు. గ్రామీణ ప్రాంతాల్లో దాగున్న అపారమైన క్రీడా ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించడం మా పాఠశాలకు దక్కిన గొప్ప గౌరవం. ఆటలు కేవలం గెలుపోటముల కోసమే కాదు.. శారీరక, మానసిక దృఢత్వానికి, నాయకత్వ లక్షణాలకు పునాది వేస్తాయి. జిల్లా స్థాయిలోనే కాదు, రేపు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ మన పిల్లలు మెరిసేలా వివేకవర్ధిని యాజమాన్యం ఎల్లప్పుడూ వారికి తోడుగా, అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ విజయానికి కారణమైన క్రీడా శిక్షకులను, ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేశ్ మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందని, రాబోయే జిల్లా స్థాయి పోటీల్లోనూ ఇదే జోరును కొనసాగించి పాఠశాలకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# గణపతు వద్ద కొనసాగుతున్న అన్నప్రసాద వితరణలు..

**ప్రజావాణి,ఇనుగుర్తి:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల లో గణపతి ఆలయాల వద్ద అన్నప్రసాద వితరణలు కొనసాగుతున్నాయి. మండలంలోని చిన్ననాగారం లో పాలు విగ్నేశ్వర స్వామి మండపాల వద్ద సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ నిర్వహించార.

శ్రీనివాసరావు ఇంటి గణపతి వద్ద

గ్రామంలోని ఎర్రబెల్లి శ్రీనివాసరావు వద్ద యువకులు ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర స్వామి వద్ద బొమ్మెర సారమ్మ వారి కుమారుడు సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో మహాన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సుమారు 500 మంది భక్తులు హాజరై స్వీకరించారు.

శివశక్తి యూత్ వినాయకుని వద్ద..

శివశక్తి గణపతి ఆలయం వద్ద జర్నలిస్టు పెదగోని రాజు రజిత దంపతులు మహాన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సుమారు 500 మంది విగ్నేశ్వర స్వామి ఆలయం వద్ద మహానప్రసాదాన్ని



స్వీకరించారు.

అంబేద్కర్ కమిటీ లంబోదరని వద్ద..

ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ కమిటీ హాల్వా ద ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వామి వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాన ప్రసాద వితరణ నిర్వహించారు. 500 మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.



1వ,వార్డు బొజ్జ గణపయ్య వద్ద

ఒకటవ వార్డు విఘ్నేశ్వరుని ఆలయం వద్ద గ్రామానికి చెందిన పెదగోని (పల్లె)వెంకటమ్మ ఆమె కుమారుడు శరత్ మహానప్రసాద వితరణ చేయగా 500 మంది భగవద్భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచి చెడుపాక సుజాత

# హామీలు అమలు చేయకపోతే ఉద్యమమే

● ఎస్.విజయ్ టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి




**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 21** టి పి టి ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయకుండ, దాటవేస్తూ , బెదిరింపులకు పాటుపడుతున్నారని, మూడేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న పి ఆర్ సి, ఐదు డి ఎ లు ప్రకటించకపోగా ఎదురు దాడి చేయడం సరైనది కాదన్నారు, పెండింగ్ బిల్లుల పరిష్కారానికి ప్రతినెల 2000 కోట్లు విడుదల చేయాలని, ఎన్నికల మ్యాని పోస్ట్ లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ సి పి ఎస్ విధానాన్ని రద్దు చేస్తాను అన్న మాటను, నిలుపుకొని 2003 నుండి నియామకం పొందిన వారికి సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగస్తులకు రావలసిన రాయితీలను అన్నింటిని అదే రోజు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కే జి బి వి, సమగ్ర శిక్ష ఉద్యోగుల నిలుపుదల చేసిన జీతాన్ని మరియు వారికి ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు ఉద్యోగులు తీవ్రస్థాయిలో పోరాటం చేస్తుంటే ఆ పోరాటాలను చులకనగా భావిస్తూ ఇంకా రెండేళ్ళు ఓపికపట్టమనడం చాలా విచిత్రంగా ఉంధని విజయ్ అన్నారు. మూడేళ్ళ ఆలస్యానికి కారణాలు చెప్పకుండ దాటవేసే దోరణిని అవలంబించారనీ ఇప్పుడు బలంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ ని బలహీనపరచే ఎత్తుగడలో ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. కిందిస్థాయి ఉద్యోగులు ఈ విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని, పైగా వారిలో మరింత పోరాట కసి పెరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ముఖ్యమంత్రి మాటల వల్ల తమ ప్రభుత్వమే అప్రతిష్ట పాలవుతున్న విషయాన్ని గమనించాలని అన్నార ఏది ఏమైనా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పిఆర్‌సి, డి ఎ ఇవ్వకుండా పోరాటం విరమించేది లేదని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ హెచ్ ఎస్ సంబంధించిన స్పష్టమైన నియమం, నిబంధనలను రూపొందించి ,హాస్పిటల్ లో ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2008 డి ఎస్ సి వారికి పదిన్నర నెలల జీతాన్ని ఇవ్వడం సరి అయింది కాదని ,వారికి 12 నెలల జీతాన్ని ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జె ఏ సి నాయకత్వం పోరాటాలు నిలిపివేయాలని నిర్ణయించినా, ఉద్యోగులు , పెన్షనర్స్ , ఉపాధ్యాయులు మాత్రం పోరాటాలకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని, ప్రభుత్వానికి తెలియజేయాల్సి అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు మాట్లాడుతూ ఇప్పటికైన ప్రభుత్వం బేషజాలకు పోకుండా ఉద్యోగుల డిమాండ్లను నేరవేర్చి ఆందోళనను విరమించేలాచేయాలని కోరారు. పి ఆర్ సి నివేదిక వెంటనే తెప్పించుకొని 2023 నుండి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి మల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు కల్లూరు అధ్యక్షులు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పొట్టపింజర రాము ,బోడ నాగు అనిత పాల్గొన్నారు

# వశిష్ట ఇ మి స్కూల్ విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం

● మ్యాడగొని కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం





ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుని సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మ్యాడగొని కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు, కార్యక్రమానికి హాజరైన వారికి ప్రేమాభిమానాలతో అన్నప్రసాదాన్ని వడ్డించారు. భక్తులు క్రమశిక్షణతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావం పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది.ద

# తిరుమలగిరి గొల్లవాడలో వెలిగిన వీధి దీపాలు - స్పందించిన సర్పంచ్



**రేగొండ, సెప్టెంబర్ 21 (మన ప్రజావాణి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని గొల్లవాడ వాడలో 3 నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని మన ప్రజావాణి దినపత్రికలో వచ్చిన కథనానికి సర్పంచ్ స్పందించారు. గతంలో వీధి దీపాలు లేక వాడ మొత్తం అంధకారంగా మారిందని, పాములు, తేళ్ల భయంతో పిల్లలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మన ప్రజావాణిలో కథనం ప్రచురితం కావడంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ వాడలోని స్తంభాలకు ఉన్న లైట్లను పరిశీలించి, మరమ్మత్తులు చేయించి వీధి దీపాలను పునరుద్ధరించారు. దీంతో గొల్లవాడ వాడలో తిరిగి వెలుగులు వచ్చాయని, సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కు, మన ప్రజావాణి పత్రిక యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామని సర్పంచ్ హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

# అరె కటిక సంఘం వినాయకుని దర్శించుకున్న సంపత్...





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండల కేంద్రంలో అరె కటిక సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని దర్శించుకున్న చేగుంట మహంకాళి ఆలయం ఉపాధ్యక్షుడు గుండ్ల సంపత్ గారు వినాయకుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అరె కటిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేగుంట మహంకాళి ఆలయం ఉపాధ్యక్షుడు గుండ్ల సంపత్ కుమార్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుని కోరుకున్నట్లు తెలిపారు.

# సుల్తాన్ పూర్ బ్రిడ్జి వద్ద మరోసారి ప్రమాదాల నిలయం.. వార్త రాసినా పట్టించుకోని =&B అధికారులు!




ప్రజావాణి

సుల్తాన్ పూర్ బ్రిడ్జి వద్ద ప్రమాదాలకు నిలయం.. పట్టించుకోని అధికారులు!

**గోరికొత్తపల్లి, సెప్టెంబర్ 21(మన ప్రజావాణి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం సుల్తాన్ పూర్ బ్రిడ్జి వద్ద రిటైనింగ్ వాల్, హెచ్చరిక బోర్డులు లేక ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని గతంలో మన ప్రజావాణి లో కథనం ప్రచురించినా సంబంధిత R&B శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మండలాల ప్రజలకు ప్రధాన రాకపోకల మార్గమైన ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయి కొన్ని నెలలు గడుస్తున్నా, ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించలేదు. రాత్రి సమయంలో బ్రిడ్జి ఎక్కడ మొదలవుతుందో, ఎక్కడ అంతమవుతుందో తెలియడం లేదు. వర్షాకాలంలో వరద నీరు ఉధృతంగా వస్తే బ్రిడ్జి కనిపించదు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పత్రికలో వార్త వచ్చినా అధికారులు స్పందించకపోవడంతో, తాము జిల్లా కలెక్టర్, R&B EE కి లిఖితపూర్వక ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే, ముందే మేల్కొని రిఫ్లెక్టర్ బోర్డులు, రిటైనింగ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాసుల్తాన్ పూర్ బ్రిడ్జి వద్ద రిటైనింగ్ వాల్ నిర్మించాలని వినతి - పేపర్ లో వార్త వచ్చినా చర్యలు లేవు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం సుల్తాన్ పూర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ఇరువైపులా రిటైనింగ్ వాల్ లేదు. హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేవు. రాత్రి వేళ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. 16-09-2026 న మన ప్రజావాణి పేపర్ లో వార్త కూడా వచ్చింది (ఫోటో జతపరచడమైనది). అయినా R&B అధికారులు పట్టించుకోవడం లేదు. దయచేసి తక్షణమే రిటైనింగ్ వాల్ నిర్మించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించగలరని కోరుతున్నాము.

# శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 21** చిన్నంబావి మండల కేంద్రంలో పెద్దదగడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక యువక బృందంఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలందరూ ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరై స్వామివారి ప్రసాదంగా అన్నదానం స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు గోవుల లక్ష్మి వెంకటస్వామి, గోవుల అనూష రాజు, అక్షిత, రిషిక దాతలుగా వ్యవహరిస్తున్నారు. భక్తులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువక బృందం సభ్యులు పిలుపునిచ్చారు. భక్తి భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అన్నదానం స్వీకరించి దాతలను, నిర్వాహకులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమల వెంకటేశ్వర్లు దంపతులు, కంటే చిన్న నరసింహ, గోవుల రాజు, పెరుమల కురుమూర్తి, పెరుమల సురేష్ పెరుమల పెద్ద కురుమూర్తి, పెరుమల చెన్నకేశవులు, పూసలపాటి బాలచంద్రయ్య, పూసలపాటి కురుమూర్తి, పూసలపాటి ప్రణవ్ కుమార్, పూసలపాటి విగ్నేష్, కంటే శివకృష్ణ, కంటే ఓం ప్రకాష్, కాలనీ ప్రజలు గ్రామ ప్రజలు శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక యువక బృందం సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## హరి హారమహా క్షేత్రంలో రేపు భగవాన్ బలరాం జయంతి ఉత్సవాలు.

- భారతీయ కిసాన్ సాంగ్ మంచాల్ మండలం లో



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మండల్ మంచాల: సెప్టెంబర్ 21 (ప్రజావాణి)** హరిహర మాహా క్షేత్ర దేవస్థాన సన్నిధిలో రేపు ఉదయం 9:00 గంటలకు భగవాన్ బలరాముని జయంతి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై భగవాన్ బలరాముని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ప్రతి రైతు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా భగవాన్ బలరామ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, మన గ్రామం, మండలంతో పాటు ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఉద్దేశంతో హరి హర మాహా క్షేత్ర దేవస్థాన సన్నిధిలో జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## చెల్పూరు గ్రామంలో పలు వినాయక పూజల్లో పాల్గొన్న ఆకినపల్లి శిరీష





**హుజురాబాద్ రూరల్ ( ప్రజావాణి ) సెప్టెంబర్ :21** చెల్పూరు గ్రామంలో నిర్వాహకుల యొక్క ఆహ్వానం మేరకు పలు వినాయక పూజల్లో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఆదిత్య యూత్ అధ్యక్షులు భాస్కర్ అన్న ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో అన్న దాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. నన్ను ఆహ్వానించిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు అదేవిధంగా ఆహ్వానించిన ముదిరాజ్ కింగ్స్ యూత్ అధ్యక్షులు రాకేష్ తమ్ముడికి అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తు గ్రామపంచాయతీ ఆవరణంలో యువ నేస్తం యూత్ వినాయకుని దగ్గర ఆశీస్సులు తీసుకుని మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వారి ఆరోగ్యాలు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలు బాగుండాలని పూజ చేయడం జరిగింది.

# "అటవీ" -- "రెవెన్యూ" భూ సమస్యలను సత్వరగా పరిష్కరించాలి..

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్
- జాయింట్ సర్వేలను వేగవంతం చేసి, స్పష్టమైన నివేదికలు సమర్పించాలి.
- పెండింగ్ భూ సర్వేలు, వివాదాలను గడువులోగా పరిష్కరించాలి.
- అభివృద్ధి ప్రాజెక్టులకు భూసేకరణలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి.
- సిఏ భూములు, అటవీ భూముల మళ్లింపు ప్రతిపాదనలను వేగవంతం చేయాలి.





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (సెప్టెంబర్ 21):** జిల్లాలో అటవీ, రెవెన్యూ భూ సమస్యలు, వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ, భూ సర్వేలు, అటవీ భూముల సరిహద్దుల నిర్ధారణ, పోడు భూములు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన సోమవారం రోజు ఐడీఓసీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీఓ బి. రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయంతో భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. కార్యాలయాల మధ్య లేఖల మార్పిడికే పరిమితం కాకుండా సంబంధిత అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, రికార్డులు, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. జాయింట్ సర్వేలను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి స్పష్టమైన సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.
పాపకొల్లు గ్రామంలోని అటవీ, ప్రభుత్వ, పట్టా భూముల సరిహద్దులు, పాత రికార్డులకు సంబంధించిన భూ వివాదాన్ని సమావేశంలో సమీక్షించారు. పాత ఖాస్రా పహాణీ, రెవెన్యూ రికార్డులు, ప్రస్తుత రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నంబర్ 90తో పాటు ఇతర పెండింగ్ సర్వేలను కూడా పూర్తి చేయాలని సూచించారు. అశ్వాపురం పరిధిలోని తుమ్మలచెరువు, మామిళ్లగూడెం ప్రాంతాల్లో అటవీ సరిహద్దుకు వెలుపల ఉన్న భూములకు సంబంధించిన లబ్దిదారుల దరఖాస్తులు, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ ప్రక్రియపై సమీక్షించారు. అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎండోమెంట్స్ భూముల సరిహద్దుల నిర్ధారణ, ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్ష జరిగింది. సంబంధిత భూములను గుర్తించి, బౌండరీ ఫిక్సేషన్ పూర్తి చేయడానికి సర్వేయర్లను మోహరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. హైదరాబాద్--భద్రాచలం జాతీయ రహదారి ఎన్. హెచ్-930పి విస్తరణకు సంబంధించిన అటవీ భూముల మళ్లింపు, ప్రత్యామ్నాయ అటవీకరణ భూముల గుర్తింపు అంశాలను సమీక్షించారు. ప్రతిపాదిత సిఏ భూములకు అవసరమైన రహదారి సౌకర్యం, భూ రికార్డులు, నాన్-ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లను సిద్ధం చేసి, తదుపరి ప్రతిపాదనలు వేగంగా పంపాలని అధికారులను ఆదేశించారు. సీతమ్మ సాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ భూముల మళ్లింపు ప్రతిపాదనల్లో ఉన్న అభ్యంతరాలు, సిఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. పాత ప్రాజెక్టులకు సంబంధించిన కంప్లయన్స్‌ను పూర్తి చేసి, అనుమతుల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ గుర్తింపు, సంరక్షణపై కూడా కలెక్టర్ సమీక్షించారు. నీటి వనరులకు డిజిపిఎస్ సర్వే, హద్దుల నిర్ధారణను వేగవంతం చేసి, అర్హత ఉన్న ప్రాంతాల్లో వెట్‌ల్యాండ్ నోటిఫికేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను పొందే విధంగా ప్రతిపాదనలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలవరం బ్యాక్‌వాటర్స్, పులుసుబొంత ప్రాజెక్టు, సింగరేణి సిఏ భూములకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్ష జరిగింది. వివిధ శాఖలకు గతంలో కేటాయించిన సిఏ భూముల వివరాలను సమగ్రంగా సేకరించి, క్రాస్ వెరిఫికేషన్ చేయాలని, రైతుల అభ్యంతరాలు ఉన్న ప్రాంతాల్లో రికార్డులను పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భూ సర్వేలు, అటవీ -- రెవెన్యూ సరిహద్దులు, పెండింగ్ భూ వివాదాల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. పనుల్లో అనవసర జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా సర్వేలు పూర్తి చేసి, సంబంధిత ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

## సాగునీటి కోసం రైతుల గళం.. పెద్ద చెరువు నీటిని విడుదల చేయాలి

- సాగునీటి కోసం ప్రజావాణిని ఆశ్రయించిన రైతులు.
- పెద్ద చెరువు నిండినా.. పొలాలకు నీరేది?



**ప్రజావాణి ?బయ్యారం,సెప్టెంబర్ 21:**బయ్యారం పెద్ద చెరువు ఆయకట్ట పరిధిలోని పంట పొలాలకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బయ్యారం ఎంపీడీవో దీపిక,తహసీల్దార్ నాగరాజుకు ఆయకట్ట రైతులు వినతిపత్రం సమర్పించారు.చెరువు నిండి అలుగు పోస్తున్నప్పటికీ,అధికారులు నీటి విడుదల కోసం తూములు ఎత్తకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.నేటి ఉదయం 8 గంటలకు గాంధీ సెంటర్‌లోని వీబిటీ ఫంక్షన్ హాల్‌లో మండల రైతాంగం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.బయ్యారం పెద్ద చెరువు నుండి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలి.నీటి విడుదల సమయ పట్టికను వెంటనే ప్రకటించాలి.?నీటి కాలువలకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి.సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించే పనులను వేగవంతం చేయాలన్నారు.?బయ్యారం మండలంలోని ఆయకట్ట రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని రైతాంగ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

## కాకతీయ నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- సర్పంచ్ శాంతి కిషన్ నాయక్



**ప్రజావాణి ?బయ్యారం,సెప్టెంబర్ 21:**బయ్యారం మండల కేంద్రంలోని కాకతీయ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బయ్యారం గ్రామ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మండపంలో విఘ్నేశ్వరునికి సర్పంచ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి భక్తులకు స్వయంగా అన్నదానం గావించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తాయని,భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక దృక్పథంతో అన్నదానాలు చేపట్టడం ఎంతో పుణ్యఫలమని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రముఖులు,యువకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల వేదిక మంచిర్యాల జిల్లా కళాకారుల విభాగం కమిటీ ఎన్నిక

- మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతన కమిటీ ఏర్పాటు



**మంచిర్యాల, సెప్టెంబర్ 21 (సక్రమ ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమకారుల వేదిక మంచిర్యాల జిల్లా కళాకారుల విభాగం జిల్లా కమిటీని సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్టపై ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుల విభాగానికి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా రెడ్డి పోచం, అధ్యక్షులుగా లింగంపల్లి రాజలింగు, ఉపాధ్యక్షులుగా ఆవునూరు సత్తయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సల్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి మొగిలి, సంయుక్త కార్యదర్శిగా గూడ రాజేందర్, కోశాధికారిగా కొల్లూరి రమేష్‌ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

# పర్యాటక ప్రగతికి కలెక్టర్ 'స్నేహ' బాట!

- మహబూబాబాద్ ప్రకృతి అందాలకు కొత్త గుర్తింపు.. పర్యాటక పటంలో జిల్లాకు ప్రత్యేక స్థానం కల్పించే కార్యాచరణ.
- కంబాలపల్లి చెరువుతో మొదలు.. చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- పర్యాటకంతో ఉపాధి.. స్థానిక కళాకారులు, యువత, చిన్న వ్యాపారులకు కొత్త అవకాశాలే లక్ష్యం.
- సెప్టెంబర్ 26న కంబాలపల్లి చెరువు వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.



**కేసముద్రం , సెప్టెంబర్ 21, ప్రజావాణి.**మహబూబాబాద్ జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన అందాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటిని పర్యాటక అభివృద్ధికి అనుసంధానించే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాలోని ప్రకృతి, చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రజలకు మరింత చేరువ చేసే కార్యాచరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.
ప్రకృతి అందాలకు ప్రాధాన్యం.. అభివృద్ధికి కార్యాచరణ.
కంబాలపల్లి పెద్ద చెరువు, బయ్యారం చెరువు, గుంజేడు ముసలమ్మ దేవాలయం, కురవి వీరభద్రస్వామి దేవాలయం, బీముడి పాదం జలపాతం తదితర ప్రాంతాలను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సుందరీకరణ, సందర్శకులకు అనుకూలమైన వాతావరణం కల్పించడంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.
పర్యాటకం అంటే సందర్శన మాత్రమే కాదు.. ఉపాధి కూడా.
పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా జిల్లాకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంటుంది. యువతకు ఉపాధి, స్థానిక కళాకారులు--హస్తకళాకారులకు ప్రోత్సాహం, చిన్న వ్యాపారులకు ఆదాయ మార్గాలు ఏర్పడేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పేర్కొన్నారు.
కంబాలపల్లిలో పర్యాటక వేడుకకు రంగం సిద్ధం.
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 26న కంబాలపల్లి పెద్ద చెరువు వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్థానిక కళలు, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలతో పాటు పర్యాటక ప్రాధాన్యంపై అవగాహన కల్పించనున్నారు.
జిల్లా ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం.
మహబూబాబాద్ జిల్లాకు ఉన్న ప్రకృతి సౌందర్యం, చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రత్యేకతలను విస్తృతంగా పరిచయం చేసి, పర్యాటక రంగం ద్వారా స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలను పెంపొందించడమే లక్ష్యమని కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పర్యాటక రంగానికి చెందినవారు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రతి నెల చివరి రోజున" సివిల్స్ రైడ్స్ డే తప్పక నిర్వహించాలి"

- జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతిని సెప్టెంబర్ 21**ఖమ్మం ప్రతి నెల చివరి రోజున పౌరహక్కుల దినాన్ని పాటించాలని దీనికి సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో పాటు తహసిల్దార్ ఎంపీడీవో తప్పక హాజరు కావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు సోమవారం మధ్యాహ్నం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఉన్న స్థాయి అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు మరియు దళిత సంఘాలు తో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రిగా బట్టి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కేసుల పురోగతి సక్రమంగా లేదని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు జిల్లా కలెక్టర్ మరియు సిపిలకు సూచించారు వివిధ శాఖల్లో బ్యాక్లాగ్ ఎస్సీ ఎస్టీ ఖాళీలను ఎన్ని ఉన్నాయని వివిధ శాఖ అధికారులును అడిగారు విద్యాహక్కుచట్ట ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం ఉచితంగా కార్పొరేట్ స్థాయి హై స్కూల్ మరియు కళాశాలలో సీట్ ఇవ్వాలని అలా ఇవ్వడం లేదని ఆయన దృష్టికి దళిత సంఘాల నాయకులు తీసుకుని వెళ్లారు

మంగళవారం,
సెప్టెంబర్ 22, 2026

ప్రజావాణి
తెలుగు దినపత్రిక



# మహిళల క్రికెట్‌లో స్వర్ణ పతకానికి భారత్, శ్రీలంక ఢీ

**నేటి ఉదయం 10.30గం.ల నుంచి**




**ఐచి-నగోయా(జపాన్):** ఆసియా క్రీడల మహిళల క్రికెట్లో భారత జట్టు శ్రీలంకతో తలపడనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత మహిళల జట్టు మంగళవారం జరిగే ఫైనల్లో శ్రీలంకను ఓడిస్తే మరోసారి స్వర్ణ పతకం చేజిక్కించుకోనుంది. ఈ మ్యాచ్ జపాన్‌లోని నిషిన్ కోరోగి స్పోర్ట్స్ పార్క్‌లో జరగనుంది. క్వార్టర్‌ఫైనల్లో బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారతజట్టులో ఓపెనర్లు షెఫాలీ వర్మ, స్మృతి మంధాన అద్భుత ఫామ్‌లో ఉన్నారు. బంగ్లాదేశ్‌పై షెఫాలీ కేవలం 49 బంతుల్లోనే 100 పరుగులు చేసి రికార్డు సెంచరీతో మెరిసింది. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగి 20 ఓవర్లలో 195/4 పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్‌ను 81 పరుగులకే ఆలౌట్ చేసి 114 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన మహిళల టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించింది. భారత జట్టు తరఫున ఫామ్‌లో ఉన్న షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, కెప్టెన్ హర్మాన్‌ప్రీత్ కౌర్, ఆల్ రౌండర్ దీప్తి శర్మ మ్యాచ్ విన్నర్లుగా మారనుండగా.. శ్రీలంక జట్టు పూర్తిగా వారి స్టార్ కెప్టెన్ చమరి అతపత్తుపై ఆధారపడి ఉంది. ముఖాముఖి పోరులోనూ భారత్‌దే అగ్ర స్థానం. ఇప్పటివరకు మొత్తం 32 మ్యాచులు జరగ్గా.. భారత్ 26, శ్రీలంక 5మ్యాచుల్లో విజయం సాధించాయి. ఒక మ్యాచ్ రద్దయ్యింది. ఇప్పుడు ఆసియా గేమ్స్ ఫైనల్లోనూ ఈ రెండు జట్లు తలపడనున్నాయి. 2022 హ్యాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో స్వర్ణం గెలుచుకున్న టీమిండియా,

ఈసారి కూడా టైటిల్‌ను కొట్టాలని చూస్తోంది. ఇక భారత్, శ్రీలంక మహిళలజట్లు ఆసియా కప్ ఫైనల్లో తలపపడ్డాయి. బ్యాటింగ్‌కు దిగిన నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 183 పరుగులు చేయగా.. ఛేదనలో శ్రీలంకను కేవలం 111 పరుగులకే ఆలౌట్ చేసి 72పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తెలుగు తేజం, కడపకు చెందిన శ్రీచరణి(4/20) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌లో చెలరేగి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించింది. జట్లు(అంచనా)...భారత మహిళలు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), మంధాన, షెఫాలీ వర్మ, కమిలిని, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఫుల్మాలీ, దీప్తి శర్మ, శ్రేయాంక పాటిల్, శ్రీచరణి, నందిని శర్మ, క్రాంతి గాడ్.శ్రీలంక మహిళలు: ఆటపట్టు(కెప్టెన్), దిలానీ, హాసిని, హర్షిత, సమరవిక్రమ, దిల్హారీ, కరుణరత్నే, కౌషని(వికెట్ కీపర్), మిథాలీ, కవింది, చాముండి




# గురి తప్పని హిమాన్షు

20వ ఆసియా క్రీడల్లో మూడోరోజు భారత్‌కు మూడు పతకాలు దక్కాయి. షూటింగ్‌లో రజత, కాంస్యాలతోపాటు ఎంఎంఏలో మరో కాంస్య పతకం లభించింది. స్విమ్మింగ్‌లో శ్రీహరి నటరాజన్ ఫైనల్‌కు చేరగా.. పురుషుల బ్యాడ్మింటన్‌లో పురుషుల జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. పురుషుల 10మీ. ఎయిర్ రైఫిల్ ఫైనల్లో హిమాన్షు దిల్లాన్ రజత పతకాన్ని, రుద్రాంక్ష? పాటిల్ కాంస్య పతకాన్ని సాధించగా.. మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్(ఎంఎంఏ)లో సుచికా తారియాల్ తృటిలో సెమీస్‌లో ఓడి కాంస్య పతకానికి పరిమితమైంది. 20వ ఆసియా క్రీడల్లో మూడోరోజు భారత్‌కు మూడు పతకాలు దక్కాయి. షూటింగ్‌లో రజత, కాంస్యాలతోపాటు ఎంఎంఏలో భారత్‌కు మరో కాంస్య పతకం లభించింది. స్విమ్మింగ్‌లో శ్రీహరి నటరాజన్ ఫైనల్‌కు చేరగా.. పురుషుల బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. సోమవారం జరిగిన పురుషుల 10మీ. ఎయిర్ రైఫిల్ ఫైనల్లో హిమాన్షు దిల్లాన్ రజత పతకాన్ని, రుద్రాంక్ష పాటిల్ కాంస్య పతకాన్ని సాధించారు. మహిళల టేబుల్ టెన్నిస్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం సాధించింది.**కబడ్డీ జట్టు శుభారంభం** భారత పురుషుల కబడ్డీ జట్టు శుభారంభం చేసింది. గ్రూప్-ఎలో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 49-24 పాయింట్ల తేడాతో ఆతిథ్య జపాన్‌ను ఓడించింది. ఎనిమిది సార్లు కబడ్డీ చాంపి యన్ భారత్ ముందు జపాన్ ఆటలు సాగలేదు. అర్ధభాగం ముగిసేసరికే భారత్ 31-9 పాయింట్లతో జపాన్‌పై స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగంలోనూ 40-12తో దూకుడు కనబరిచింది. ఆశూ మాలిక్, దేవాంక్ దలాల్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో సీనియర్లు పవన్ సెహ్రావత్, అర్జున్ దేశ్వాల్, అస్లామ్ ఇనామ్‌దార్‌లు కొద్దిసేపు మాత్రమే బరిలోకి దిగారు. ఆశూ సూపర్ రైడ్‌తో మూడు టాకిల్ పాయింట్లు సాధించాడు. రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు రిపబ్లిక్ ఆఫ్ కొరియాతో తలపడనుంది. **పురుషుల బ్యాడ్మింటన్ క్వార్టర్స్‌కు...** బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో భారతజట్టు క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. సోమవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారతజట్టు 3-0తో బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. తొలి సింగిల్స్‌లఓ లక్ష్యసేన్ 21-4, 21-12తో జమాన్ అయ్‌మన్‌పై, రెండో సింగిల్స్‌లఓ ఆయు శ్ శెట్టి 21-4, 21-13తో గౌరబ్ సింఘూపై, చివరి మ్యాచ్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-15, 21-9తో జుమర్ అల్ అమిన్‌పై విజయం సాధిం చారు. మంగళవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో భారత పురుషుల జపాన్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ పతకం ఖాయం కానుంది.

# న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్.. రిజర్వ్ ఓపెనర్ రేసులో సాయి సుదర్శన్




ఇంటర్నెట్ డెస్క్: గాయం బారిన పడిన భారత యువ బ్యాటర్ సాయి సుదర్శన్ కోలుకున్నాడు. ఆస్ట్రేలియా-ఎ, భారత్-ఎ మధ్య మంగళవారం నుంచి ప్రారంభం కానున్న నాలుగు రోజుల ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్‌లో రాణించి న్యూజిలాండ్ పర్యటనకు భారత టెస్టు జట్టులో రిజర్వ్ ఓపెనర్ స్థానాన్ని దక్కించుకోవాలని భావిస్తున్నాడు.సాయ్ సుదర్శన్ ఇప్పటివరకు భారత్ తరఫున ఏడు టెస్టులు ఆడాడు. అయితే ఆ మ్యాచ్‌ల్లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఇటీవల శ్రీలంక పర్యటనలో భారత్- ఎ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన అతడు రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో వరుసగా 132, 168 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత కాలికి ఫ్రాక్చర్ కావడంతో టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సుమారు ఆరు వారాల పాటు పునరావాసం తీసుకుని తాజాగా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు.**రిజర్వ్ ఓపెనర్ స్థానం కోసం..** భారత్ టెస్టు జట్టులో రిజర్వ్ ఓపెనర్ స్థానం కోసం సుదర్శన్‌తో పాటు అమన్ మొఖాడే కూడా పోటీ పడుతున్నాడు. మరోవైపు భారత్-ఎ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న దేవదత్ పడిక్కల్ శ్రీలంకలో జరిగిన గత సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించి టెస్టు జట్టులో మూడో స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకున్నాడు. దీంతో సుదర్శన్ మరోసారి ఓపెనింగ్ స్థానంపై దృష్టి పెట్టాల్సి వచ్చింది. భారత టెస్టు జట్టులో వన్ డౌన్ బ్యాటర్, రిజర్వ్ స్పిన్నర్ స్థానాలపై సెలెక్టర్లు దృష్టి సారించారు. జనవరి చివరి వారం నుంచి మార్చి తొలి వారం వరకు జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో ఈ స్థానాలకు ప్రాధాన్యం పెరిగింది.**రెండు లక్ష్యాలతో సిరీస్..** ఆస్ట్రేలియా-ఎ పర్యటనకు భారత్ రెండు ప్రధాన లక్ష్యాలతో సిద్ధమవుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టులు ఉండటంతో.. ఆటగాళ్లకు గాయాలు లేదా ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తినప్పుడు వారి స్థానాలను భర్తీ చేయగల ఆటగాళ్లను గుర్తించడం ఒక లక్ష్యం. అదే సమయంలో న్యూజిలాండ్‌లో జరగనున్న మూడు టెస్టుల పర్యటనకు ఎంపిక చేసేందుకు ఆటగాళ్లను కూడా సెలెక్టర్లు పరిశీలించనున్నారు.




# భారత్-జపాన్ స్పెషల్ టీ20కి టైఫూన్ ముప్పు.

ఇంటర్నెట్ డెస్క్: భారత క్రికెట్ జట్టు చారిత్రక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. మంగళవారం భారత్, జపాన్ పురుషుల జట్లు తొలిసారి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో తలపడనున్నాయి. 75 ఏళ్ల దౌత్య అనుబంధానికి గుర్తుగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జపాన్‌లో టైఫూన్ ప్రభావంతో భారీ వర్షాలు, తుపాను పరిస్థితులు నెలకొనడంతో ఈ మ్యాచ్‌పై వాతావరణ ప్రభావం ఉంటుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.భారత్-జపాన్ స్పెషల్ టీ20 మ్యాచ్ సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ స్టేడియం కాంటో ప్రాంతంలోని టోచిగి ప్రిఫెక్చర్‌లో ఉంది. తుపాను ప్రభావం ఈ ప్రాంతంపైనా ఉండే అవకాశం ఉండటంతో మ్యాచ్ నిర్వహణపై సందేహాలు తలెత్తాయి. జపాన్ వాతావరణ సంస్థ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొండచరియలు విరిగిపడటం, బలమైన గాలులు, వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అయితే ప్రస్తుతం వాతావరణ అంచనాల ప్రకారం.. మంగళవారం మ్యాచ్‌కు దీర్ఘకాలికంగా భారీ వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.సోమవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ.. మంగళవారం ఉదయం వాతావరణ పరిస్థితులు మెరుగుపడే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఎండ కూడా కనిపించే అవకాశం ఉంది. అయితే మధ్యాహ్నం సమయంలో చిరుజల్లులు పడే అవకాశాలు ఉండటంతో.. మ్యాచ్‌కు స్వల్ప అంతరాయం కలగొచ్చు. అయితే మ్యాచ్ పూర్తిగా రద్దయ్యేంత స్థాయిలో సుదీర్ఘమైన భారీ వర్షం సూచనలు కనిపించడం లేదని తెలుస్తోంది.

## ఆసియా గేమ్స్: కుమారుడి టీమ్ ఓటమి..

**ఇంటర్నెట్ డెస్క్:** ఆసియా క్రీడల్లో భారత స్విమ్మింగ్ బృందానికి మరోసారి నిరాశ ఎదురైంది. నటుడు ఆర్. మాధవన్ కుమారుడు వేదాంత్ పాల్గొన్న పురుషుల 4ఇ200 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే జట్టు ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. కేవలం 0.2 సెకన్ల తేడాతో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. దీంతో వేదాంత్ తన నిరాశను సోషల్ మీడియాలో పంచుకోగా.. తండ్రి మాధవన్ స్పందించాడు.సాజన్ ప్రకాశ్, దక్షన్ శశికుమార్, అనీష్ సునీల్‌తో కలిసి వేదాంత్ భారత రిలే జట్టులో బరిలోకి దిగాడు. సోమవారం జరిగిన క్వాలిఫికేషన్‌లో భారత జట్టు 7:24.32 సెకన్లలో రేసును పూర్తి చేసి 13 జట్లలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. టాప్-8 జట్లు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఎనిమిదో స్థానంలో నిలిచిన ఖతార్ 7:24.10 టైమింగ్ నమోదు చేసింది. దీంతో భారత్ కేవలం 0.22 సెకన్ల తేడాతో ఫైనల్ అవకాశాన్ని కోల్పోయింది. దీంతో వేదాంత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తన నిరాశను వ్యక్తం చేశాడు. '0.2 సెకన్ల తేడాతో ఫైనల్ మిస్ అయ్యాం. భారత జట్టులో అత్యుత్తమ టైమింగ్‌కు 0.5 సెకన్ల దూరంలో ఉన్నాను' అంటూ వేదాంత్ పోస్టు చేశాడు.ఈ స్టోరీని మాధవన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. గ్రాటిట్యూడ్ ఎమోజీని జత చేశాడు. కొడుకు ప్రదర్శనపై గర్వంగా ఉన్నాననే భావాన్ని ఆయన తన స్పందన ద్వారా తెలియజేశాడు. వేదాంత్‌కు ఇంకా రెండు వ్యక్తిగత ఈవెంట్లు ఉన్నాయి. సెప్టెంబర్ 23న 200 మీటర్ల ఫ్రీస్టైల్, సెప్టెంబర్ 25న 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో అతడు పోటీపడనున్నాడు.

# చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్‌గా జహీర్ ఖాన్




**హైదరాబాద్ :** చెన్నై సూపర్ కింగ్స్ జట్టు హెడ్ కోచ్‌గా టీమ్‌ఇండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని సీఎస్‌కే తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ప్రకటించింది. కొన్ని నెలల క్రితమే హెడ్ కోచ్ పదవి నుంచి న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వైదొలగిన సంగతి తెలిసిందే. ఆయన ఐపీఎల్ 2008వ సీజన్ నుంచి చెన్నైతోనే ఉన్నాడు.

# మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో భారత్‌కు తొలి పతకం



**హైదరాబాద్:** జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారిణి సుచికా తరిణాల్ చారిత్రాత్మక పతకం సాధించారు. మహిళల ట్రెడిషనల్ 60 కేజీల మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ విభాగంలో ఆమె కాంస్య పతకం దక్కించుకున్నారు. సెమీఫైనల్లో సింగపూర్‌కు చెందిన హుయ్ హూన్ టియోతో సుచికా హోరాహోరీగా తలపడ్డారు. నిర్ణీత సమయం ముగిసే సరికి పోరు డ్రాగా ముగిసింది. దీంతో తక్కువ బరువు ఉన్న క్రీడాకారిణిని విజేతగా ప్రకటించే నిబంధన ప్రకారం టియోను విజేతగా ప్రకటించారు. ఇద్దరు క్రీడాకారిణుల బరువుల్లో కేవలం 700 గ్రాముల తేడా ఉండటంతో ప్రత్యర్థి విజేతగా ప్రకటించారు. దీంతో సుచికా ఫైనల్ అవకాశాన్ని కోల్పోయి కాంస్యంతో సరిపెట్టుకున్నారు. తీర్పు ప్రకటించిన వెంటనే సుచికా తీవ్ర భావోద్వేగానికి గురై మైదానంలోనే కన్నీటి పర్యంతమయ్యారు. ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ తొలిసారిగా ప్రవేశించిన ఈ ఏడాదే భారత్‌కు తొలి పతకం రావడం విశేషం. ఈ కాంస్యంతో ఆసియా క్రీడల్లో భారత్ మొత్తం పతకాల సంఖ్య ఆరుకు చేరింది. ఇప్పటివరకు షూటర్లు నాలుగు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించారు.హర్యానాకు చెందిన 36 ఏళ్ల సుచికా.. 12 ఏళ్ల వయసులో తనకు ఎదురైన ఈవ్‌టీజింగ్ ఘటనతో పోరాట కళలు నేర్చుకోవడం ప్రారంభించారు. ఆ సంఘటన జరిగిన 24 ఏళ్ల తర్వాత ఆమెకు ఆసియా క్రీడల్లో చారిత్రాత్మక పతకం దక్కింది. అయితే ఈ విజయం ఆమెకు ఆనందాన్ని ఇవ్వకముందే తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది.

# వెంకీ 'ఆదర్శ కుటుంబం' నుంచి ఫస్ట్ సింగిల్.. డేట్ ఫిక్స్!



విక్టరీ వెంకటేశ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని మొదటి పాట 'నారాయణమ్మ'ను రేపు(సెప్టెంబర్ 22న) విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రంలోని 'నారాయణమ్మ' పాటను రామజోగయ్య శాస్త్రి రాశారు. ఇది ఒక మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్‌గా ఉండబోతోందని చిత్రబృందం తెలిపింది. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ పాట ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై వెంకటేశ్ అభిమానుల్లో, సాధారణ ప్రేక్షకుల్లో భారీ ఆశలు నెలకొని ఉన్నాయి.హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకటేశ్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో ఇద్దరు భామలు నివేదా పేతురాజ్, డింపుల్ హయాతి ప్రత్యేక పాత్రల్లో అలరించనున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, 'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రారంభమైన 'ది ప్యారడైజ్' జాతర.. రికార్డు స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్!



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంపై నెలకొన్న భారీ అంచనాలకు తగ్గట్టే అడ్వాన్స్ బుకింగ్స్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ గురువారం సినిమా విడుదల కానుండగా, నైజాం ప్రాంతంలో ప్రారంభమైన బుకింగ్స్ పోటెత్తాయి. బుకింగ్స్ మొదలైన కొద్ది సమయంలోనే రూ.1 కోటికి పైగా గ్రాస్ వసూలైనట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.గత రాత్రి డిస్ట్రిక్ట్ యాప్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించగా, ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. లక్షకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. దీంతో పలు షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులతో నిండిపోవడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను స్పష్టం చేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి అడ్వాన్స్ బుకింగ్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ స్థాయిలో స్పందన రావడం చూసి చిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తోంది.బ్లాక్‌బస్టర్ చిత్రం 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్'పై మొదటి నుంచి అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈసారి కూడా విభిన్నమైన కథాంశంతో, బలమైన యాక్షన్ ఎలిమెంట్స్‌తో శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. నాని గత చిత్రాలకు భిన్నమైన గెటప్‌లో కనిపించనుండటం కూడా అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేసింది. ఈ చిత్రంలో నానికి జోడీగా కయాదు లోహర్ నటిస్తుండగా, సీనియర్ నటుడు మోహన్ బాబు ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు.
సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో అభిమానుల కోసం ఓ ప్రత్యేక సర్‌ప్రైజ్ కూడా ప్లాన్ చేసినట్లు చిత్రబృందం ప్రకటించడంతో ఈ కార్యక్రమంపై కూడా ఆసక్తి పెరిగింది. రాఘవ్ జుయల్, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# శర్వానంద్ కోసం శ్రీను వైట్ల కొత్త ఫార్ములా?

టాలీవుడ్‌లో తనదైన కామెడీ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న డైరెక్టర్ శ్రీను వైట్ల కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో శర్వానంద్‌తో చేస్తున్న జార్జ్ క్రిష్‌పై ప్రత్యేకమైన అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈసారి శ్రీను వైట్ల తన రెగ్యులర్ ఫార్ములాకే మరో కొత్త టచ్ ఇచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా యాక్షన్, కామెడీ, హీరోయిజం చుట్టూ తన కథలను నడిపించిన ఆయన.. ఈసారి హీరో క్యారెక్టరైజేషన్‌కు సైంటిఫిక్ బ్యాక్‌డ్రాప్‌ను జోడించినట్లు తెలుస్తోంది.
జార్జ్ క్రిష్‌లో శర్వానంద్ జూనియర్ సైంటిస్ట్‌గా కనిపించబోతున్నాడట. ఈ క్యారెక్టర్‌ను కేవలం హీరో చేసే జాబ్ లాగా కాకుండా, కథలోని కీలకమైన అంశంగా డిజైన్ చేసినట్లు సమాచారం. మామూలుగా కమర్షియల్ సినిమాల్లో హీరోలను పోలీస్, గ్యాంగ్‌స్టర్, బిజినెస్‌మ్యాన్, మాస్ లీడర్ వంటి పాత్రల్లో చూడటానికి అలవాటు పడిన ఆడియన్స్ కు జూనియర్ సైంటిస్ట్ క్యారెక్టర్ కొత్త అనుభూతినిచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సైంటిఫిక్ నేపథ్యాన్ని శ్రీను వైట్ల తనదైన ఎంటర్టైనింగ్ ట్రీట్‌మెంట్‌తో మిక్స్ చేస్తే ఎలాంటి సిట్యువేషనల్ కామెడీ పుడుతుందనేది ఆసక్తికరంగా మారిందిఅంతేకాదు.. ఈ సినిమా కోసం శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపించబోతున్నాడని ఇప్పటికే పలు వార్తలొచ్చాయి. సాధారణంగా మేకోవర్ అనగానే హీరో లుక్ మార్పుగా మాత్రమే చూస్తాం. కానీ జార్జ్ క్రిష్‌లో శర్వానంద్ లుక్ కూడా ఆయన పోషిస్తున్న జూనియర్ సైంటిస్ట్ పాత్ర స్వభావానికి తగ్గట్టుగానే ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. అంటే ఈ సినిమాలో హీరో ఇమేజ్ కంటే క్యారెక్టరైజేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇక శ్రీను వైట్ల గత సినిమాల్లో కనిపించిన కామెడీ ఎపిసోడ్స్, హీరో క్యారెక్టరైజేషన్, ఎంటర్టైనింగ్ ట్రాక్‌లకు ఈసారి సైంటిఫిక్ సెటప్‌ను జోడించడం ఆసక్తిని పెంచుతోంది. తన ఫార్ములాను పూర్తిగా మార్చకుండా.. అదే ఫార్ములాకు కొత్త ప్రపంచాన్ని సృష్టించారా అనే డిస్కషన్ కూడా మొదలైంది. శర్వానంద్ కోసం శ్రీను వైట్ల ఇలా ఒక కొత్త ఫార్ములాను సిద్ధం చేశారా అనేది సినిమా రిలీజయ్యే వరకు ఆసక్తికరంగా మారనుంది. ప్రస్తుతం ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో శర్వానంద్, భాగ్యశ్రీ బోర్సేపై కీలకమైన లవ్ సీన్స్‌ను తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు.



# పెరుగుతున్న విడాకుల సంస్కృతిపై కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు



దేశంలో విడాకులపై చర్చ పెరుగుతున్న వేళ నటి కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారుతున్న సంబంధాలు, ప్రేమ, పెళ్లిపై నేటి తరం ఆలోచనా విధానంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇంటర్నెట్‌లో కనిపించే జీవితాలతో తమ జీవితాలను పోల్చుకోవడం వల్ల దంపతులపై అదనపు ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు.సోషల్ మీడియాలో ప్రేమ, పెళ్లి, ఆనందానికి సంబంధించిన ఎన్నో పోస్టులు కనిపిస్తుంటాయి. అయితే అవి ప్రతి ఒక్కరి నిజ జీవితాన్ని ప్రతిబింబించకపోవచ్చు. అందంగా కనిపించే ఫొటోలు, సంతోషకరమైన క్షణాలనే ఎక్కువగా పంచుకోవడంతో.. సంబంధాల్లో సమస్యలు, ఇబ్బందులు బయటకు కనిపించవు. దీంతో ఇతరుల జీవితాలతో తమ జీవితాలను పోల్చుకోవడం మొదలవుతుందని కాజల్ పేర్కొన్నారు.ముఖ్యంగా ప్రముఖుల వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియా నిఘా ఎక్కువగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతి విషయంపైనా వచ్చే కామెంట్లు, విమర్శలు సంబంధాలపై ఒత్తిడిని పెంచుతున్నాయని తెలిపారు. ఈ ప్రభావం మహిళలపై మరింత ఎక్కువగా ఉంటుందని గతంలోనూ కాజల్ మాట్లాడారు.ప్రేమ సంబంధాల గురించి కాజల్ గతంలోనూ తన అభిప్రాయాలను వెల్లడించారు. జీవితంలో సంతోషం పూర్తిగా ప్రేమ లేదా వివాహ బంధంపైనే ఆధారపడకూడదని ఆమె చెప్పారు. భర్త గౌతమ్ కిచ్లుతో తన అనుబంధం గురించి కూడా పలు సందర్భాల్లో మాట్లాడారు.ప్రస్తుతం విడాకులపై ఆమె చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి. మారుతున్న అంచనాలు, సోషల్ మీడియా ప్రభావం, ఆధునిక జీవనశైలి.. ఇవన్నీ నేటి సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయని కాజల్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

# బాలీవుడ్ నటుడికి అంతర్జాతీయ గుర్తింపు.. అనుపమ్ ఖేర్‌ను సత్కరించిన అమెరికా

ప్రముఖ బాలీవుడ్ నటుడు, విలక్షణ కళాకారుడు అనుపమ్ ఖేర్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో ఆయన చేసిన సేవలను, ఆయన రంగస్థల ప్రదర్శనలను గుర్తిస్తూ అమెరికాలోని ఒహాయో రాష్ట్రం ఆయనను ప్రత్యేక ప్రకటనతో సత్కరించింది. కొలంబస్‌లో ప్రదర్శించిన 'జానే పెహచానే అంజానే' అనే నాటక ప్రదర్శనను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు.
ఈ సంతోషకరమైన విషయాన్ని అనుపమ్ ఖేర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఒహాయో రాష్ట్రం నుంచి అందుకున్న గౌరవ పత్రాన్ని చేతిలో పట్టుకున్న ఫొటోను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ఈ ప్రత్యేక గౌరవాన్ని ఎంతో వినమ్రతతో, గర్వంతో స్వీకరిస్తున్నాను. నాలుగు దశాబ్దాల నా సినీ ప్రయాణాన్ని, మా 'జానే పెహచానే అంజానే' నాటకాన్ని గుర్తించినందుకు ఒహాయో గవర్నర్ మైక్



డీవైన్, లెఫ్టినెంట్ గవర్నర్ జిమ్ ట్రెస్సెల్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ఈ గౌరవం కేవలం తనకు మాత్రమే కాదని, తనకు గుర్తింపునిచ్చిన భారత సినీ పరిశ్రమకు, తన నాటక బృందానికి కూడా చెందుతుందని అనుపమ్ ఖేర్ తెలిపారు. "స్వదేశానికి ఇంత దూరంలో ఇలాంటి గుర్తింపు లభించడం మనసును కదిలించింది. ఈ మరువలేని గౌరవానికి ఒహాయోకు ధన్యవాదాలు. జై హింద్" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.
1984లో మహేశ్ భట్ దర్శకత్వంలో వచ్చిన 'సారాంశ్' చిత్రంతో అనుపమ్ ఖేర్ తన నట ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి 'కర్మ', 'తేజాబ్', 'రామ్ లఖన్', 'దిల్', 'హమ్ ఆప్కే హై కౌన్', 'దిల్వాలే దుల్హనియా లేజాయేంగే', 'కుచ్ కుచ్ హోతా హై', 'స్పెషల్ 26', 'ఊంచాయ్' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలలో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు.
ఆయన చివరిగా 'తన్వి ది గ్రేట్' అనే చిత్రంలో కనిపించారు. ఆటిజంతో బాధపడుతున్న ఒక యువతి తన తండ్రి కలను నెరవేర్చడానికి సైన్యంలో చేరాలనుకునే స్ఫూర్తిదాయక కథతో ఈ సినిమా తెరకెక్కింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com